WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, ఆగస్టు 21, 2024 | సంపుటి - 20 | సంచిక 341 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## తెర వెనుక ఏం జరిగిందో ?

■ పెద్దపల్లి డీఎస్ఓ బదిలీ ■ ప్రజాపాలనలో నిలవలేని నిజాయితీ !

హైదరాబాద్ బ్యూరో, ఆగస్ట్20( నినాదం)

పౌరసరఫరా శాఖ పెద్దపల్లి జిల్లా అధికారి( డి.ఎస్.ఓ ) ప్రేమ్ కుమార్ బదిలీ అయ్యారు. మహబూబాబాద్ డిఎస్ఓ గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా సరఫరా శాఖ అధికారుల బదిలీలు జరిగాయి. అయితే పెద్దపల్లి డి.ఎస్.ఓ బదిలీపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తెర వెనుక ఏదో జరిగిందన్న ప్రచారం జరుగుతోంది.

తరువాయి 2లో..

## సొంతశాఖ మౌనం..

# మామూళ్లే కారణం..

నినాదం కథనంతో

## కదిలిన డొంక

• రామగుండం సబ్ రిజిస్ట్రారుకు షాక్ • అక్రమ రిజిస్ట్రేషన్ల పై కలెక్టర్ ఆగ్రహం

• విచారణకు ఆదేశం • నింపాదిగా రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారులు

• మాకు ఇది మామూలే అన్నట్లుగా వ్యవహారం

నినాదం ఎఫెక్ట్

### లైట్‌గా తీసుకుంటున్న సొంత శాఖ అధికారులు

ఊరుకాని ఊర్లో కొనసాగుతున్న కార్యాలయం.. నిబంధనలకు విరుద్ధంగా వందలాది డాక్యుమెంట్లు... అయినా సంబంధిత శాఖ జిల్లా రిజిష్ట్రారు,డిఐజి ఆపై గల ఉన్నతాధికారులెవరూ ఈ వ్యవహారంపై స్పందించలేదు. అంతటి కుంభకోణం ఆధారాలతో సహా వెలుగులోకొచ్చి సుమారు 20 రోజులు దాటుతున్న దరిమిలా వీరి మౌనం పలు అనుమానాలకు తావిస్తోంది. కింది నుండి పైవరకు మామూళ్లు అందుతున్నాయనే ఆరోపణకు బలం చేకూరింది. కలెక్టర్ స్పందనయినా వీరిలో చలనం కలిగిస్తుందో వేచిచూడాలి.

పెద్దపల్లి రూరల్, ఆగస్టు(నినాదం):

తాజా మాజీ రామగుండం సబ్ రిజిష్ట్రారు రిజిస్ట్రేషన్ల కుంభకోణం పాపం పండింది. నినాదం కథనంతో ఒక్కొక్కటిగా అక్రమ డాక్యుమెంట్లు బయటపడుతున్నాయి. బాధితులు సైతం నేరుగా ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సదరు అధికారికి వారం రోజుల క్రితం మెమో సైతం ఇచ్చినట్లు తెలిసింది.వెరసి ఈ కుంభకోణంపై రాష్ట్ర స్థాయిలో చర్చమొదలైంది. 'ఒక్కో డాక్యుమెంటు లక్షతో కమిట్మెంటు' అనే శీర్షికతో ఈనెల 2న నినాదం దినపత్రికలో కథనం ప్రచురితమైంది. అప్పటి దాకా అంతా బాగానే ఉందనుకున్న రామగుండం సబ్ రిజిష్ట్రారు కార్యాలయ బాగోతం ఒక్కసారిగా వెలుగులోకొచ్చింది. జిల్లాలోనే అతిపెద్ద నగరమైన రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉండాల్సిన కార్యాలయాన్ని ఇరుకైన పెద్దపల్లిలోనే ఎందుకు కొనసాగిస్తున్నారో అందరికీ అర్ధమైంది. దీనిలో భాగంగా ఓ ఫిర్యాదు రావటంతో విషయాన్ని కలెక్టర్ సీరియస్ గా తీసుకుని విచారణ ప్రారంభించారు.

### నాకేం సంబంధమని ఒకరు, నెంబర్లివ్వాలని మరొకరు..

ఈ విషయమై నినాదం వివరణ కోరగా జిల్లా రిజిష్ట్రారు ఉండగా నాకేం సంబంధమని డిఐజి రవీందర్ వ్యాఖ్యానించగా..., అవకతవకలు జరిగిన డాక్యుమెంట్ల నెంబర్లు క్లియర్ గా ఇస్తే చర్యలకు ఆలోచిస్తామని జిల్లా రిజిష్ట్రారు ప్రవీణ్ కుమార్ బదులిచ్చారు.






### నెంబర్లు ఇస్తే సస్పెండ్ చేస్తం

- జిల్లా రిజిష్ట్రారు ప్రవీణ్ కుమార్

నాలా కన్వర్షన్ లేకుండా,నిర్దిష్టంగా ఉన్న భూమిని బాగాలుగా చేసి రిజిస్ట్రేషన్లు చేయటం నిబంధనలకు విరుద్దం.అలా చేసినట్లయితే సంబంధిత డాక్యుమెంట్ల నెంబర్లు ఇస్తే ఆ సబ్ రిజిష్ట్రారును సస్పెండ్ చేస్తాం.

ఈ కుంభకోణంలో మొత్తం ఎన్ని అక్రమ డాక్యుమెంట్లు చేయబడ్డాయి..వాటి నెంబర్లు.. లక్షలు చేతులు మారిన ఈ వ్యవహారంలో ఎవరెవరి వాటా,పాత్ర ఎంత..? తదితర మరిన్ని వివరాలు నినాదం తరువాతి సంచికలో..



మాజీ ప్రిన్సిపాల్‌కు

## బిగుస్తున్న ఉచ్చు

కోల్‌కతా లైంగికదాడి కేసులో..

కోల్‌కతా, నినాదం:

పశ్చిమబెంగాల్‌లో అత్యాచార ఘటన వేళ.. ఆర్‌జీ కార్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. తాజాగా ఆయనపై కోల్‌కతా పోలీసు అవినీతి కేసు నమోదు చేశారు. ఆసుపత్రిలో ఆర్థిక అవకతవలపై జూన్‌లో ఫిర్యాదు నమోదైనట్లు మీడియా కథనాలు వెల్లడిరచాయి. అప్పటి నుంచి దానిపై పోలీసులు విచారణ జరుపుతున్నారని పేర్కొన్నాయి.

2లో..

ఆరుగురు ఐఎఎస్‌ల

## బదిలీ

02

కొందరికి అదనపు బాధ్యతలు అప్పగింత

జిహెచ్ఎంసి పూర్తి కమిషనర్‌గా ఆమ్రపాలి

ఆరుగురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేయడంతో పాటు కొందరికి అదనపు బాధ్యతలు అప్పగించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఆమ్రపాలికి పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగించింది.



కవిత బెయిల్‌పై

## 27న విచారణ

22న సమాధానం ఇస్తామన్న ఇడి

న్యూఢిల్లీ, నినాదం:

ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 22లోగా సమాధానం ఇస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ మంగళవార సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే సీబీఐ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిందంటూ ఈడీ, సీబీఐ తరపు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు.. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనానికి తెలిపారు. ఈడీ కౌంటర్ అఫిడవిట్ సిద్ధమవుతోందని, 22లోగా దాఖలు చేస్తామని రాజు తెలిపారు. ఈ మేరకు కేసు విచారణను ఈ నెల 27వ తేదీకి వాయిదా వేసింది.

2లో..

జగన్ అక్రమాస్తుల కేసు విచారణ

సెప్టెంబర్ 17కు

## వాయిదా



2లో..

ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. విచారణను సెప్టెంబర్ 17కు తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. కేసు విచారణ నుంచి జస్టిస్ సంజయ్ కుమార్ తప్పుకొంటున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే..

కవితకు బెయిల్ వచ్చేలా

## కాంగ్రెస్ యత్నాలు

అభిషేక్ మను సింఘ్వీకి అందుకే రాజ్యసభ పదవి

కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



02



సచివాలయ ఆవరణలో

## తెలంగాణ తల్లి విగ్రహం

మరోమారు స్థల పరిశీలన చేసిన సిఎం రేవంత్

అలయ్‌భలయ్‌కు సిఎంను ఆహ్వానించిన దత్తన్న

హైదరాబాద్,ఆగస్ట్20(నినాదం):

తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు సెక్రటేరియట్ ఆవరణను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. డిసెంబర్ 9న సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. గతంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయం ప్రకటించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి తెలంగాణ అధికార పీఠమైన సెక్రటేరియట్ సముచితమైన స్థానమని, అక్కడ తెలంగాణ తల్లిని సగర్వంగా, సగౌరవంగా ప్రతిష్ఠిస్తామని ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసినట్లు వెల్లడిరచారు. రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో మరోసారి తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు అంశాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి. ఇందులో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు సచివాలయ ఆవరణను పరిశీలించారు. విగ్రహ ఏర్పాటు స్థలం, ఏరియా డిజైన్ ప్రణాళికలపై అధికారులతో చర్చించారు.

## ప్రాణాలతో చెలగాటం

అర్హత లేకున్నా అడ్డగోలుగా వైద్యం









- పెద్దపల్లి జిల్లాలో ఆర్ఎంపీల తీరు
- ఇటీవల ముత్తారం మండలంలో యువతి మృతి
- మంథని మండలం రచ్చపల్లిలో ఓ వ్యక్తికి గడువు మీరిన ఇంజక్షన్ వేసిన వైనం
- కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

పెద్దపల్లి ప్రతినిధి (నినాదం):

ముత్తారం మండలం రంగయ్యపల్లికి చెందిన 17ఏళ్ల యువతి ప్రసన్న జ్వరం బారిన పడగా ఆరెంపీ చేసిన వైద్యం వికటించి మృతి చెందినట్లు ఆమె తండ్రి ఫిర్యాదు చేశాడు. ఆ మేరకు కేసు నమోదు చేసిన ముత్తారం పోలీసులు ఆర్ఎంపీ బుద్ద రమేష్ ను ఈనెల 17న అరెస్ట్ చేశారు. మంథని మండలం రచ్చపల్లి కి చెందిన సింగనవేన లింగయ్య నడుము నొప్పితో బాధపడుతుండగా ఈనెల 15, 17 తేదీల్లో తిరుపతి అనే ఆర్ఎంపి గడువు తీరిన ఇంజక్షన్లు వేసినట్లు బాధితుని కుటుంబ సభ్యులు తెలిపారు. తీవ్ర అస్వస్థతకు గురైన లింగయ్య ప్రస్తుతం కరీంనగర్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎవరికి చెప్పొద్దంటూ లింగయ్యను కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లిన ఆర్.ఎం.పి తాము అక్కడికి వెళ్ళిన తర్వాత చెప్పా పెట్టకుండా జారుకున్నాడని లింగయ్య భార్య లలిత, కూతురు సంధ్య తెలిపారు.

జిల్లాలో వైద్యారోగ్యశాఖ అధికారుల ఉదాసీన వైఖరి వల్ల పీఎంపీ,ఆర్ఎంపీలు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. లాభాపేక్షతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

తరువాయి2లో..

బెయిల్‌పై కేజీవ్రాల్‌కు

## నిరాశ

27వరకు జ్యుడిషియల్ కస్టడీ

న్యూఢిల్లీ, నినాదం:



ఢిల్లీ లిక్కర్ పాలసీ కుంభకోణం కేసులో సీఎం అరవింద్ కేజీవ్రాల్‌కు మరోమారు నిరాశ ఎదురైంది. ఆయన జ్యుడీషియల్ కస్టడీని ఢిల్లీ కోర్టు ఆగస్ట్ 27 వరకూ పొడిగించింది.

2లో..

## రుణమాఫీలో ఆలస్యం సరికాదు



వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నముక

ప్రభుత్వ ఆశయం మేరకు బ్యాంకర్లు సహకరించాలి

బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి సూచనలు

హైదరాబాద్, నినాదం:

రుణాల మాఫీలో వారం ఆలస్యమైనా ఫలితం ఉండదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజా భవన్‌లో జరిగిన బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక కామెంట్స్ చేశారు. లెక్కలు కాదు ఆత్మ ఉండాలన్నారు. ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లు బ్యాంకులకు అందించామని.. రైతులకు మాత్రం నేటి వరకు రూ. 7,500 కోట్లు మాత్రమే చేరాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం రాష్ట్రానికి వెన్నెముకగా భావిస్తామన్నారు.

2లో..

# రుణమాఫీలో ఆలస్యం సరికాదు



**మొదటిపేజీ తరువాయి**

రుణమాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం, భారీ మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయిస్తున్నామని భట్టి తెలిపారు. ఉచితంగా 24 గంటల విద్యుత్తును అందిస్తున్నామన్నారు. రెండు లక్షల రుణమాఫీ ద్వారా రైతులను రుణ విముక్తులను చేస్తున్నామని.. ఇది వ్యవసాయం అనుబంధ రంగాలను బలోపేతం చేస్తాయని చెప్పుకొచ్చారు.

వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతాంశంగా పరిగణిస్తుందన్నారు భట్టి విక్రమార్క. ఇన్నోవేటివ్ పాలసీలతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి రూ. 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారని డిప్యూటీ సీఎం వెల్లడిరచారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుందని.. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని బ్యాంకర్లను కోరారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడాలని బ్యాంకర్లకు సూచించారు భట్టి. 2024`25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. మొదటి క్వార్టర్‌లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులు ఇప్పటివరకు 40.62? వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రం నగదు నిల్వల నిష్పత్తి మొదటి క్వార్టర్‌లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం అని అన్నారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అని.. ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ ముందంజలో ఉండేలా తమ ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వరి ఉత్పత్తిలో పెరుగుదల అంశం.. ఎఫ్‌సీఐకి వరిని సరఫరా చేసే రాష్ట్రాల్లో ప్రధాన రాష్ట్రంగా ఎదగడానికి వీలు కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తుందన్నారు. రాబోయే త్రైమాసికంలో నిర్దేశించిన రుణ ప్రణాళికను అధిగమించేందుకు బ్యాంకర్లు కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు భట్టి పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి 36 వేల కోట్ల విలువైన ఎంఓఏలు కుదుర్చుకున్నారు. సూక్ష్మ, మధ్యతరహ పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి కలుగుతుంది. వారికి విరివిగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించండి. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్లు వడ్డీ లేని రుణాలు రూపంలో ఇవ్వనున్నాం. వారికి సహకరించి పారిశ్రామిక అభివృద్ధి చేయండి. 20 24`25 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్ లో ప్రాధాన్యతా రంగాల అడ్వాన్సుల విషయంలో వివిధ విభాగాల్లో బ్యాంకులు సానుకూల పనితీరును కనబరిచినందుకు సంతోషిస్తున్నాను. మొదటి క్వార్టర్ లోనే ప్రాథమిక రంగం కింద బ్యాంకులో ఇప్పటివరకు 40.62శాతం వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం. రాష్ట్రం యొక్క నగదు నిల్వలనిష్పత్తి మొదటి క్వార్టర్లో 127. 29 శాతానికి మెరుగుపడడం మరో ఆసక్తికరమైన అంశం. ఇకపోతే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బ్యాంకర్లది కీలకపాత్ర అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతుల ఖాతాల్లో తప్పులు సరిదిద్ది వారికి లబ్ది చేకూరేలా చేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మంత్రి తుమ్మల పాల్గొన్నారు. ఈ ఏడాది దేవుడి దయతో వర్షాలు పుష్కలంగా పడుతున్నాయని మంత్రి తుమ్మల అన్నారు. ఈ సంవత్సరం అధిక విస్తీర్ణంలో పంటలు సాగవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టకాలంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పథకం కింద రూ.18వేల కోట్లు ఇప్పటికే విడుదల చేసిందని తుమ్మల చెప్పుకొచ్చారు. కొంత మంది రైతులకు ఇంకా మాఫీ కాలేదని, అందుకు రకరకాల కారణాలు ఉన్నాయని చెప్పారు. వాటన్నింటినీ త్వరలోనే పరిష్కరించి రైతులకు తోడుగా నిలవాలని బ్యాంకర్లకు మంత్రి సూచించారు. నగదు జమ కాని రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన పని లేదని మంత్రి చెప్పుకొచ్చారు.గ్రామస్థాయిలో పని చేసే బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను రైతుల రుణ ఖాతాల్లో తప్పులు సరిదిద్దేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా బ్యాంకర్లను మంత్రి తుమ్మల కోరారు. రుణ మాఫీ చేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రుణమాఫీ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పూర్తి చేయడానికి సహకారం అందించాలని బాధ్యత బ్యాంకర్ల ఉందన్నారు. అంకెలు చదువుకోవడానికి ప్రతి మూడు నెలలకోసారి మీటింగులు, బ్యాంకర్ల సదస్సు నిర్వహించడంలో అర్థం లేదని తుమ్మల పేర్కొన్నారు. రైతులు, పేదలు, నిమ్నవర్గాల ప్రజలకు పథకాల ద్వారా ఆర్థిక ఫలాలు అందేలా చేయడంలో కీలకంగా వ్యవరించాలని మంత్రి తుమ్మల బ్యాంకర్లను కోరారు.

### సచివాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని సూచించారు. పూర్తి ప్రణాళికలు సిద్ధం చేయాలని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సిఎం వెంట డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు ఉన్నారు. ఇదిలావుంటే సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ భేటీ అయ్యారు. అక్టోబర్‌లో నిర్వహించే అలయ్‌భలయ్ కార్యక్రమానికి రావాలని కోరారు. దత్తాత్రేయతో పాటు ఆయన కూతురు కూడా ఉన్నారు. దసరా మరునాడు అలయ్‌భలయ్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# కవితకు బెయిల్ వచ్చేలా కాంగ్రెస్ యత్నాలు



హైదరాబాద్:

లిక్కర్ కేసులో అరెస్టయి జైల్లో ఉన్న కల్వకుంట్ల కవితకు కాంగ్రెస్ పార్టీయే బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ యే కవితకు బెయిల్ ఇప్పించేందుకు కోర్టులో వాదనలు వినిపిస్తున్నారని చెప్పారు. అందుకు అనుగుణంగానే అభిషేక్ సింఘ్వీకి తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేయించారని తెలిపారు. ఢల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ అయ్యారనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. కేసీఆర్ చెబితేనే కాంగ్రెస్ పార్టీలో ఎంపీ సీట్లు, ప్రభత్వంలో మంత్రి పదవులిస్తున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కేసీఆర్ ఫాంహౌజ్ కు క్యూ కడుతున్నారని వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని రావిరాల గ్రామంలో నిర్వహించిన సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో బండి సంజయ్ పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్ర మంత్రి.. రావిరాల సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని.. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తనదైన శైలిలో కామెంట్స్ చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్. పదేపదే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం చేసుకోబోతున్నారంటూ దుష్ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు బండారం బయటపడిరదన్నారు. కాంగ్రెస్ నేతలే కేసీఆర్‌తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీయే లిక్కర్ కేసులో కవితకు బెయిల్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ సింఘ్వీ కవిత బెయిల్ కోసం కోర్టులో వాదిస్తున్నారని కేంద్ర మంత్రి చెప్పారు. అభిషేక్ సింఘ్వీ పెద్ద న్యాయవాది, అనుభవజ్ఞుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు. ఆయన తెలంగాణ నుండి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్ధి అవుతున్నాడంటే తెలంగాణ ప్రయోజనాల కోసం కోర్టులో, పార్లమెంట్‌లో గట్టిగా వాదిస్తారని అనుకున్నా. బెయిల్ ఇచ్చేది కోర్టులు అని.. సుప్రీంకోర్టును ధిక్కరించేలా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం సరికాదని వార్నింగ్ ఇచ్చారు. ఇదే సమయంలో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల అంశంపై స్పందించారు కేంద్ర మంత్రి బండి సంజయ్. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే స్పందించిందన్నారు.

# ప్రాణాలతో చెలగాటం



గడువు దాటిన ఇంజక్షన్

**మొదటిపేజీ తరువాయి**

పెద్దపల్లి జిల్లాలో పీఎంపీ, ఆరెంపీలు పరిమితులు దాటుతున్నారు. మిడిమిడి జ్ఞానంతో వారు చేసే వైద్యం రోగుల ప్రాణాల మీదకు తెస్తోంది. కొందరు ఆర్ఎంపీలు తమ అర్హతలు మరిచి సంపాదన యావలో తోచిన విధంగా వైద్యం చేస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా వందలాది మంది ఆర్ఎంపి, పిఎంపీలున్నారు. తమ అర్హతలు, పరిమితులు ఏమిటో తెలిసినా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల అలసత్వంతో రెచ్చిపోతున్నారు. డాక్టర్లుగా చలామణి అవుతూ రోగుల పాలిట యమదూతలుగా మారుతున్నారు. రోగుల ప్రాణాలు పోతున్నా ఆర్ఎంపీలను కట్టడి చేయడంలో అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు.

### వేళ్లూనుకున్న ఆర్ఎంపీ వ్యవస్థ

జిల్లాలో గోదావరిఖని, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథనిలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు, వైద్యారోగ్యశాఖ పరిధిలో 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఏడు బస్తీ, 66 పల్లె దవాఖానాలున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో అసంతృప్తి గూడు కట్టుకుంది. జిల్లా వ్యాప్తంగా ఓవైపు ప్రైవేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. మరోవైపు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఆర్ఎంపీ వ్యవస్థ వేళ్లూనుకుంది. గ్రామాలతో పాటు మండల కేంద్రాల్లోనూ రోగులు అధిక శాతం వీరి వద్దకు వెళ్తున్నారు. ఆర్ఎంపీలు అందుబాటులో ఉండడం, పిలిస్తే ఇంటికొచ్చి వైద్యం అందించడం వల్ల రోగులు వారి అర్హతను పరిగణలోకి తీసుకోకుండా వైద్యం చేయించుకుంటున్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలను నామమాత్రంగా మారడంతో గత్యంతరం లేక రోగులు ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు నాణేనికి ఒకవైపు అన్నట్లు కొందరు ప్రాథమిక చికిత్సలతో ప్రజలకు సేవలు అందిస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా వైద్య సేవలకు గ్రామీణ ప్రజలకు వీరే దిక్కవుతున్నారు. గ్రామాల్లో తిరుగుతూ చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇక మరి కొంతమంది ఆర్ఎంపీలు మండల కేంద్రాల్లో ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు. బెడ్ సౌకర్యం కల్పించి డాక్టర్లుగా చలామణి అవుతూ అమాయక రోగులను మోసం చేస్తున్నారు. రోగుల సంఖ్య పెరగడంతో ఆర్ఎంపీలు కూడా తమకు సహాయకులుగా(అసిస్టెంట్లను ) కొంతమంది నియమించుకోవడం విశేషం. ఫ్లూయిడ్స్ ఎక్కించడంతో పాటు యాంటీబయాటిక్స్ మందులు ఇస్తున్నారు. కొందరేమో తమ క్లినిక్ లకు అనుసంధానంగా మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారు. మరి కొందరేమో మెడికల్ షాప్, ల్యాబ్ నిర్వాహకులతో కుమ్మక్కై మందులు, టెస్టులకు ప్రిస్క్రిప్షన్ రాస్తున్నారు.

### ఇష్టారాజ్యంగా వైద్యం

కొంతమంది ఆర్ఎంపీలు ధనార్జన ధ్యేయంగా వ్యవహరిస్తున్నారు. నొప్పితో బాధపడుతూ వచ్చే వారికి పెయిన్ కిల్లర్లు ఇస్తున్నారు. ఇష్టానుసారం ఇంజక్షన్లు వేస్తున్నారు. కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉందన్న సంగతి మర్చిపోతున్నారు. ఓవర్డోస్ మెడిసిన్ ఇచ్చి రోగులకు సైడ్ ఎఫెక్ట్ చూపే పరిస్థితి తీసుకొస్తున్నారు. తెలిసీ తెలియని వైద్యంతో అమాయక రోగులను ఆర్థికంగా దోచుకుంటున్నారు. తమ జేబులు నింపుకోవడానికి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. తమ వద్దకు వచ్చే రోగులకు ప్రథమ చికిత్సలు మాత్రమే అందించాల్సి ఉండగా తమ పరిజ్ఞానానికి మించి వైద్య సేవలు అందిస్తున్నారు. వికటిస్తే చేతులెత్తుతూ డబ్బుల ఆశ చూపి రోగులతో రాజీ కుదుర్చుకుంటున్నారు.

### ప్రజల్లో కరవైన చైతన్యం

ఆర్ఎంపీలు అందించే వైద్యం ఏ స్థాయి వరకు ఉంటుందనే విషయంలో ప్రజలకు చైతన్యం కరువైంది. అమాయకత్వంతో అర్హతలు గుర్తించలేక ఆర్ఎంపీలు నిర్వహించే క్లినిక్ లోకి వెళ్తున్నారు. బెడ్స్ పక్కనే మెడికల్ షాపులు చూసి వీళ్లే పెద్ద డాక్టర్లని భావిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్వాలిఫైడ్ డాక్టర్లున్నా కొందరు రోగులు అటువైపు వెళ్లడం లేదు. ఆర్ఎంపీల అర్హతలపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు చైతన్యం కల్పించాల్సి ఉంది.

### ఇదో రకం వ్యాపారం

గ్రామాలు, మండల కేంద్రాలు పట్టణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు కార్పొరేట్ ఆసుపత్రులతో 'లింకు' పెట్టుకుని తమ వద్దకు వచ్చే రోగులను అక్కడికి పంపుతున్నారు. పేషెంట్లను పెద్ద డాక్టర్ చూపించాలని, లేదంటే రోగం ముదురుతుందని చెబుతున్నారు. వైద్యం బాగా చేస్తారని నమ్మించి రోగులను పట్టణ ప్రాంతాల్లోని ఆసుపత్రులకు పంపించి సంబంధిత డాక్టర్ల నుంచి ఆర్ఎంపీలు కమీషన్లు పొందుతున్నారు. ఇలా కూడా రోగులను మోసం చేస్తున్నారు.

### పరిమితులు దాటిన ఆర్ఎంపీలపై చర్యలు

**- -ప్రమోద్ కుమార్, డిఎంహెచ్వో**

ప్రథమ చికిత్సలు మాత్రమే చేయాలని ఆర్ఎంపీలకు సూచిస్తున్నాం. పరిమితులు దాటితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తున్నాం. ఇప్పటికే పలుమార్లు ఆర్.ఎం.పి లతో సమావేశాలు నిర్వహించాం. ఆర్ఎంపీలను కట్టడి చేయాలని ప్రభుత్వ వైద్యులకు కూడా చెబుతున్నాం. ఆర్ఎంపీల వైద్యం వికటించిన సంఘటనలపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నాం.

## తెర వెనుక ఏం జరిగిందో ?



ఏడాదికాలంగా డీఎస్ఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రేమ్ కుమార్ రేషన్ బియ్యం మాఫియాకు కొరకరాని కొయ్యగా మారారు. జిల్లావ్యాప్తంగా నిఘా పెంచి బియ్యం అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించారు. పెద్ద ఎత్తున రేషన్ బియ్యం పట్టుకున్నారు. రేషన్ దుకాణాలపై నిఘా పెంచారు. బియ్యం పక్కదారి పట్టిస్తున్న డీలర్లపై కొరడా ఝులిపించారు. దీంతో గత కొంతకాలంగా సాగిన రేషన్ డీలర్ల అక్రమాలకు ఇప్పుడు తెర పడ్డట్లయింది. మరోవైపు బియ్యం మాఫియాకు చెక్ పెట్టి అక్రమార్కుల ఆదాయ మార్గాలను మూసేశారు. దీంతో అక్రమార్కులు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నట్లు సమాచారం. అలాగే సిఎంఆర్ బకాయిలు లేకుండా చేసేందుకు చర్యలు చేపట్టి మిల్లర్లపై ఒత్తిడి చేశారు. ఎల్పీజీ వంట గ్యాస్ పక్కదారిపై దృష్టి సారించి ఓ ఏజెన్సీ తో పాటు మరో రెండు కేసులు నమోదు చేశారు. ఇలా తనదైన 'మార్క్' ప్రదర్శిస్తూ విధులు నిర్వర్తిస్తున్న ప్రేమ్ కుమార్ ది సాధారణ బదిలీ అంటే నమ్మశక్యంగా లేదని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అక్రమార్కుల ఒత్తిళ్లతో కూడిన రాజకీయ కోణం ఉందనే అనుమానాలు కలుగుతున్నాయి. పౌరసరఫరా శాఖ ఉన్నతాధికారులు దీనిపై పునరాలోచించాల్సి ఉంది.

## కవిత బెయిల్‌పై 27న విచారణ

ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ ఢల్లీ హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కవిత దాఖలు చేసిన పిటిషన్లపై ఈ నెల 12న సుప్రీంకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థల సమాధానం కోరింది. మద్యం పాలసీ కేసులో సీబీఐ, ఈడీ వేర్వేరుగా కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. మార్చి 15న హైదరాబాద్‌లో కవితను ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీపై తిహార్ జైలులో ఉన్నారు.

## మాజీ ప్రిన్సిపాల్‌కు బిగుస్తున్న ఉచ్చు

ఇదిలాఉంటే.. ఈ ఘటన జరిగిన ఆర్‌జీ కార్ ఆసుపత్రికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలను పరిశీలించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో అనూహ్య నిర్ణయం తీసుకుంది. ప్రత్యేక సిట్‌ను ఏర్పాటుచేసి అధిపతిగా ఐజీ ప్రణవ్ కుమార్‌ను నియమించింది. నెలలోగా తొలి నివేదిక సమర్పించాలని కోరింది. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది.

## ఆరుగురు ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్:

తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేయడంతో పాటు కొందరికి అదనపు బాధ్యతలు అప్పగించింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఆమ్రపాలికి పూర్తి స్థాయి బాధ్యతలను అప్పగించింది. హెచ్‌ఎండీఏ, మూసీ అభివృద్ధి, హెచ్‌జీసీఎల్ అదనపు బాధ్యతల నుంచి ఆమ్రపాలిని ప్రభుత్వం రిలీవ్ చేసింది. మూసీ అభివృద్ధి కార్పోరేషన్ ఎండీగా దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్‌కు అదనపు బాధ్యతలు ఇవ్వగా.. హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ జాయింట్ కమిషనర్‌గా కోట శ్రీవాస్తవ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చహత్ బాజ్‌పాయ్, హైదరాబాద్ జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఐఏఎస్ అధికారి మయాంక్ మిత్తల్‌ను బదిలీ చేసింది.

## బెయిల్‌పై కేజీవ్రాల్‌కు మరోమారు నిరాశ

లిక్కర్ స్కాంలో కేజీవ్రాల్‌ను కింగ్ పిన్‌గా పేర్కొంటూ ఈడీ అధికారులు ఈ ఏడాది మార్చి 21న అరెస్టు చేశారు. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజీవ్రాల్ ట్రయల్ కోర్టు, ఢల్లీ హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించినా సానుకూల తీర్పు రాలేదు. అయితే.. సుప్రీంకోర్టు జోక్యంతో లోక్‌సభ ఎన్నికలకు ముందు కేజీవ్రాల్ కు మధ్యంతర బెయిల్ మంజూరైంది. తర్వాత ఆయన జూన్ 2న మళ్లీ కోర్టు ముందు లొంగిపోయారు. ఈడీ కేసులో సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ సీబీఐ కేసు విచారణ కొనసాగుతూనే ఉంది. దీంతో.. ఢల్లీసీఎం అర్వింద్ కేజీవ్రాల్ తీహార్ జైల్లోనే ఉన్నారు. సీబీఐ తనను వేధింపులకు గురిచేస్తున్నదని ఇప్పటికే కేజీవ్రాల్ ఆరోపించిన సంగతి తెలిసిందే. లిక్కర్ స్కామ్ కేసులో 2023 ఏప్రిల్ లో నన్ను విచారణకు పిలిచినప్పుడు సీబీఐకి పూర్తిగా సహకరించాను. కానీ ఈ కేసు దర్యాప్తు పేరుతో సీబీఐ నన్ను నిరంతరం వేధిస్తున్నది. ఇది చాలా తీవ్రమైన అంశం. నా అరెస్టు పూర్తిగా అక్రమం, రాజ్యాంగ విరుద్ధం. ఏ కేసులోనైనా రిమాండ్ ఉత్తర్వులు సాధారణం. కానీ ఇవి న్యాయ ప్రక్రియను దెబ్బతీసేందుకు దారితీస్తాయి. ఇప్పటికే కేసు విచారణ, ఆధారాల సేకరణ పూర్తయింది. అయినా సీబీఐ ఇలా వ్యవహరించడం సరికాదని గతంలో కేజీవ్రాల్ వ్యాఖ్యానించిన విషయం విదితమే. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి మనీలాండరింగ్ కేసులో కేజీవ్రాల్ ను మొదట ఈడీ అరెస్టు చేసింది. ఆ కేసులో జైల్లో ఉన్న ఆయనను జూన్ 26న సీబీఐ అరెస్టు చేసింది. ట్రయల్ కోర్టులో హాజరుపరచగా.. మూడ్రోజులు సీబీఐ కస్టడీకి అప్పగించడంతో పాటు ఈ నెల 12 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు ఇచ్చింది. తన అరెస్టుతో పాటు ట్రయల్ కోర్టు ఉత్తర్వులను కూడా సవాల్ చేస్తూ కేజీవ్రాల్ వేసిన పిటిషన్ ఢల్లీ హైకోర్టులో పెండిరగ్‌లో ఉంది.

## జగన్ అక్రమాస్తుల కేసు విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

**హైదరాబాద్, నినాదం:**



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ మరోసారి వాయిదా పడిరది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలన్న పిల్‌పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జగన్ కేసులప త్వరితగతిన విచారణ జరపాలని హరిరామ జోగయ్య పిల్ దాఖలు చేశారు. ఇప్పటికే జగన్‌తో పాటు సీబీఐకి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రజాప్రతినిధుల కేసులను త్వరితగతిన జరపాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయని పిటిషనర్ వాదించారు. ఈ క్రమంలో పిటిషన్లపై విచారణను సెప్టెంబర్ 17కు తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసు విచారణ నుంచి జస్టిస్ సంజయ్ కుమార్ తప్పుకొంటున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.. జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించి నమోదైన సీబీఐ కేసుల్లో తీర్పు వెలువడిన తర్వాతే ఈడీ కేసుల్లో తీర్పులు ఇవ్వాలని గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా లేదా సమాంతరంగా విచారించినా ఆ పద్ధతినే అనుసరించాలని అప్పట్లో స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును గతేడాది మే నెలలో ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆగస్టు 14న ఈడీ పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే.. కేసు ప్రారంభమైన వెంటనే తాను విచారణ నుంచి తప్పుకొంటున్నానని జస్టిస్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. వాదనలు వినిపించేందుకు ఇరుపక్షాల న్యాయవాదులు సిద్ధమవగా జస్టిస్ సంజీవ్ కుమార్ లేని ధర్మాసనం ముందు పిటిషన్‌ను లిస్ట్ చేయనున్నట్టు జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడిరచారు. సెప్టెంబరు 2 నుంచి మొదలయ్యే వారంలో సీజేఐ ఆదేశాల మేరకు మరో ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని ఆయన ఆదేశించారు.

ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు

# న్యాయం చేయండి

**ఆర్డీఓ సాయిరాంకు విన్నవించుకున్న బాధితులు**



**చేవెళ్ల ఆగస్టు 20( నినాదం న్యూస్):** బీజాపూర్ రహదారి విస్తరణలో భాగంగా చేవెళ్లలో నిర్మిస్తున్న బైపాస్ రోడ్డులో ప్లాట్లు కోల్పోతున్న తమకు పరిహారం ఇచ్చి న్యాయం చేయాలంటూ బాధితులు మంగళవారం చేవెళ్ల ఆర్డిఓ సాయిరాం కలిసి వినతిపత్రం ఇచ్చారు. సర్వేనెంబర్ 89,90లలో 2016లో లక్ష్మీ నగర్ పేరిట వెంచర్ చేయగా తాము ప్లాట్లు కొనుగోలు చేసినట్లు వారు తెలిపారు. 2018లో బీజాపూర్ రహదారి విస్తరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారని పేర్కొన్నారు. తాము కొనుగోలు చేసిన ప్లాట్లు బైపాస్ రహదారి కోసం సేకరిస్తున్నట్లు పేపర్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ.. పరిహారం మాత్రం అందలేదన్నారు. ఏడేళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్నట్లు బాధితులు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బాధితులు రాజశేఖర్ రెడ్డి, బస్వరాజ్, సందీప్ కుమార్, వేణు, శివకుమార్, రాజేందర్ రెడ్డి, గోవర్ధన్, సుదర్శన్ రెడ్డి, సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మావోయిస్టులు లేరు

- ఇతర రాష్ట్రాలకు పారిపోయారు - ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల పోలీస్ అధికారులతో డిజిపి జితేందర్ రివ్యూ



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం న్యూస్):** తెలంగాణ లో శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలు క్షేమమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ వ్యవస్థ ముందుకు సాగుతుందని రాష్ట్ర డిజిపి జితేందర్ అన్నారు. కరీంనగర్ కమిషనరేట్ కు మంగళవారం రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ వచ్చారు. కరీంనగర్, సిరిసిల్ల , జగిత్యాల పోలీస్ అధికా రులతో డిజిపి రివ్యూ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్బంగా డిజిపీ మాట్లాడుతూ ప్రజల క్షేమమే పోలీస్ లక్ష్యమంటూ ముందుకు సాగుతున్నామన్నారు . ట్రాఫిక్ నియంత్రణకై తగు చర్యలు తీసుకుంటూనే అక్రమ ఇసుక రవాణా, సైబర్ నేరాలు, డ్రగ్స్ కంట్రోల్ గంజాయి అక్రమ రవాణా, సరఫరాపై డేగ కన్నేసి నట్లు తెలిపారు. అక్రమ భూకబ్జా దందా అరికట్టడంలో అన్నీ రాష్ట్రాల్లో కంటే ముందున్నామన్నారు. ట్రాఫిక్ పెరిగిపోతున్నందున నియంత్రించేందుకు గాను అనేక చర్యలు చేపడుతున్నామన్నారు . రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్ , నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలను పట్టుకోవడంపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ ప్రతీ వాహనదారు ట్రాఫిక్ రూల్స్ ని ఖచ్చితంగా పాటించేలా అనేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఇతర ప్రాంతాల నుండి డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు వస్తున్నా సమాచారం మేరకు పోలీస్ వ్యవస్థ అలర్ట్ అయిందన్నారు .త్వరలో సిబ్బంది కొరతను పూర్తిగా అధిగమిస్తామని అన్నారు. కొందరు ట్రైనింగ్ లో ఉన్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు డ్రగ్స్ సరఫరా పై ఆరా తీస్తున్నామన్నారు . ఎక్కడి నుండి వస్తుంది?.. ఎవరి ధ్వారా వస్తుంది ఆరా తీస్తున్నామన్నారు .వారి కదలికలపై కన్నేసి పెట్టాం. ఎవరిని వదిలి పెట్టేది లేదన్నారు. ఈ మధ్య కాలంలో అక్కడక్కడా గంజాయి గుట్టుగా సరఫరా అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. అయితే ప్రత్యేక నివారణ చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి సరఫరా చేసే వారి కదలికలు ఆరా తీస్తున్నాం. తెలంగాణ లో గంజాయి ఉత్పత్తి లేదు. ఇతర ప్రాంతాల నుండి సరఫరా అవుతుందన్నారు. అక్రమ భూ కబ్జా దారులపై చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ రేంజ్ ఐజీ చంద్ర శేఖర్, కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి, జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్, పోలీస్ అధికారి శేషాద్రినీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**
**నిఖిల్ రిఫైనరీస్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క వ్యక్తిగత హామీదారుల అప్రమత్తత కొరకు

| | | |
|---|---|---|
| 1. | వ్యక్తిగత హామీదారుల పేరు | 1. ఆకాష్ అగర్వాల్<br>2. బన్వర్లాల్ అగర్వాల్<br>3. సుభాష్ చంద్ర అగర్వాల్<br>4. కైలాష్ చంద్ర అగర్వాల్<br>5. భన్వరీబాయి అగర్వాల్<br>6. కోమల్ దేవి అగర్వాల్ |
| 2. | కార్పొరేట్ రుణగ్రహీత పేరు | నిఖిల్ రిఫైనరీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 3. | వ్యక్తిగత హామీదారుల చిరునామా | 1-2-412/12, గగన్‌మహల్ కాలనీ, హైదరాబాద్-500029. |
| 4. | నోటీసు వివరాలు | స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎఎంబి బ్రాంచ్, కాచిగూడ స్టేషన్ రోడ్ ద్వారా ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 8 ప్రకారం డిమాండ్ నోటీసు కోసం ప్రత్యామ్నాయ విధానం క్రింద ఈ నోటీసు జారీ చేయబడింది. ఫైనాన్షియల్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎఎంబి బ్రాంచ్ వారు 09.07.2024వ తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు బట్వాడా చేయబడకుండా తిరిగి వచ్చినది. కావున ఫైనాన్షియల్ క్రెడిటార్, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని నిబంధనల ప్రకారం ఫైనాన్షియల్ క్రెడిటార్‌కు అందించిన వారి హామీలను అమలు చేయడానికి పేర్కొన్న వ్యక్తిగత హామీదారులకు నోటీసుగా ఈ ప్రస్తుత ప్రచురణను జారీ చేయడమైనది. |

తేది: 20.08.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎఎం బ్రాంచ్, హైదరాబాద్

Canara Bank
జహానుమా బ్రాంచ్, 18-4-42/6, శంషేర్‌గంజ్, ఆర్‌బిఆర్ కాంప్లెక్స్, జహానుమా-500053, వెబ్‌సైట్: www.canarabank.com

**స్వాధీనతా ప్రకటన** (సెక్షన్ 13(4))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) (ఇకముందు "చట్టము" గా పిలువబడుతుంది) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **కెనరా బ్యాంక్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు **తేది: 16.08.2023**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము **రుణగ్రహీత: శ్రీ సయ్యద్ అమీనుద్దీన్, తండ్రి: సయ్యద్ హమీద్,** ఇం.నెం. 20-7-399/బి, ఎండి షుకూర్ కి కమాన్ లోపల, ఫతేహ్ దర్వాజ, హైదరాబాద్-500065 మరియు **హామీదారులు శ్రీమతి ఉరూజ్ ఉన్నీసా, భర్త: సయ్యద్ అమీనుద్దీన్,** ఇం.నెం. 20-7-399/బి, ఎండి షుకూర్ కి కమాన్ లోపల, ఫతేహ్ దర్వాజ, హైదరాబాద్- 500065 & **శ్రీమతి రఫీయా సుల్తానా,** 19-2-11/34/62/ఎ, కాలా పత్థర్, హైదరాబాద్- 500065 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తము **రూ. 9,61,365/- (రూపాయలు తొమ్మిది లక్షల అరవై ఒక్క వేల మూడు వందల అరవై ఐదు మాత్రమే)లను** నోటీసు సదరు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు.
సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టములోని రూల్ 8 & 9తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని **తేది: 16 ఆగస్టు, 2024న** స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే **కెనరా బ్యాంక్** వారికి చెందిన బకాయి మొత్తము **రూ. 10,04,088.67 (రూపాయలు పది లక్షల నాలుగు వేల ఎనభై ఎనిమిది మరియు పైసలు అరవై ఏడు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13(8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**
హైదరాబాద్, షాలిబండ, ఫతేహ్ దర్వాజ, మహమ్మద్ షుకూర్ కమాన్ లోపల 93 చ॥గ॥లు దానికి సమానమైన 77.84 చ॥మీ॥ల విస్తీర్ణములో నిర్మించబడిన నివాస గృహము జిహెచ్ఎంసి నెం. 20-7-399/బి యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం వైపు:** ఇం.నెం. 176/ఎస్ఆర్‌టి, **దక్షిణం వైపు:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు వైపు:** ఇం.నెం. 158/ఎస్ఆర్‌టి, **పడమర వైపు:** 50' వెడల్పు రోడ్డు.

తేది: 16.08.2024, అధీకృత అధికారి,
ప్రదేశము: హైదరాబాద్ కెనరా బ్యాంక్

# రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**మోదీ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు - కొడంగల్ ప్రజలకు సాగునీరందించేందుకు కృషి చేయండి - కొడంగల్‌లో ఎంపి డికె అరుణ**



**కొడంగల్, నినాదం:** మహబూబ్‌నగర్ ఎంపీ డికె అరుణ మంగళవారం కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించారు. మొదటగా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని మద్దూరు మండలం నాగంపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దౌల్తాబాద్ మండల కేంద్రంలో కార్యకర్తలతో సమావే శమయ్యారు. అనంతరం నందారం గ్రామంలో భాజపా పార్టీ నాయ కులు బంటు రమేష్ కుటుంబానికి చేరుకుని బంటు రమేష్ మాతృ మూర్తి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కొడంగల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపిగా తనగెలుపుకు సహకరించిన కొడంగల్ ప్రజ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి మహబూబ్ జిల్లా అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో యువతకు ఉపాధి, మహిళా సంఘాల అభ్యున్నతికి, విద్య వైద్యం వంటి అన్ని రంగాల్లో అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ పూర్తిగా వెనకబాటుకు గురైందనీ, ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని కొడంగల్ అభివృద్ధి కి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకారం అందిస్తుందని, ఇప్పటికే కేంద్రం నుండి చాలా నిధులు వచ్చాయని, కేంద్రం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు తెలియకుండా చేయడానికి, తను సానుభూతి పొందడానికి మోదీ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారనీ, ఇది ముఖ్యమంత్రి స్థాయికి తగిన విధంగా లేదని, ముఖ్యమంత్రి హుందాతనాన్ని పెంచుకోవాలనీ, ప్రతిపక్షాలు విమర్శిస్తే సద్విమర్శగా చూడాలి తప్ప రెట్టింపు గా విమర్శించరాదనీ రేవంత్ రెడ్డికి హితువు పలికారు. గతంలో కెసిఆర్ మోదీపై తీవ్రంగా విమర్శలు చేసేవారని, ఇది గమనించిన తెలంగాణ ప్రజలు కెసిఆర్ ను గద్దెదిం చారనీ, అధికారం శాశ్వతం కాదనీ, కెసిఆర్ కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధికిలో భాగంగా రోడ్ల వెడల్పు పనులు, గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం, మరమ్మతులు కోసం కేంద్ర ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు కేటాయిందనీ గుర్తుచేశారు. రైల్వే కేంద్రాల ఆధునీకరణకు భారీ ఎత్తున నిధులు విడుదల చేసి దేశవ్యాప్తంగా రైల్వే కేంద్రాల ఆధునీకరణ చేపట్టిందని, పనులు కొనసాగుతున్నాయనీ, అన్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేయకుండా అభివృద్ధికి వాడుకొని, మరిన్ని నిధులు కావాలంటే కేంద్ర ప్రభుత్వం సహకారం తీసుకోవాలని, రాష్ట్రాల అభివృద్ధి కి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కొడంగల్ అభివృద్ధిలో భాగంగా క్రిష్ణ-వికారాబాద్ రైల్వే లైన్ ఏర్పాటు కోసం సర్వేలు పూర్తయ్యాయని, పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కొడంగల్-నారాయణ పేట ఎత్తిపోతల పథకం ప్రారంభించి కొడంగల్‌కు సాగునీరు తీసుకువచ్చి అభివృద్ధి చేయాలని, జూరాల ప్రాజెక్టు ద్వారా కొడంగల్ నారాయణ పేటలలో నియోజకవర్గానికి లక్ష ఎకరాల సాగునీరు అందివ్వాలని, దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి కావాల్సిన సహకారాన్ని తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల ముందు అధికారం అనేక వాగ్దానాలు చేశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఏఒక్క హామీ ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదనీ, అభివృద్ధి పై ముఖ్యమంత్రి ఏనాడూ రివ్యూ మీటింగ్ లు చేసుకోలేదనీ, అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తామని వరంగల్ డిక్లరేషన్‌లో మాటిచ్చి, ఇప్పుడు నిబంధనలు పెట్టి రుణమాఫీ చేయడం వల్ల బ్యాంకు లచుట్టూ, వ్యవసాయ అధికారులు చుట్టూ తిరుగుతూ రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని, ఏరైతుకూ ఎంత రుణం మాఫీ అయ్యింది, ఏ బ్యాంకులో ఎంతమంది రైతు ఖాతాలు ఉన్నాయి, ఎన్ని కోట్లు ఖర్చు చేశారు, మిగిలిన వారికి ఎన్ని కోట్లు అవసరమవుతాయనీ రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని సూచించారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాల్లో మహిళలకు2500 రూపాయలు ఇవ్వలేదని, నిరుద్యోగులకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి అందలేదని, డిగ్రీ చదువుతున్న అమ్మాయిలకు స్కూటీ ఇవ్వలేదని, ఖరీఫ్ పంటకు అందాల్సిన రైతు భరోసా అందక పోగా గత ప్రభుత్వం అందించిన రైతు బంధును కూడా ఇవ్వలేదని, ఇవేవీ అమలు చేయకుండా ప్రజలను మభ్యపెట్టేందుకు బిఆర్ ఎస్, కాంగ్రెస్ నాయకులు ఒకరిపై మరొకరు వాదోపవాదాలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారనీ ఎద్దేవా చేశారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామన్న ప్రభుత్వం కొన్ని వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇచ్చారని, ఇటీవల విడుదల చేసిన జాబ్ కాలెండర్ లో భర్తీ చేయబోయే పోస్టుల సంఖ్య లేదని, అసలు రెండు లక్షల ఉద్యోగాలు ఏనాటికి భర్తీ చేస్తారో వివరించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ బిజెపిలో కలిసే ప్రసక్తే లేదని, గతంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ కలిసి పోటీచేశాయనీ, గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆర్ ఎస్‌లో కలిసిపోయారనీ, మళ్ళీ నేడు కాంగ్రెస్ లో బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలు కలుస్తున్నారనీ, ఇది గతంలో కేసీఆర్ ఆడిన నాటకమే ఇప్పుడు రేవంత్ రెడ్డి ఆడుతున్నారనీ, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత ఏనాడూ బిజెపి ఎవరితో పొత్తు పెట్టుకోలేదనీ, మున్ముందు కూడా అది జరగదని, తెలంగాణలో ఎప్పుడైనా బాజపా ఒంటరిగానే పోటీ చేస్తుందనీ, బిఆర్ ఎస్ పార్టీ బిజెపి లో కలుస్తుందంటున్న కాంగ్రెస్ నాయకులకు చురకలంటించారు. ఈకార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పున్నంచంద్ లాహోటి, ప్రతాప్ రెడ్డి, సదానంద రెడ్డి, కొడంగల్ అసెంబ్లీ ప్రభారీ రాజవర్ధన రెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ ఆర్. ముకుంద కొడంగల్ మండల అధ్యక్షుడు బందెప్ప, ప్రధాన కార్యదర్శి నర్సిములు, పట్టణ అధ్యక్షుడు సర్వేష్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు పాండురంగం, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు సతీష్, దుద్యాల మండల అధ్యక్షుడు రాములు, మద్దూరు మండల అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

SBI
**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్ (కోడ్: 05172)
2వ అంతస్తు, టిఎస్ఆర్‌టిసి కమ్యూటర్ అమెనిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095.
టి.ఎస్. ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

**స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**
**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)తో చదవబడు నిబంధనల క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు కుదవ/తనఖాపెట్టగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్‌గా **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి ద్వారా **నిర్మాణాత్మకంగా స్వాధీనము** చేసుకొని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెందిన బకాయిలు అనగా **తేది: 19.08.2024** నాటికి **రూ. 31,86,370/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ఎనభై ఆరు వేల మూడు వందల డెబ్బై మాత్రమే)** మరియు **20.08.2024** నుండి ఒప్పంద రేటు వంతున భవిష్య వడ్డీ, అనుషంగీక వ్యయాలు, ఖర్చులు, మొదలైనవి మరియు బకాయి ఉన్న మీ రుణఖాతాకు సంబంధించి వెచ్చించిన ఇతర అనుషంగీక ఖర్చులను **శ్రీమతి గవ్వ వరలక్ష్మీ భర్త గవ్వ బాలాజీ & శ్రీ గవ్వ బాలాజీ తండ్రి జి.ఈశ్వర్ రావు,** నివాసం: **ఫ్లాట్ నెం.105, శ్రీనివాస ఆనందం,** మియాపూర్, మీసేవ దగ్గర, హైదరాబాద్- **500049,** హెచ్ఎల్ **ఖాతా : 37230139946** వారి నుండి వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉందో"** మరియు **"ఏది ఎలా ఉందో"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన తేది: **20.09.2024**న అమ్మబడును.
రిజర్వు ధర: **రూ.29,36,000/-** (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల ముప్పై ఆరు వేలు మాత్రమే) మరియు బయానా: **రూ.3,00,000/-** (రూపాయలు మూడు లక్షలు మాత్రమే).

**తాకట్టు రుణభారములు ఏవైనా ఉంటే వాటితో కలుపుకొని స్థిరాస్తి యొక్క సంక్షిప్త వివరణ**
**జి. వరలక్ష్మీ** పేరున ఉండి సంగారెడ్డి వద్ద మెదక్, డిఆర్‌ఓ సేల్ డీడ్ నెం.22817/2017 తేది: 13.10.2017 ప్రకారం తెలంగాణ, సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మండలం, అమీన్‌పూర్ గ్రామం & జిపి, భవానిపురం వద్ద ఉన్న ఆర్‌సిసితో కవర్‌చేయబడిన రూఫ్, కామన్ ఏరియాలతో కలుపుకొని మొత్తం 390 చ.గ.ల ఏరియాలో 28.5 చ.గ.ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 999 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో సర్వే నెం. 641/ లోని ప్లాట్ నెం.లు 6&7లలో నిర్మించబడిన "శ్రీ వినాయక రెసిడెన్సీ"గా పిలువబడుతూ 4వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 402 యావదాస్తి. **సరిహద్దులు: ప్లాట్ నెం. 6 సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 7, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం. 4, **దక్షిణం:** రోడ్డు. **ప్లాట్ నెం. 7 సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 8, **పడమర:** ప్లాట్ నెం. 6, **ఉత్తరం:** ప్లాట్ నెం. 5, **దక్షిణం:** రోడ్డు. **ఫ్లాట్ నెం. 402 సరిహద్దులు: తూర్పు:** డక్ట్ & ఫ్లాట్ నెం. 403, **పడమర:** డక్ట్ & ఫ్లాట్ నెం. 401, **ఉత్తరం:** 6' కారిడార్, **దక్షిణం:** ఖాళీ ప్రదేశము.

రిజర్వు ధర: రూ. 29,36,000/-; బయానా మొత్తం: రూ. 3,00,000/-,
బయానా ఆఖరి తేది: 19.09.2024, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 20,000/-,
వేలం తేది: 20.09.2024, వేలం సమయం: మ. 02.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి: SBIN200021940333

**సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: లేవు**
ఔత్సాహిక బిడ్డర్లను కోరడమేమనగా:
- వారంతటవారే **https://ebkray.in>**లో నమోదై ఉండవలెను. పైన తెలిపిన ఆస్తి యొక్క ఇ-వేలములో పాల్గొనుటకు వేలం తేదీ కంటే ముందే బిడ్డర్లు రిజిస్ట్రేషన్ లేదా లైపింగ్ ద్వారా **URL: https://ebkray.in** బ్రౌజ్ చేసుకొనవలెను.
- వేలం నిర్వహించుటకు కొనుగోలుదారులు వీడియోలను డౌన్‌లోడ్ చేసుకొనుటకు **"బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్"** సెక్షన్ ద్వారా తెలుసుకోవలసిందిగా కోరుతున్నాము.
- అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **URL: https://ebkray.in>**ను దర్శించి, వేలం తేది ఏర్పాటు ద్వారా ఆస్తిని వెతుకుతున్నప్పుడు ఎస్‌బిఐ బ్యాంక్‌ను ఎంపిక చేసి, నియమనిబంధనల కొరకు **ALL** ను సెలెక్ట్ చేసి అంగీకారము తెలిపి మరియు వెతకవలెను.

తదుపరి వివరముల కొరకు క్రింద తెలిపిన అధికారులను ఏదైన పనిదినము నందు ముందస్తు అనుమతితో **19.09.2024**న సా. **05.00** గం॥లకు పూర్వమే సంప్రదించవచ్చును. 1) శ్రీమతి శౌరి ప్రభు దాసరి, అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్: మొబైల్ నెం. **7022155913,** 2) శ్రీ కట్టా గోవింద్ రాజు, మేనేజర్, మొబైల్ **6304516356.**
తేది: 19.08.2024, ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB-1, హైదరాబాద్

## తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ)

# 42వ త్రైమాసిక సమీక్ష సమావేశం

**హైదరాబాద్, (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ) తన 42వ త్రైమాసిక సమీక్ష సమావేశాన్ని ఆగస్టు 20, 2024న నిర్వహించి, జూన్ 2024 త్రైమాసికంలో బ్యాంకుల పనితీరును సమీక్షించింది. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఉన్నతాధికా రులు, బ్యాంకర్లు పాల్గొన్నారు. జూన్ త్రైమాసికంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ. 2,005 కోట్లు పెరిగి రూ.7,81,959 కోట్లకు చేరుకున్నాయి. మొత్తం అడ్వాన్సులు రూ. 16,289 కోట్లు పెరిగి రూ. 9,95,348 కోట్లకు చేరుకున్నాయి. సీడీ నిష్పత్తి 127.29%కి పెరిగింది. బ్యాంకులు రూ.17,383 కోట్ల స్వల్పకాలిక పంట రుణాలను, రూ.23,848 కోట్ల పెట్టుబడి రుణాలను, రూ.220.49 కోట్ల విద్యా రుణాలను, రూ.984.34 కోట్ల గృహ రుణాలను, రూ.57,079 కోట్ల ఎంఎస్ఎంఈ రుణాలను పంపిణీ చేశాయి. ప్రధాన మంత్రి ముద్రా యోజన పథకం కింద రూ.1,987 కోట్లు మంజూరు చేయబడ్డాయి. మొత్తం ప్రాధాన్యత రంగంలో రూ. 1,00,731 కోట్ల రుణాలు పంపిణీ చేయబడ్డాయి. వ్యవసాయ రుణాల పంపిణీ, రైతుల సమస్యల పరిష్కారంపై వ్యవసాయ శాఖ మంత్రి బ్యాంకులకు పలు సూచనలు చేశారు. బలహీన వర్గాల కు, స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరుపై ఉప ముఖ్యమంత్రి దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన రుణమాఫీని సకాలంలో రైతులకు అందించాలని, ఇందిర మహిళా శక్తి పథకం కింద మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. కాగా, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద బ్యాంకులు పీఎం స్వనిధి పథకంలో మూడు విడతల్లోనూ మంచి పురోగతి సాధించాయి. వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి కింద రూ.3200 కోట్ల లక్ష్యం దిశగా ఇప్పటివరకు రూ.2811 కోట్ల రుణాలు మంజూరు చేశాయి. సమావేశంలో మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు 2024-25 ఆర్థిక సంవ త్సరంలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాలకు నిర్దేశిం చిన లక్ష్యాలను మించి రుణాలు మంజూరు చేయాలని బ్యాంకు లను కోరారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి బ్యాంకుల సహకా రం కీలకమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రికార్డు సమయంలో పంట రుణమాఫీ పథకం (సీఎల్డబ్ల్యూ-2024) అమలు చేయడంలో తీసుకున్న కృషిని గుర్తుచేస్తూ, పంట రుణమాఫీకి సంబంధించిన వివిధ సమస్యలను బ్యాం కులు శాఖ స్థాయిలో సమర్థవంతంగా పరిష్కరించాలని కోరా రు. రైతులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో పంట రుణాలు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన బ్యాంకులకు విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వివిధ లక్ష్యాలను సాధించడంలో బ్యాంకుల కృషిని ప్రశంసించారు. బలహీన వర్గాలకు, స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరుపై మరింత దృష్టి పెట్టాలని కోరారు. అధిక సంఖ్యలో సూక్ష్మ పరిశ్రమలకు రుణాలను అను సంధానించడం వల్ల పరిస్థితుల్లో గణనీయమైన మార్పు వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యవసాయం, గృహనిర్మాణం మరియు విద్యారంగాలపై ప్రత్యేక దృష్టితో ప్రాధాన్య రంగ రుణాలపై బ్యాంకులు మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. రాష్ట్ర సామాజిక అభివృద్ధిలో భాగస్వామిగా బ్యాంకులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను రాష్ట్ర ప్రభు త్వం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. పంట రుణమాఫీ పథకం లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని, పథకం కోసం నిధుల సమీకరణలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని గుర్తిస్తూ, రుణాలను సకాలంలో పునరుద్ధరించడం/పంపిణీ చేయడంలో బ్యాంకులు తమ సహకారం అందించాలని ఆయన కోరారు. మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం "ఇందిర మహిళా శక్తి పథకం" కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆదాయాన్నిచ్చే కార్యకలాపాలకు రుణాలు మంజూరు చేయడం ద్వారా బ్యాంకులు అన్ని విధాలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నాబార్డ్ సీజీఎం చింతల సుశీల, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్డీ కమల్ ప్రసాద్ పట్నాయక్ కూడా ఈ సందర్భంగా ప్రసంగించారు. ఎస్‌బీఐ డీజీఎం (ఎఫ్ఐ, ఎస్ఎల్‌బీసీ) ప్రశాంత్ కుమార్ బరియార్ ధన్యవాదాలు తెలుపుతూ సమావేశం ముగిసింది.




SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.
**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051.
రిజిస్టర్డ్ కార్యాలయం: మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నెం. 307, న్యూ నెం. 165, పూనమల్లే హై రోడ్, మధురవోయల్, చెన్నై-600095.


**స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ("సెక్యూర్డ్ అస్సెట్స్") **అధీకృత అధికారి ద్వారా స్వాధీనము చేసుకొని SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్) (ఇకముందు SMHFCగా పిలువబడుతుంది) ("సెక్యూర్డ్ క్రెడిటార్") వారికి రావలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు విడిపించుకొనే తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో వసూలు చేసుకొనేందుకు దిగువ తెలిపిన తేదీ మరియు సమయమున **"అక్కడ ఏదైతే ఉన్నదో అది" "అక్కడ ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏమున్నదో అది మొత్తం"** ప్రాతిపదికన అమ్మబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు, రుణ ఖాతా నెం. | స్థిరాస్తుల వివరణ | రిజర్వు ధర (రూ. లలో) / ధరావత్తు (రూ. లలో) | ఇ-వేలం తేది & సమయం | ధరావత్తు దాఖలుకు తేది |
|---|---|---|---|---|---|
| 3 | రుణ ఖాతా నెం.: 605607510553735<br>1. బండి చంద్రమౌళి, తండ్రి: నర్సయ్య బండి,<br>2. దేవి బండి,<br>3. జగదీశ్వరీ ఫుట్ వేర్ | వరంగల్ అర్బన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ భీమదేవరపల్లి, ధర్మసాగర్ మం॥, పెద్దపెండ్యాల్ గ్రా॥ మరియు గ్రా॥ పంచాయతీ వద్ద సర్వే నెం. 373/బిలో 400 చ॥గ॥లు లేదా 334.44 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెంలు. 45 & 48 గల యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ఇతరుల భూమి, **ఉత్తరం:** ప్లాట్ నెం. 46, **దక్షిణం:** ప్లాట్ నెం. 44. | రూ. 17,70,000/-<br>రూ. 1,77,000/- | 09.09.2024న ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ వరకు | 06.09.2024 |

అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు మా/సెక్యూర్డ్ క్రెడిటార్స్ యొక్క వెబ్‌సైట్ మరియు క్రింద తెలిపిన వెబ్‌సైట్ చిరునామా లింక్ **(https://disposalhub.com and https://www.grihashakti.com/pdf/E-auction.pdf)**కు రెఫర్ చేస్తూ అనుసంధానం చేయడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు మా అధీకృత అధికారి శ్రీ గిరీష్ కుమార్, మొబైల్ నెం. **9176914699,** ఇ-మెయిల్: **Girish.kumar2@grihashakti.com** మరియు శ్రీ నిలోయ్ దే, అతని మొబైల్ నెం. **9920697801,** ఇ-మెయిల్: **Niloy.Dey@grihashakti.com**కు సంప్రదించవచ్చును. సం/-
ప్రదేశం: వరంగల్, తెలంగాణ అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
తేది: 17.08.2024 (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

## బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సింగిరాల రామరాజు



**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ యువ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా హుజురాబాద్ మండలం సిరసపల్లి గ్రామానికి చెందిన సింగిరాల రామరాజు నియమితులయ్యారు. ఈ మేరకు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్.. నియామక పత్రంలో పేర్కొన్నారు. సింగిరాల రామరాజు విద్యార్థి నాయకునిగా ఏబీవీపీ లో పనిచేసి అంచలంచలుగా ఎదిగి భారతీయ జనతా పార్టీ విస్తరణకు కృషి చేశారు. కరీంనగర్ ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శిష్యునిగా అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని జైలు జీవితాన్ని గడిపారు. గత ఎన్నికల ముందు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొని రాష్ట్రమంతా పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ సామాన్య కార్యకర్తకు కూడా భారతీయ జనతా పార్టీలో మాత్రమే అందలం దక్కుతుందని అన్నారు. రెట్టించిన ఉత్సాహంతో బాధ్యతతో పార్టీ విస్తరణ కోసం పనిచేస్తానని.. కృషి చేస్తానని అన్నారు తన నియామకానికి సహకరించిన కరీంనగర్ ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ గారికి, బీజేపీ రాష్ట్ర నాయకులు కొట్టే మురళీకృష్ణ గారికి జిల్లా అధ్యక్షులు గంగాడు కృష్ణారెడ్డి గారికి.. జిల్లా పార్టీ నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# సంపాదకీయం

## నినాదంగానే మిగిలిపోతున్న అభివృద్ధి !

విపక్షంలో ఉన్నప్పుడు కనిపించిన అనేకానేక సమస్యలను...అధికారంలో ఉన్నప్పుడు విస్మరిస్తున్నారు. ప్రజలు, రైతులు, నిరుద్యోగులు తదితర సమస్యలు అధికారంలోకి వచ్చాక వారికి కనిపించడం లేదు. ఇందుకు మోడీ కూడా మినహాయింపు కాదు. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ అనేక రకాలుగా యూపిఎ ప్రభుత్వాన్ని విమర్శించి, మన్మోమన్ సింగ్‌ను మౌనసింగ్‌గా అభివర్ణించిన మోడీ ఇప్పుడు ప్రధాన సమస్యలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికే పదేళ్ల పుణ్యకాలం గడిచిపోయింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుకున్నాం. ఇంకా రైతులు, నిరుద్యోగుల సమస్యలు రెట్టింపు అయ్యాయే తప్ప తగ్గలేదు. మన నాయకులు కూడా నైతికంగా పతనమవుతూ వచ్చారు. అధికారమే పరమావధిగా రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. అధికారం కోసం సమాజాన్ని కులాలు, మతాల పేరిట ముక్కలు చెక్కలు చేశారు. తప్పుడు పనులు చేసే వారు కూడా కులాన్ని రక్షణ కవచంగా వాడుకోవడం మొదలెట్టారు. వజ్రోత్సవాల సందర్భంగా మన పతనాన్ని చూస్తే ఆవేదనే మిగులుతుంది. ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నా పట్టించుకోవడం లేదు.నివారణకు చర్యలు తీసుకోవడం లేదు. క్షేత్రస్థాయిలో చర్చించడం లేదు. పార్లమెంటులో చర్చించడం లేదు. అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించడం లేదు. మోడీ పార్లమెంటులో కనిపించరు. ప్రజల్లోకి రారు. ప్రజలు తమస సమ్యలను ఎక్కడ చెప్పుకోవాలో తెలియడం లేదు. ప్రజల్లోకి వెళ్లి సమస్యలను ఆరా తీయడం లేదు. ఇలాగే పాలన కొనసాగిస్తే మరో 20 ఏళ్లయినా భారత్ బలపడదు. అత్యాచార ఘటనలు, పేపర్ లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. పన్నలు వసూళ్లతో ప్రజలను పీల్చి పిప్పి చేయడం తప్ప మరో ధ్యాస బిజెపి పాలకులకు కనిపించడం లేదు. ఈ దశలో భారతదేశం స్వాతంత్‌్యత్సవాలను పురస్కరించుకుని 78 ఏళ్ళు అవుతున్న సందర్భంగా దేశ విదేశాల్లోనూ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఊరూవాడా ముువ్వన్నెల జెండా రెపరెప లాడిరది. ప్రజలు తమ దేశభక్తిని మనసారా చాటారు. ఈ స్ఫూర్తిని ఇంకా ముందుకు తీసుకుని పోవాలని ప్రజలు మాత్రమే సంకల్పం ప్రకటించారు. పాలకులు ఇక తమ రాజకీయాలను పక్కన పెట్టి దేశంకోసం శ్రమించాల్సిన సమయమిది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక, ఆర్థిక న్యాయానికి విలువనిచ్చే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు స్వార్థపర రాజకీయశక్తులతో పోరాడేందుకు సమైక్యంగా కృషి చేయాలి. అప్పుడే పోరాట యోధులు సాధించి పెట్టిన స్వాతంత్ర్య లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళ గలుగుతాం. ఆధునిక కాలంలో ఒక స్వతంత్ర దేశం సాధించిన పురోగతిని అంచనా వేయడానికి 78 ఏళ్ల సుదీర్ఘ కాలం సరిగ్గా సరిపోతుంది. మనం సంబరంగా జరుపుకుంటున్న ఈ ఉత్సవాలను పునఃసమీక్షించు కుని ముందుకు సాగాల్సి ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తయినా ఇంకా దారిద్యం పోలేదు. పేదలు పేదలుగా ఉంటున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించాం. ఆర్థికంగా కూడా పురోగమించాం. 1947లో స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన దేశ వార్షిక బడ్జెట్ 250 కోట్లు దాటలేదు. ఇందులో దాదాపు 30 కోట్ల ద్రవ్యలోటు ఉంది. ఇప్పుడు దేశ వార్షిక బడ్జెట్ దాదాపు 30 లక్షల కోట్ల వరకు ఉంది. వార్షిక ఆదాయం 170 కోట్ల వరకు మాత్రమే ఉన్నప్పటికీ నాటి పాలకులు ప్రభుత్వరంగ సంస్థలను, సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వాటిని పూర్తి చేశారు. ఇప్పుడు ప్రభుత్వ ఆదాయం ఇబ్బడిముబ్బడి గా పెరిగినప్పటికీ దశాబ్దాల క్రితం ఏర్పాటైన ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకుంటున్నాం. ఉపాధి ఉద్యోగ రంగాలను దెబ్బతీస్తున్నాం. దేశం అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోందని చెప్పుకొంటున్న పాలకులే పేదరికం పేరిట ఉచిత పథకాలకు తెర తీస్తున్నారు. మరోవైపు లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేస్తున్నాం. పుడు రాష్ట్రాల్లో గానీ, కేంద్రంలో గానీ అధికారంలో ఉన్నవారెవరూ 1947కి ముందు పుట్టినవాళ్లు కారు. ప్రజా జీవితంలో ఉన్నత ప్రమాణాలు అంటే ఎలా ఉంటాయో చెప్పేవారు కూడా లేరు. ఎవరైనా చెప్పడానికి ప్రయత్నించినా ఎగతాళికి గురవుతున్నారు. అత్యంత దుర్భరమైన దారిద్యం నెలకొన్న, వ్యాధులతో కునారిల్లుతున్న, నిరక్షరాస్యులైన ప్రజలతో నిండిన ఒక దేశంలో ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించాలని భారతదేశంలో అధికారంలోకి వచ్చిన కొత్త పాలక వర్గాలు భావించాయి. రెండు శతాబ్దాల పాటు సాగిన వలస పాలనతో దేశం మొత్తంగా కుంగుబాటుకు గురైంది. అభివృద్ధి వెనుకపట్టు పట్టింది. స్వాతంత్యానికి ముందు అర్ధ శతాబ్దంలో వ్యవసాయ జనాభా తలసరి ఆదాయం పూర్తిగా క్షీణించింది. 1950లో రాజ్యాంగాన్ని ఆమోదించడం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేయడం స్వతంత్ర భారతదేశం సాధించిన ముఖ్యమైన విజయం. నయా ఉదారవాద విధానాలకు మారడంతో, మూడు దశాబ్దాల క్రితం వరుసగా వచ్చిన ప్రభుత్వాలు సంపన్నులను మరింత సంపన్నులుగా తయారు చేసే అభివృద్ధి పంథాను పెంచి పోషిస్తూ వచ్చాయి. బూర్జువా సంస్థలకు, వారితో కుమ్మక్కైన ` అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడిదారులకు అనుకూలంగా లొంగి వుండేటువంటి విధానాల రూపకల్పన పెరుగుతూ వచ్చింది. ప్రపంచంలోనే చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మనదేనంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా రూపాయి పతనాన్ని అడ్డుకోలేక పోతున్నాం. ఆర్థిక, సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం సఫలీకృతం కాలేదంటూ రాజ్యాంగం తుది ముసాయి దాను ఆమోదించిన సమయంలోనే 1949లో రాజ్యాంగ నిర్ణాయక అసెంబ్లీలో డాక్టర్ అంబేద్కర్ హెచ్చరించారు. బడా కార్పొరేట్ సొమ్ము రాజకీయ వ్యవస్థను కాలుష్యం చేస్తోంది. రాజ్యాంగం లో పొందుపరచబడిన విలువలు అన్నీ కూడా తీవ్ర దిగ్భంధాన్ని ఎదుర్కొంటున్నాయి. మరింత మెరుగైన జీవితం కావాలన్న ప్రజల ఆకాంక్షలునెరవేరడం లేదు. బతకడమే భారంగా మారేలా విధానాలు ఉన్నాయి. మెరుగైన పాలన కోసం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పౌర గ్రూపులు సమైక్యంగా వుండేందుకు ప్రయత్నాలు చేయాలి. అప్పుడే స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్ళగలుగుతాం. దేశాన్ని వేగంగా ముందుకు తీసుకుని వెళ్లగలం. కార్పోరేట్లకు దోచిపెట్టే దేశ సంపదను అడ్డుకోవాల్సిందే. అప్పుడే ప్రజలకు ఈ దేశ ఆస్తులపై హక్కు లభిస్తుంది. అందరికీ ఆహారం, కూడు, గుడ్డా, నివాసం వంటి లక్ష్యాలను చేరుకోవాలి. ఉద్యోగం లేదా ఉపాధి అన్నది హక్కుగా రావాలి. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బును దుబారా చేయకుండా నిరోధించాలి. పాలకులు తమ జేబులోంచి ఇస్తున్నట్లుగా చేస్తున్న పందేరాలకు అడ్డుకట్ట వేయాలి. అభివృద్ధి పనులకే సొమ్మును వినియోగించాలి. అప్పుడే దేశ మనుగడ సాగిస్తుంది.

## అధ్యక్ష ఎన్నికల్లో కమలా హ్యారిస్

# దూకుడు



### సంప్రదాయానికి భిన్నంగా ఎన్నికల ప్రసంగం క్రమంగా ప్రజల్లో పెరుగుతున్న మద్దతు

వాషింగ్టన్:

అమెరికా వైస్ ప్రెసిడెంట్, డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ 'డెమొక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్'లో సంప్రదాయానికి విరుద్ధంగా ఆశ్చర్యకర ప్రసంగం చేశారు. సాధారణంగా అధ్యక్ష అభ్యర్థి కన్వెన్షన్ చివరి రోజున ప్రసంగం చేస్తారు. కానీ అందుకు విరుద్ధంగా మొదటి రోజునే మాట్లాడిన కమలా హ్యారీస్.. అధ్యక్షుడు జో బైడెన్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. అమెరికాకు జీవితాంతం సేవ చేసిన అధ్యక్షుడు జో బైడెన్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బైడెన్‌కు తాను ఎన్నటికీ రుణపడి ఉంటానని భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు చికాగోలో జరిగిన డెమొక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్ ప్రారంభోత్సవంలో కమలా హ్యారీస్ మాట్లాడారు. మన అద్భుతమైన అధ్యక్షుడు జో బైడెన్ గురించి మాట్లాడడం ద్వారా ఈ సమావేశాలను ప్రారంభించాలనుకుంటున్నాను. జో.. మీ చారిత్రాత్మక నాయకత్వానికి, దేశానికి జీవితాంతం సేవ అందించిన మీకు ధన్యవాదాలు. మేమంతా మీకు ఎల్లప్పుడూ కృతజ్ఞులుగా ఉంటాం అని కమలా హ్యారీస్ అన్నారు. సాధారణంగా అధ్యక్ష అభ్యర్థి కన్వెన్షన్ చివరి రోజున ప్రసంగిస్తారు. కానీ హ్యారిస్ ఆ సంప్రదాయాన్ని పక్కన పెట్టి ఆశ్చర్యకరంగా తొలి రోజే మాట్లాడారు. దీంతో సభా ప్రాంగణం మొత్తం కమలా హ్యారీస్ నినాదాలతో మార్మోగింది. మరోవైపు పార్టీ సమావేశ ప్రాంగణంలో ఆమెకు ఘన స్వాగతం లభించింది. కాగా డెమొక్రాటిక్ పార్టీ నామినీగా అధికారికంగా ఈ సమావేశాల్లో ఆమోదించనున్నారు.

ఇదిలావుంటే అమెరికా అధ్యక్ష ఎన్నికలు`2024లో ప్రస్తుత ఉపాధ్యక్షురాలు, డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హ్యారీస్ దూసుకుపోతున్నారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కమల గట్టి పోటీ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించేందుకు 'డెమొక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్' సిద్ధమవుతున్న వేళ కమల, డెమొక్రాటిక్ శ్రేణులకు మరింత ఉత్సాహాన్ని కలిగించే వార్త వచ్చింది. 'ది అసోసియేటెడ్ ఎన్‌వో ఆర్‌సీ సెంటర్ ఫర్ పబ్లిక్ అ్ఫ ర్స్ రీసెర్చ్ తాజాగా నిర్వహించిన పోల్‌లో పెద్ద వయస్కుల్లో ఆమె ఆదరణ గణనీయంగా పెరిగింది. తాజా పోల్ ప్రకారం..అమెరికా పెద్దల్లో దాదాపు 48 శాతం మంది కమలా హ్యారీస్ వైపు మొగ్గుచూపుతున్నట్టు తేలింది. గతంతో 39 శాతం మంది మద్దతు మాత్రమే లభించగా ప్రస్తుతం దాదాపు సగం మంది ఆమె వైపే మొగ్గు చూపుతున్నారని పోల్ డేటా పేర్కొంది. అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి అధ్యక్షుడు జో బైడెన్ తప్పుకున్నప్పుడు కమలా హ్యారీస్‌కు కేవలం 39 శాతం మంది మాత్రమే మద్దతు పలికారని, ఇప్పుడు ఆదరణ గణనీయంగా పెరిగిందని పోల్ సర్వే పేర్కొంది. ఇంతకాలం మాజీ అధ్యక్షుడు ట్రంప్ పట్ల పెద్ద వయస్కులు సానుకూల అభిప్రాయంతో ఉన్నారంటూ అంచనాలు వెలువడ్డాయి. అయితే ప్రస్తుతం 41 శాతం మంది పెద్ద వయస్కులు మాత్రమే ట్రంప్‌ను అధ్యక్షుడిగా కోరుకుంటున్నారు. అత్యధికులు కమలా హ్యారీస్‌నే కోరుకుంటున్నారు. అధ్యక్ష అభ్యర్థిగా కమలా హ్యారీస్ పేరుని పరిశీలిస్తున్న సమయంలో ఆమె ఎవరో తెలియదని నాడు 12 శాతం మంది చెప్పగా.. ఇప్పుడు ఆ సంఖ్య 6 శాతానికి తగ్గిందని సర్వే గణాంకాలు స్పష్టం చేశాయి. జూన్ నెల నుంచి కమలా హ్యారీస్ మద్దతు క్రమక్రమంగా పెరుగుతోంది. అన్ని వర్గాల్లోనూ ఆమెకు ఆదరణ లభిస్తోంది. డెమోక్రాట్ పార్టీ సభ్యులతో పాటు తటస్థ ఓటర్లు, మహిళలు, 30 ఏళ్లలోపు యువతలో కమలా హ్యారీస్‌కు ఆదరణ స్వల్పంగా ఎక్కువగా కనిపిస్తోంది. నల్లజాతి వారు, స్పానిష్ మాట్లాడే సమూహాలు కూడా హ్యారీస్ వైపే మొగ్గుచూపుతున్నట్టుగా సంకేతాలు ఉన్నాయి. కాగా నవంబర్ నెలలో అమెరికా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ జరగనుంది.

## హైదరాబాద్‌లలో వేకువజామున

# దంచికొట్టిన వాన

**రోడ్లన్నీ జలమయం కావడంతో ఇక్కట్లు**
**స్కూళ్లకు సెలవు ప్రకటించిన అధికారులు**
**పార్సీగుట్టలో వరదకు ఓ వ్యక్తి గల్లంతు**
**బయటకు రావద్దన నగరవాసులకు హెచ్చరిక**



హైదరాబాద్ :

గ్రేటర్ హైదరాబాద్ వరిధిలో వర్షం దంచికొట్టింది. మంగళవారం వేకువజాము నుంచి కుండపోతగా వర్షం కురిసింది. ఆకాశానికి చిల్లులు పడ్డాయా అన్నట్లుగా పలు ప్రాంతాల్లో వర్షం కుమ్మరించింది. దీంతో హైదరాబాద్‌లో రహదారులన్నీ జలమయమయ్యాయి. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. పలు ప్రాంతాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. పార్సిగుట్ట, సనత్‌నగర్‌లో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వర్షపు నీటిలో కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లో మరో రెండు గంటలపాటు భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ వెల్లడిరచింది. నగరానికి ఎల్లో అలర్ట్ జారీచేసింది. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ పరిధిలోని విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. భారీ వర్షం కారణంగా స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటిస్తున్నట్లు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల డీఈవోలు ఆదేశాలు జారీచేశారు. కాగా, పంజాగుట్టలోని అపార్టుమెంట్ సుఖ్ నివాస్ అపార్టుమెంటు వద్ద పిడుగుపడిరది. షెడ్డుపై పిడుగు పడి కారు ధ్వంసమయింది. దీంతోపాటు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు,సిబ్బంది అప్రమత్తమయ్యారు. ప్రజలు అవసరమైతేనే తప్ప బయటకు రాకూడదని హెచ్చరించారు. తెల్లవారు జాము నుంచి హైదరాబాద్ వ్యాప్తంగా వాన దంచికొట్టడంతో దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పార్సిగుట్టలో వర్షపు నీటిలో గుర్తుతెలియని వ్యక్తి గల్లంతయ్యాడు. బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, పంజాగుట్ట, అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్, కొంపల్లి, మాదాపూర్, దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట, సరూర్‌నగర్, ఎల్బీనగర్, నాగోల్, అల్కాపురి, వనస్థలిపురం, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట, అబ్దుల్లాపూర్‌మెట్ భారీ వర్షం కురిసింది. మలక్‌పేట, ఖైరతాబాద్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్ నగర్, అబిడ్స్, నాంపల్లి, కుత్బుల్లాపూర్, బాలానగర్, గాజులరామారం, జగద్గిరిగుట్ట, బహదూర్‌పల్లి, సూరారం, సుచిత్ర, గుండ్ల పోచంపల్లి, పేట్ బషీరాబాద్, జీడిమెట్ల, నాగారం, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, కూకట్‌పల్లి, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్, కేపీహెచ్‌బీ కాలనీ, మూసాపేట, బాచుపల్లి, నిజాంపేట, ప్రగతినగర్, ముషీరాబాద్, రామ్‌నగర్, పార్సిగుట్ట, బౌద్ధనగర్‌లో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తున్నది. దీంతో రోడ్లలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. పలుచోట్ల మోకాలిలోతు వరకు నీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మలక్‌పేట రైల్వే స్టేషన్ వద్ద ఆర్వోబీ నీట మునగడంతో ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మలక్‌పేట రైల్వే స్టేషన్ నుంచి ముసారాంబాగ్, సంతోష్‌నగర్ వరకు, కోఠీ వైపు చాదర్‌ఘాట్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఇక ఉస్మానియా మెడికల్ కాలేజీవద్ద రోడ్డుపై నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయింది. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పార్సిగుట్టలో భారీగా వరద రావడంతో పలు ప్రాంతాలు ప్రమాద అంచుల్లో ఉన్నాయి. గుర్తుతెలియని వ్యక్తి వర్షపు నీటిలో కొట్టుకుపోయారు. కొన్ని కార్లు కొట్టుకుపోయాయి. కాగా, నగరంలో మరో 2 గంటలపాటు భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడిరచింది. ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అవసరమైతే తప్ప బయటకు రావద్దని హెచ్చరించింది. భారీ వర్షాలకు జీహెచ్ఎంసీ, డిజాస్టర్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం కావడంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఏదైనా సమస్యకు టోల్‌ఫ్రీ 040`21111111, 9000113667కు సంప్రదించాలని తెలిపారు.

## ఎపిలో భారీ వర్షాలతో

# పొంగుతున్న వాగులు


### నంద్యాల జిల్లాలో మిద్దె కూలి మహిళ మృతి

అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. నంద్యాల జిల్లాలో మిద్దెకూలి మహిళ మృతి చెందిన విషాద ఘటన చోటు చేసుకుంది. కర్నూలు, అనంతపురం జిల్లాలో కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారుల పై ఎటు చూసినా వరద చేరి పోవటంతో రాకపోకలు సాగించలేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. అనంతపురం జిల్లా కూడేరు , విడపనకల్లు మండలాల్లో కురిసిన భారీ వర్షాలకు వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. పెంచులపాడు , ఆర్.కొట్టాల, పొలికి, గడేకల్లు, గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులపై వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో ప్రయాణికులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. పలు మండలాల్లో పొలాల్లో చీనీ, దానిమ్మ పంట పొలాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మంత్రాలయం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం భారీ వర్షాలకు చెరువును తలపిస్తోంది. భారీ వర్షం కారణంగా భక్తుల ఇబ్బందులను గుర్తించిన మంత్రాలయం పీఠాధిపతి సుబుదేందు తీర్థులు మఠంలో ఆశ్రయం కల్పించారు. కోసిగి మండలం దేవరబెట్టకు వెళ్లే రోడ్డు కల్వర్టు తెగిపోయి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. హాలహర్వి మండలం అమృతాపురంలో టోపీ మారెమ్మవ్వ ఆలయంలోకి వరద ప్రవేశించింది. నంద్యాల జిల్లా వెలుగోడు పట్టణంలోని అమ్మవారి శాల వీధిలో మిదదెకూలి మద్దమ్మ(50) అనే మహిళ మృతి చెందింది. ఈ ఘటనలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరపిలేని వర్షాలకు ఏజెన్సీ లోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. లక్ష్మీపురం, బుంగపుట్టు, ముంచంగిపుట్టు మండలాల నుంచి పంచాయతీలకు వెళ్లే మార్గంలో గడ్డ పొంగి ప్రవహిస్తుంది.

## అప్పుడే మొదలైన సంబరాలు

# ద్వారకలో వైభవంగా కృష్ణాష్టమి



ద్వారక:

శ్రీకృష్ణ జన్మాష్టమిని హిందువులు అత్యంత ఘనంగా జరుపుకుంటారు. ఈ ఏడాది కృష్ణ జన్మాష్టమి వచ్చే సోమవారం అంటే ఆగస్టు 26వ తేదీన రానుంది. దీంతో శ్రీకృష్ణుడి పుట్టి పెరిగిన ద్వారకలో ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడానికి ప్రసలు సిద్ధం అవుతున్నారు. జన్మాష్టమి సందర్భంగా దేశవ్యాప్తంగానే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కన్నయ్య ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంటుంది. ఈ పండుగ సంబరాలను మధుర, బృందావన్ నుంచి ఇస్కాన్ వరకు విభిన్నమైన వాతావరణాన్ని.. వేడుకల వైభవాన్ని చూడవచ్చు. అయితే శ్రీ కృష్ణుడు ఏలిన నగరమైన ద్వారకలో మాత్రం అన్ని ఆలయాలకు భిన్నంగా వేడుకలు జరుగుతాయి. జన్మాష్టమికి కొన్ని రోజుల ముందుగానే ద్వారకను అందంగా అలంకరించారు. ముక్తి నగరంగా పిలువబడే ద్వారక నవ వధువు కంటే తక్కువ కాదు. హిందూ క్యాలెండర్ ప్రకారం శ్రీ కృష్ణ జన్మాష్టమిని శ్రావణ మాసంలోని కృష్ణపక్ష అష్టమి తిథిని జరుపుకుంటారు. శ్రీ కృష్ణుడు రోహిణీ నక్షత్రంలో జన్మించాడు. ఈ రోజు ద్వారకలో కృష్ణ జన్మోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ద్వారక భారతదేశంలోని పశ్చిమ రాష్ట్రమైన గుజరాత్ లో ఉంది. ఇక్కడ జన్మాష్టమి పండుగ చాలా రోజుల ముందుగానే ప్రారంభమవుతుంది. కన్నయ్య పుట్టిన రోజు వేడుకలను చూసి అద్భుతమైన అనుభూతిని పొందాలనుకుంటే జన్మాష్టమి రోజున ద్వారకకు తప్పకుండా వెళ్ళాల్సిందే.. కన్నయ్య దర్శనం కోసం లక్షల మంది ఇక్కడికి వస్తుంటారు. కృష్ణ జన్మాష్టమి రోజున శ్రీకృష్ణుని విగ్రహాన్ని విలువైన ఆభరణాలతో అలంకరిస్తారు. రాత్రి ఆభరణాలతో అలంకరించి దాదాపు అరగంట తర్వాత శ్రీకృష్ణుడికి నైవేద్యంగా పెడతారు. అయితే ఈ కార్యక్రమాలు అన్నీ భక్తులు దర్శించలేరు. రాత్రి 12 గంటలకు కన్నయ్య కు స్వాగతం పలుకుతారు. దాదాపు 2 గంటల తర్వాత రాత్రి 2 గంటలకు ఆలయాన్ని మూసివేస్తారు. అనంతరం ఉదయం 7 గంటలకు మంగళ హారతితో శ్రీకృష్ణుని పూజలు ప్రారంభమవుతాయి.

## బిజెపి నాయకునిపై దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

ఎస్పీని కోరిన ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 నినాదం న్యూస్:**



బిజెపి నాయకునిపై దాడి చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి అని ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ఎస్పీని కోరారు. మంగళవారం నాడు కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడిన పూడూరు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాఘవేందర్ ముదిరాజ్‌ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఆగస్టు 16న తెల్లవారుజాము 3 గంటల ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు కడ్మూర్ ఆనందం, అతని అనుచరులతో కలిసి ప్రభుత్వ భూముల కబ్జాలకు అడ్డుపడుతున్నడు అనే ఆలోచనతో రాఘవేందర్ ముదిరాజ్‌పై తన రివాల్వర్‌తో బెదిరించి దాడికి పాల్పడడం జరిగింది. ఈ విషయము తెలిసిన వెంటనే కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడడం జరిగింది. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ ముదిరాజ్‌ను పరామర్శించిన అనంతరం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోకపోతే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి, ఉప్పరి రమేష్, మిట్ట పరమేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ మనక్ గోడపత్రిక ఆవిష్కరణ



**మెదక్, ఆగస్టు 20 నినాదం న్యూస్**

ప్రతి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల నుండి ఐదు నామినేషన్లను ఆన్లైన్లో సెప్టెంబర్ 15వ తేదీ లోపు అప్లోడ్ చేయాలని ఆ దిశగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డితో కలిసి ఇన్స్పైర్ మనక్ గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అర్హత గల అన్ని పాఠశాలల నుండి విద్యార్థుల నామినేషన్లను అప్లోడ్ చేసి జిల్లా నుండి ఎక్కువమంది ఎంపిక అయ్యేటట్లు కృషి చేయాలన్నారు. దరఖాస్తు చేసుకునే విధానం... పాఠశాల స్థాయిలో ఐడియా కాంపిటీషన్ నిర్వహించి ఉత్తమమైన ఐదు ఆలోచనలను ఎంపిక చేసి ప్రతి పాఠశాల నుండి ఐదు నామినేషన్లను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. విద్యార్థి పూర్తి వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఆధార్ నెంబర్ , విద్యార్థి ఫోటో ప్రాజెక్టు రైట్ అప్‌ను అప్లోడ్ చేయాలన్నారు. తదుపరి నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ శాస్త్రవేత్తలు వీటిని పరిశీలించి అర్హత కలిగిన ప్రాజెక్టులకు 10000/-(పది వేల రూపాయలు) సంబంధిత విద్యార్థి బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారని చెప్పారు. వీటిని ఉపయోగించి ప్రాజెక్టు రూపొందించి జిల్లా స్థాయి ప్రదర్శనలో పాల్గొనాలని అన్నారు.

## ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేయాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్



**కాప్రా ఆగష్టు 20, నినాదం న్యూస్,**

ప్రజల ఆరోగ్య రక్షణ ముఖ్యమని శ్వాసకోశ చర్మ సంబంధ వ్యాధులకు కారణం అవుతున్న ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కాప్రా మండల తహసిల్దార్ సుచరితతో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదర్శనగర్ డంపింగ్ యార్డును సందర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా రామ్కి సంస్థ ఆధ్వర్యంలో ఆదర్శనగర్ లో కొనసాగుతున్న డంపింగ్ యార్డును ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ 20 కాలనీల కుటుంబాలు చేస్తున్న ఆందోళనకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను రోగాల బారిన పడేలా రామ్ ఖీ సంస్థ ప్రతిరోజు ఇష్టానుసారంగా ఆదర్శనగర్‌లో లారీలకొద్దీ చెత్తను దంపు చేయడం క్షమించరాని విషయం అన్నారు. ఆదర్శనగర్ డంపింగ్ యార్డ్‌కు చెత్తను తీసుకురావడం తక్షణమే నిలిపివేయాలని రామ్కి ప్రతినిధులను హెచ్చరించారు. చెత్త లారీలను నిలుపుదల చేయకపోతే ప్రజలతో మమేకమై ఆందోళనను ముమ్మరం చేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు జమ్మిగడ్డ ఆదర్శనగర్ చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్, ప్రతినిధులు ఎంపల్లి పద్మా రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్, బిఎ నవీన్ గౌడ్, రామకృష్ణ, పద్మాచారి, నరేందర్ రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఏ రహీం, కొండూరి మురళి పంతులు, గగన్ కుమార్, బద్రుద్దీన్, సమ్మిరెడ్డి, శ్రీనివాస శర్మ, సందీప్, షేర్ మణెమ్మ, శోభారాణి, కల్పన, సుజాత, యాదగిరి, సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి, నవీన్, గంప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్ పేట్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

పారిజాత నర్సింహారెడ్డి

**మహేశ్వరం, ఆగస్టు 20 (నినాదం న్యూస్)**

బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్ది తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శంగా నిలవాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 24వ డివిజన్ ఆర్‌విఆర్ కాలనీలో హెచ్‌ఎండిఏ నిదులతో నిర్మించిన పార్క్ ను సందర్శించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అనంతరం కాలనీ వాసులతో సరదాగా కాసేపు పార్క్ లో వాకింగ్ చేసి కాలని వాసులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.రఘు, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు ఏనుగు రాంరెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ లు వినీల్ గౌడ్, సాయిరాం, సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్ష సూచనతో అధికారులు అప్రమత్తం

## వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 నినాదం న్యూస్:**

రానున్న ఐదు రోజులు భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలోని మేథావులు, సీనియర్ సిటిజన్స్ తో కన్సల్టేషన్ వర్క్ షాప్ నిర్వహించి రెవెన్యూ యాక్ట్ పై అభిప్రాయాలు సేకరించాలని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ఎల్‌ఆర్‌ఎస్, ధరణి దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని జిల్లాల కలెక్టర్లతో భారీ, అతి భారీ వర్షాలు, ధరణిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) సుదీర్, (రెవెన్యూ) లింగ్యా నాయక్ , సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రానున్న ఐదు రోజుల్లో అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున కలెక్టర్లు, జిల్లా అధికారులందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు, పాఠశాలల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేయబోయే రెవెన్యూ యాక్ట్ పై రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో 23 (లేదా) 24వ తేదీలలో జిల్లా స్థాయిలో మేథావులు, సీనియర్ సిటిజన్స్, సీనియర్ అధికారులతో కన్సల్టేషన్ వర్క్ షాప్ ను నిర్వహించి, వారి అభిప్రాయాలను సేకరించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌ఆర్‌ఎస్, ధరణి దరఖాస్తులు అధిక శాతం పెండింగ్లో ఉన్నాయని, వాటిని పరిశీలించి అర్హత గల దరఖాస్తులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఆమోదించాలన్నారు. ప్రత్యేక బృందాలను నియమించి రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సంబంధిత సిబ్బంది ద్వారా ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిశీలించి, సరైన వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రెవెన్యూ, ఎల్‌ఆర్‌ఎస్ లకు సంబంధించి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని మంత్రి కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమావేశం నిర్వహించి, దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఐదు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగమంతా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎల్‌ఆర్‌ఎస్ పై ఆర్‌ఐలు, ఎంపీఓలకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని, ఈ నెల 23వ తేదిన మేథావులు, తహసీల్దార్ లు, ఆర్డీఓలు, సీనియర్ అధికారులతో రెవెన్యూ యాక్ట్ పై కన్సల్టేషన్ వర్క్ షాప్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ధరణి దరఖాస్తుల్లో వివిధ మాడ్యూల్స్ (డేటా కరెక్షన్స్, సక్సెషన్, మ్యుటేషన్, టీఎం 33) లలో పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్సో వికారాబాద్, తాండూర్ ఆర్డీఓలు వాసు చంద్ర, శ్రీనివాష్ ఎలక్ట్రిసిటీ ఎస్‌ఇ సంజీవ రెడ్డి, ఇరిగేషన్ ఇఇ సుందర్, మాధవి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మా మనవి ఆలకించండి మహాప్రభో

**- కొత్తూరు నుండి దేవనూరు వరకు తారు రోడ్డు వేయాలి**
**- కాడ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన ప్రజాసంఘాల నాయకులు**



**కొడంగల్ ఆగస్టు 20 నినాదం న్యూస్:**

కొత్తూరు నుంచి దేవనూరు వరకు ఉన్న మట్టి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు పడిందని, రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నమామని వెంటనే పరిష్కారం చేయాలని మంగళవారం కొడంగల్ పట్టణంలోని కడ అధికారి కార్యాలయంలో ప్రజాసంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి నియోజకవర్గ పరిధిలోని తమ గ్రామంలో ఉన్న ఈ దుర్భర స్థితిని గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, అనంతరం రవాణా శాఖ మంత్రిగా ఉన్న పట్నం మహేందర్ రెడ్డిని, అనంతరం మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలను కలిసి అనేక సార్లు వినతిపత్రం అందజేశామనీ, ఆసమయంలో వారు తాత్కాలిక ఉపశమనం కొరకు మట్టి కొట్టించి చేతులు దులుపుకొన్నారు కానీ తారు రోడ్డు నిర్మించలేదనీ, ఇరవై ఏళ్లుగా ఈధోరణి కొనసాగుతుందనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే తారురోడ్డు వేయించాలని లేఖలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ హక్కులు పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, డివిఎంసి మెంబర్ దస్తప్ప, కెవిఎన్ పిఎసిఎస్ నాయకులు కె.లక్ష్మయ్య, మాజీ ఎంపిటీసి డాక్య నాయక్, మాజీ ఉపసర్పంచ్‌లు మోహన్ నాయక్,రాంచంద్రయ్య పాల్గొన్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించండి


జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 నినాదం న్యూస్:**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్, దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేందుకు టీం మెంబర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎల్‌ఆర్‌ఎస్ దరకాస్తుల వెరిఫికేషన్ పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహనా కల్పిస్తునట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారము కాన్ఫరెన్సు హాలు నందు మున్సిపల్ కమిషనర్లు, ఆర్‌ఐలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల వెరిఫికేషన్ టీం మెంబర్లు యాప్ ద్వారా ఏవిదంగా వెరిఫికేషన్ చేయాలనే విదానాన్ని పిపిటి ద్వార అవగాహనా కల్పించారు. వెరిఫికేషన్ మెంబర్లు రేపటి నుండి ఎల్‌ఆర్‌ఎస్ దరకాస్తుల వెరిఫికేషన్ ప్రారంభించాలని ఆదేశించారు. వెరిఫై చేసిన రిపోర్ట్ ను యాప్ లో అప్లోడ్ చేయాలనీ ఆదేశించారు. అనతరైజేడ్‌గా చేసిన లే అవుట్స్‌లోని ప్లాట్లలో రేగులరైసేషన్ చేసేందుకు మున్సిపాలిటి, రెవెన్యూ, ఇర్రిగేషన శాఖల సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) సుదీర్,లింగ్యా నాయక్, మున్సిపల్ కమీషనర్లు జాకీర్ అహమ్మద్, విక్రం సింహ రెడ్డి, బలరాం నాయక్, మాధవి, ఆర్‌ఐలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఆయన కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు తీసుకొచ్చేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారని, వయోజన ఓటు హక్కును 21 ఏండ్ల నుండి 18 ఎండ్లకి తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందని పేర్కొన్నారు. టెలికాం, కంప్యూటరైజేషన్ రంగాలలో రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని, సాంకేతిక రంగ అభివృద్ధికి పాటుపడ్డారని కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగానే ఉన్నదని, ఆ మహనీయుని ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, నిజాంపేట్ కార్పొరేటర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు లాయక్, పండరి, బేకు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దమ్మని శ్రవణ్ కుమార్, బుచ్చిరెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఓరుగంటి కృష్ణా గౌడ్, జయరాం, కూన రఘు గౌడ్, రషీద్ బేగ్, రషీద్, మోతె శ్రీనివాస్ యాదవ్, కృష్ణ యాదవ్, వెంకట్, బాలప్ప, రమేష్ మంజుల్కర్, యాము, ప్రభాకర్ రెడ్డి, మధు, వి. అరుణ్, నేమూరి రమేష్ గౌడ్, గొట్టి రమణ, విజయ్ గుప్తా, అజయ్, సుశాంత్ గౌడ్, ఖాజా భాయ్, లాల్ మహ్మద్, షాకీర్, రామకృష్ణ రెడ్డి, రాజిరెడ్డి, తౌసీఫ్, జహంగీర్, చోటు, పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కాకుంటే రణం

మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 నినాదం న్యూస్:**

ఇచ్చినహామీ ప్రకారం రుణమాఫీ కాకుంటే రణం తప్పదని మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి హెచ్చరించారు. సకలజనుల సంక్షేమ కెసిఆర్ పాలనను కాదని కాకి కూతల కాంగ్రెస్ గారడీ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారని, అమలు కాని హామీలతో రైతులను తెలంగాణ ప్రజానికాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం హరిగోసలు పెడుతుందని, వికారాబాద్ మండలం మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎస్ పురుషోత్తం రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు వికారాబాద్ వ్యవసాయ కేంద్రం వద్ద రుణమాఫీ కానీ రైతులు అవస్థలు పడుతూ వారి గోడును వినిపించారు. పేరుకు మాత్రమే రుణమాఫీ అంకెల గారడీలో చూపిస్తున్నారని ఏ ఒక్క గ్రామంలో కూడా సంపూర్ణంగా రైతులకు రుణమాఫీ కాలేదని అమలు కానీ హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదన్నారు.

**రైతులను మోసం చేస్తే చివరకు తెల్ల బట్టలోళ్ళే మిగులుతారు**
**- రైతు కనకా రెడ్డి**



గ్రామాల్లో 30% మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని మిగతా 60 నుండి 70 శాతం మందికి రుణమాఫీ కాలేదు. చేతకానిది ప్రభుత్వం రైతు రుణమాఫీ హామీ ఎందుకు ఇచ్చింది. రైతులను మోసం చేసి ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే చివరకు రేవంత్ రెడ్డి వెంబడి ఉండేది తెల్లచొక్కాల నాయకులు మాత్రమే. అందరికీ రుణమాఫీ చేసేంతవరకు పోరాటం చేస్తాం.

**పంట పొలాల్లో ఉండే రైతులను రోడ్ల మీదకి లాగారు**
**- రాళ్ల చిట్టెంపల్లి రైతు శ్రీనివాసరెడ్డి.**



పంట పొలాల్లో మా పని మేము చేసుకుంటూ చేతినిండా పని ఉండే ఈ సమయంలో అటు రైతుబంధు డబ్బులు రాక, చేసిన రుణమాఫీ సక్రమంగా చేయకుండా కొంతమంది రైతులకు మాత్రమే చేసి, రైతులను రోడ్లపైకి లాగారు. పైగా రైతు సహాయ కేంద్రాల వద్ద రుణమాఫీ కానీ రైతులు మళ్లీ దరఖాస్తు ఫారం లు నింపి ఇవ్వాలని చెప్పడం సరికాదు. మా బ్యాంక్ అకౌంట్, ఆధార్ తదితర పత్రాల్లో తప్పుడు వివరాలు ఉంటే లోన్ ఎలా వచ్చిందని, గత ప్రభుత్వం రైతుబంధు ఏ విధంగా వేసింది. రాష్ట్రంలో రైతు ఆగ్రహం ఉగ్రరూపం దాల్చి రణరంగంగా మారకముందే పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (నినాదం న్యూస్)**

ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మంజూరు చేయించిన 95.30 లక్షల రూపాయల విలువ గల 235 'సీఎం సహాయ నిధి' చెక్కులను చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ పార్టీ ముఖ్య నేతలతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట పెన్నిధిగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుస శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, సిద్దిక్, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, నాయకులు గుబ్బాల లక్ష్మీనారాయణ, బోయిని మహేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : ఉప్పల వెంకటేష్




**మహేశ్వరం, ఆగస్టు 20 ( నినాదం న్యూస్)**

ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని తలకొండపల్లి జడ్పిటిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం జంగారెడ్డి పల్లి గ్రామం పరిధిలోని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో హైదరాబాద్ కామినేని ఆసుపత్రి నేతృత్వంలో వైద్య సిబ్బంది ఆరోగ్య శిబిరాన్ని చేపట్టారు. ఉచిత వైద్య సేవలు సౌజన్యతో గ్రామాలలో ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల డాక్టర్ అఖిల్, తలకొండపల్లి ఎంపీసీ నిర్మల శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో వైద్యాధికారులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు, శిబిరంల 196 మంది స్థానిక ప్రజలు కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించి తదితర, వైద్య జలుబు దగ్గు గొంతు నొప్పి వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన రోగాలకు బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వర్షాకాలం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, సీజన్ వ్యాధుల గ్రామలలో వ్యాపిస్తున్నాయని, ఆరికట్టేందుకు ఉప్పల చారిట బుల్ ట్రస్ట్ ద్వారా చైర్మన్ డ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆదేశాల మేరకు పిలుపుమేరకు సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకుం టున్నామని అందులో భాగంగానే వలస ప్రజలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముం దుకు రావాలని కోరారు. ఈ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, మోహన్ రెడ్డి, మధు, మహేష్, చంద్రమౌళి, వంశి, శివ, పొట్టి మైసయ్య, మల్లయ్య, పెంటయ్య, లక్ష్మయ్య, నరసింహ, పెద్దలు నాయకులు యువకులు వైద్య సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి విభాగం కన్వీనర్‌గా మేదరి రామలింగం



**కాప్రా ఆగష్టు 20: నినాదం న్యూస్,**

ఓబీసీల అభివృద్ధికి కృషి చేస్తా నని కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని నూతనంగా నియామకమైన రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి విభాగం కన్వీనర్ మేదరి రామలింగం అన్నారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విబాగం కన్వీనర్‌గా మేధరి రామలింగంకి నియమాక పత్రం రాష్ట్ర ఓబీసీ విభాగం అద్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతమ్, మేడ్చల్ జిల్లా యస్సీ విబాగం అద్యక్షులు పత్తి కుమార్ లు పాల్గొన్నారు,ఈ సందర్భంగా రామలింగం మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన నగరిగారి ప్రీతమ్ నాయకులుపత్తి కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులందరికి కృతజ్ఞతలు తెలిపారు.



## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలి

**- అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 నినాదం న్యూస్:**
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరును నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ సర్వే చేయాలని బూతు లెవల్ అధికారులను ఆదేశించారు. మంగళవారము జిల్లా కలెక్టరేట్ సమావేశము హాలు నుండి డిఎల్ఏంటిలు, ఏఎల్ఏంటిలకు ఏర్పాటు చేసిన ట్రైనింగ్ కార్యక్రమంలో మాట్లాడుతూ జనవరి 1, 2025 ప్రామాణికంగా ఓటర్ జాబితా సవరణ 2025 కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేయాలని తెలిపారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 28 వరకు ప్రీ రివిజన్ నిర్వహించి అక్టోబర్ 29న ముసాయదా ఓటరు జాబితా విడుదల చేయాలని, నవంబర్ 28, 2024 వరకు సదరు జాబితాపై ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించాలని అన్నారు. ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18, 2024 వరకు బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటికి తిరుగుతూ ఓటరు ధృవీకరణ చేపట్టాలని, ఓటరు జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలను తొలగించి ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలని, జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు 100 శాతం వెరిఫికేషన్, పోలింగ్ స్టేషన్ మార్పు అవసరం ఉంటే చేయాలని అన్నారు. అక్టోబర్ 19 నుంచి అక్టోబర్ 28 వరకు జనవరి ఒకటి 2025 ప్రామాణికంగా 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ముసాయిదా జాబితాన్ని రూపొందించాలని అన్నారు. మరణించిన ఓటర్ల వివరాలను, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఓటర్ జాబితా నుంచి ఫారం 7 ద్వారా తొలగించాలని అన్నారు. అలాగే ఫారం 6, 6ఏ, 6 బి గురించి వివరించారు. ఓటర్ జాబితాలో ఉన్న మల్టీ ఎంట్రీలను తొలగించాలని, అదేవిధంగా ఓటర్ కార్డు పై ఉన్న పొరపాట్లు పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా స్తా యి, అసెంబ్లీ స్తాయి, మాస్టర్ ట్రైనర్స్, ఎనికల విబాగము సుపరింతెన్దేంట్ నేమత్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిగిలిన రైతులకు వెంటనే రుణమాపీ చేయాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప**



**కొడంగల్, ఆగస్టు 20, నినాదం న్యూస్**
రైతు రుణమాపీ కానీ రైతులకు వెంటనే రుణమాపి చేయాలని, ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించాలని ప్రజాసంఘల ఆధ్వర్యంలో మంగళవారం కొడంగల్ పట్టణంలో విలేరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స. చంద్రయ్య లు ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులందరికి రుణమాపీ చేస్తామని హామీ ఇచ్చారనీ,ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేయకుండా మూడు దాపాలుగా రుణ మాపి ప్రకటించిన ఇప్పటి వరకు అనేకమంది రైతులు రుణ మాపి కోసం బ్యాంకు చుట్టు అటు వ్యవసాయ అధికారుల చుట్టు తిరిగి,తిరిగి అలిసి పోతున్నారనీ వాపోయారు. ఇప్పటికి లక్షలోపు రుణమాపి కానీ రైతులు, 2లక్షల లోపు రుణమాపి కానీ రైతులు అనేక మంది ఉన్నారని, ఇలాంటి రైతులకు భరోసా కల్పించేవిదంగా చర్యలు చెప్పట్టాలని ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. అదే విదంగా ప్రజపాలన పేరుతో జనవరి 5న ఒక్కరోజు మాత్రమే ప్రతి గ్రామంలో దరఖాస్తులు తీసుకోవడం జరిగిందనీ,. బతుకుదేరుపు కోసం ముంబయి, సోలాపూర్ వంటి ప్రాంతాలకు వలసలు వెల్లిన వారు ఈ ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకోకపోవడం మూలంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజలలందరికి ప్రభుత్వం ఫలాలు అందాలంటే వెంటనే రైతులందరికి రుణమాపి జరిగే విదంగా చర్యలు చెప్పటాలని, ప్రజాపాలన దరఖాస్తు చేసుకొని వారికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించాలి డిమాండ్ చేశారు. లేనిచో రైతులందరిని ఐక్యపరచి ఆందోళన, పోరాటాలు నిర్వహించడం జరుగుతుంది అని ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ బిసి, మైనార్టీ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు కే. చంద్రప్ప, డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు. దస్తప్ప, మోహన్, లక్ష్మణ్, చందు, బాలరాజ్ తదితరులు ఉన్నారు.

## ఐటీ విప్లవానికి నాంది మాజీ ప్రధాని రాజీవ్

**- కారేపల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**
**- కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిన కాంగ్రెస్ నాయకులు**

**కారేపల్లి, ఆగస్టు 21 (నినాదం న్యూస్):**
భారత్ లో ఐటీ విప్లవానికి స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ నాంది పలికారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, మండల కాంగ్రెస్ నేతలు అన్నారు. భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కారేపల్లి బస్టాండ్ సెంటర్ లోని రాహుల్ గాంధీ విగ్రహం వద్ద సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, కారేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ పోలగాని శ్రీనివాస్ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల కోసం సేవలందించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని దేశ ప్రజల గుండెల్లో నిత్యం సంజీవుడేనని వారి పేర్కొన్నారు. భారతదేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు,సెల్ ఫోన్లు, టెలికాం,ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత అని,దేశం కోసం ప్రాణన్ని త్యాగం చేసిన నాయకుడని తెలిపారు.ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. ఆర్థిక, సాంకేతిక రంగాలు పటిష్టంగా మారిందని, స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు కూడ రాజీవ్ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, పగడాల మంజుల, మల్లెల నాగేశ్వరరావు, అడ్డగోడ ఐలయ్య, పెద్దబోయిన ఉమా శంకర్, బానోత్ హీరలాల్ నాయక్, సురేందర్ మనియార్,ఎండి యాకూబ్, దేవలా నాయక్, గోపాల్ నాయక్, వీర ప్రతాప్ (టోనీ), ధరావత్ వినోద్ నాయక్, గద్దంమీద వెంకటేశ్వర్లు, బోడ సెట్రం, భధ్రు నాయక్, గమిడి నరసింహారావు, మాదారం మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్, హనీఫ్, షేర్, తాజుద్దీన్, శంషుద్దీన్, గౌస్ పాషా, జానీ, తొగర శ్రీను, బాబు, చందర్, హేమ్లా, రాములు, రవి, సంగు నాగయ్య పాల్గొన్నారు.



# ఆగిన మంచినీటి సరఫరా పునరుద్ధరణ

**- 'మణుగూరులో మంచినీటి తీవ్రత'కు పరిష్కారం**
**- నినాదం కథనానికి స్పందించిన ఎమ్మెల్యే**
**- పత్రికను అభినందించిన ప్రజలు**



భగత్ సింగ్ నగర్‌లో వాటర్ ట్యాంక్‌కి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే



మోటార్ బైకులు పై నీటి ఎద్దడి ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

**మణుగూరు ఆగస్టు 20( నినాదం న్యూస్) :**
మణుగూరులో మంచినీటి ఎద్దడి తీవ్రత అనే నినాదం వార్తకు విశేష స్పందన వచ్చింది ప్రజలు కూడా ముక్తకంఠంతో నినాద పత్రికను అభినందించారు. నిన్నటి ప్రచురణలో మణుగూరులో తీవ్ర నీటి ఎద్దడి అనే నినాదం వార్తతో స్థానిక ఎమ్మెల్యే కు విశేష స్పందన వచ్చింది. దీంతో అధికారులు సంబంధిత శాఖ హుటాహుటిన ఎమ్మెల్యే ఏమిటి పరుగో పరుగు అని పాత మణుగూరు తరలి వెళ్లారు. పాత మణుగూరులో శివలింగాపురం బాపన గూడెం సుందరయ్య నగర్ భగత్ సింగ్ నగర్ శేషగిరి నగర్ తదితర ప్రాంతాల్లో మంచినీటి సరఫరా నిలిచిపోయి వారం రోజులు అవుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులను కలిసిన కమిషనర్ ని కలిసిన ఫలితం రాకపోవడంతో సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. నినాదంపత్రికలో వచ్చిన వార్తతో స్పందించిన అధికార యంత్రాంగం అంతా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లతో సంబంధిత ప్రాంతాలకు తరలి వెళ్లి మంగళవారం యుద్ధ ప్రాతిపదికపై నిలిచిపోయిన వాటర్ సరఫరాను పునరుద్ధించి మిషన్ భగీరథ పైపులు ద్వారా త్రాగునీటిని ఎద్దడిని పునరుద్ధించారు. భగత్ సింగ్ నగరంలో రెండు కోట్ల రూపాయలతో నూతన ట్యాంకు నిర్మాణానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. శివలింగాపురం బాపనకుంట మధ్యలో ఉన్న మూడు ట్యాంకులకు మిషన్ భగీరథ పైపులు ద్వారా నీటిని బదలాయించి త్రాగునీటి సమస్య లేకుండా నీటిని అన్ని ప్రాంతాలకు సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో ఎమ్మెల్యే స్పందన పై మణుగూరులో విశేష స్పందన వచ్చింది. మున్సిపల్ శాఖ అధికారులు కమిషనర్ నిర్వహణతో పది రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో ఎమ్మెల్యే హుటా హుటేనా తరలి వెళ్లి నీటి సమస్యతో బాధపడుతున్న ప్రాంతాల్లో మోటార్ బైక్ తో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అప్పటికప్పుడు వాళ్ళ సమస్యలను పరిష్కరించారు. అలాగే మున్సిపల్ శాఖ నిర్లక్ష్యంతో మణుగూరు మున్సిపల్ ఏరియా పరిధిలో అన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు రహదారుల మీద చెత్త చెదారం పేర్కొని పోవడంతో ఈగలు దోమలతో బాధపడుతున్న ప్రజలు విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకుని పోవడంతో అన్ని ప్రాంతాల్లో పర్యటించి మున్సిపల్ శాఖ కమిషనర్ వారి సిబ్బంది పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులను పూర్తి చేశారు. దీంతో మణుగూరు ప్రాంతంలో ఉండే ప్రజల్లో ఆనందంతో ఎగిరి గంతులు వేస్తు ఎమ్మెల్యే స్పందన పై ప్రజల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని యుద్ధ ప్రాతిపదికపై పనులు పూర్తి చేసే బాధ్యత నాది అని ప్రజలకు హామీ ఇచ్చారు. కల్లబొల్లి మాటలు చెప్పే వారి మాటలు నమ్మొద్దని ఆ మాటల్లో నిజం లేదని ప్రజలే అటువంటి నాయకులకు బుద్ధి చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమస్య ఉండి అధికారులు నిర్లక్ష్యం వహిస్తే అటువంటి అధికారుల పట్ల కఠిన చర్యలు తీసుకునేందుకు కూడా వెనకాడ బోమని ఆయన ఈ సందర్భంగా ప్రజలకి తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ఏ డిపార్ట్మెంట్ అధికారులైన వెంటనే స్పందించకపోతే విషయాన్ని తమ దృష్టికి తీసుకొని రావాలని యుద్ధ ప్రాతిపదికపై సమస్యలు పరిష్కరిస్తానని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఘనంగా యువ నేత వీరన్న పుట్టినరోజు

**- గిరిజన ముద్దుబిడ్డ వీరన్న కు ఘనంగా జన్మదిన వేడుకలు**
**- జన్మదినం సందర్భంగా పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ**
**- వీరన్న జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సందడి చేసిన యువకులు**







**కారేపల్లి, ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల పరిధిలోని భీక్య తండకు చెందిన యువ నాయకుడు అజ్మీర వీరన్న జన్మదిన వేడుకలను మంగళవారం యువకులు, అభిమానులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బంజారా జాతి ముద్దుబిడ్డ, యువ నాయకుడు వీరన్న జన్మదిన సందర్భంగా యువకులు, అభిమానులు ఉసిరికాయలపల్లి గ్రామంలోని శ్రీ కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి శాలువాతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి సందడి చేశారు. అజ్మీర వీరన్న జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. మండలంలో జర్నలిస్టుగా రాజకీయ నేతగా సమాజసేవ వ్యక్తిగా పేరుపొందిన వీరన్న ను మాజీ, తాజా ప్రజాప్రతినిధులు, అధికారులు, పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన వీరన్న**
యువ నాయకుడు అజ్మీర వీరన్న జన్మదినం సందర్భంగా పోలంపల్లి గ్రామంలోని పేద కుటుంబానికి బియ్యం, కూరగాయలతో పాటు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వీరన్న అభిమానులు, యువకులు పలువురు పాల్గొన్నారు.

## దోషులను కఠినంగా శిక్షించాలి

**- వైద్య విద్యార్థిపై జరిగిన పాశువిక దాడిని ఖండిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన**



**మణుగూరు ఆగస్టు 20(నినాదం న్యూస్) :**
ఇటీవల పశ్చిమబెంగాల్ రాష్ట్రం కలకత్తా పట్టణంలో వైద్య విద్యార్థిపై జరిగిన పాశువిక దాడిని నిరసిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి పట్టణ కార్యదర్శి జంగం మోహన్ రావు దుగ్గిరాల సుధాకర్ ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలో ప్రధాన వీధుల్లో నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రాల్లో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన సంఘటన మరల పశ్చిమబెంగాల్లో జరిగిన సంఘటన దేశంలో మహిళల భద్రత లేదని విషయాన్ని తెలియజేస్తుందని వారన్నారు. దేశంలో మహిళలు భద్రత కోసం ఎన్ని చట్టాలు తెచ్చినా నేరాలు సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతుంది తప్ప దానిని అదుపు చేసే పరిస్థితి కనపడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఆ రాష్ట్ర సీఎం మహిళ హోమ్ మినిస్టర్ మహిళ 12 మంది ఎంపీలు మహిళలు ఉండగా బెంగాల్ రాష్ట్రంలో మహిళా డాక్టర్ పై పాసవిక దాడి హత్య చేయడం చాలా ఘోరాతి ఘోరంగామైన పరిస్థితి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కలకత్తాలో సంఘటన జరిగి పది రోజులు గడిచిపోతున్న ఈ కుట్ర వెనుక ఉన్న నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకుండా విచారణ పేరుతో జాప్యం ఏంటని వాళ్ళు ప్రశ్నించారు. ఈ సంఘటన వెనక కుట్ర దారులను అందరినీ అరెస్టు చేసి చట్టప్రకారం వాళ్లందర్నీ ఉరితీయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు కొత్తపెల్లి సీతారాములు తోట రమేష్ జిల్లా రైతు సంఘం నాయకులు మంగి వీరయ్య సమ్మక్క ప్రమీల వాయం లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తుల స్క్రూటిని

- భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా
- పక్కడ్బందీగాఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటిని
- నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై జిల్లాస్థాయిలో వర్క్ షాప్ నిర్వహణ
- ఎల్ .ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి , ఆర్ఓఆర్ చట్టంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. సిఎస్ శాంతి కుమారి




**మెదక్ ప్రతినిధి ఆగస్టు 20( నినాదం న్యూస్)**
పెండింగ్ ధరణి దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలని, రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, నీటి వనరుల నిర్వహణ సమర్థవంతంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఎల్.ఆర్.ఎస్, భారీ వర్షాలు, ధరణి, ఆర్.ఓ.ఆర్. చట్టం పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తో కలిసి ఈ విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్.కు సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్‌లు ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. సిబ్బంది కొరత ఉన్నచోట అవసరమైతే తాత్కాలిక ప్రాతిపదికన అదనపు సిబ్బందిని నియమించుకొని పనులు పూర్తిచేయాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్య షిప్ టించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్‌లో నమోదు చేసేలా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ల వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3 నెలలో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడవద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రుటిని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించాలని మంత్రి సూచించారు. ధరణి పోర్టల్ లో పెండింగ్ ఉన్న దరఖాస్తుల స్క్రుటిని పూర్తి చేసి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు సదరు కారణాలు తెలియజేయాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లు ప్రతిపాదించిందని, దీని పై జిల్లా లలో ఆగస్టు 23, 24వ తేదీలలో వర్క్ షాప్ నిర్వహించి, ముసాయిదా బిల్లులో చేయాల్సిన మార్పులు, మెరుగైన సూచనలు ఏవైనా ఉంటే ఫీడ్ బ్యాక్ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి అందజేయాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, మున్సిపల్ కమిషనర్, జానకిరామ్ సాగర్, తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ కాజా మొహినిద్దీన్, పి ఆర్ నరసింహులు, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత కలెక్టరేట్ ధరణి సెక్షన్స్ సూపరిండెంట్ , కలెక్టరేట్ ఏవో యూనస్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాకు న్యాయం చెయ్యండి..



**కారేపల్లి, ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
తనకు చెందిన పట్టా భూమిలో పంట సాగు చేయకుండా అడ్డుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతు కొండెబోయిన రాంమ్మూర్తి ఆవేధన వ్యక్తం చేశారు. అందుకు సంబంధించిన వినతిపత్రాన్ని మంగళవారం మండల తహసీల్దార్‌కు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాధిత రైతు రాంమ్మూర్తి విలేకరులతో మాట్లాడుతూ.. మండల పరిధిలోని గాదెపాడు గ్రామ సమీపంలో ఎర్రబోడు చెరువుకింద తన పేరిట నాలుగు ఎకరాల సాగు భూమి ఉందన్నారు. ఎన్నో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న తమ భూమిలో పంట వేయకుండా గాదెపాడుకు చెందిన ముగ్గురు రైతులు అడ్డుకుంటున్నారని వాపోయాడు. నాస్వంత వ్యవసాయభూమిలో ఉన్న కాల్వ మట్టిని త్రవ్వించి పొలంలోకి వెళ్లకుండా దారిని మూసివేపించారన్నారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ ను తెలుపగా పంటచేనువద్దకు వచ్చి విచారించినట్లు పేర్కొన్నారు. పంట సాగుకు అడ్డుపడుతున్న ముగ్గురు వ్యక్తులపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నాడు.

## బాలుడికి పాము కాటు

**ఆళ్లపల్లి ఆగస్టు 20 నినాదం న్యూస్**



మండల పరిధిలోని బోడాయికుంట గ్రామానికి చెందిన పాయం సుశాంత్ మంగళవారం పాముకాటు గురయ్యాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పొలం పనులకు వెళ్ళినప్పుడు పాముకాటు వేసింది. స్థానికులు గమనించి హుటా హుటిన పిహెచ్సి కేంద్రం కు తీసుకొచ్చి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108లో కొత్తగూడెం తరలించారు.

## రాష్ట్రస్థాయి మహిళల ఫుట్బాల్ రన్నర్‌గా మెదక్ జిల్లా జట్టు



**మెదక్ ప్రతినిధి ఆగస్ట్20( నినాదం న్యూస్)**
రాష్ట్రస్థాయి మహిళల ఫుట్బాల్ రన్నర్‌గా మెదక్ జిల్లా జట్టు నిలిచిన్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టును జిల్లా తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుండి 20వ తేదీ వరకు నిజాంబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి మహిళల ఫుట్బాల్ ఛాంపియన్షిప్‌లో రన్నరపుగా నిలిచిన ఉమ్మడి మెదక్ జిల్లా జట్టును జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తన చాంబర్లో క్రీడాకారులను, వీరితోపాటు జాతీయస్థాయిలో జూనియర్ ఫుట్బాల్ విభాగంలో బంగారు పథకం సాధించిన అంకిత్ ను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యం కల్పిస్తుంది అన్నారు. మెదక్‌లోని ఇందిరాగాంధీ స్టేడియం మరమ్మత్తులను ఇప్పటికే పూర్తి చేసి ఫుట్బాల్ క్రీడా మైదానాన్ని క్రీడాకారులకు అందుబాటులో తీసుకొచ్చామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయస్థాయిలో రాణించాలన్నారు. ఈ మధ్యనే క్రీడాకారుల అభ్యర్థుల మేరకు ఫుట్బాల్ మైదానం లెవలింగ్ చేయిస్తున్నట్లు వివరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న నగేష్ సంయుక్త కార్యదర్శి, శిక్షకులు ప్రకాష్, భాగ్యమ్మ, వినయ్ , బాణి మరియు ఫుట్బాల్ అకాడమీ సభ్యులందరినీ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.



## బిఆర్ఎస్ మండల నూతన కమిటీ నియామకం



**కోదాడ,ఆగస్టు 20(నినాదం న్యూస్):**
బిఆర్ఎస్ పార్టీ అనంతగిరి మండల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఎన్నుకున్నట్లుగా ఆ పార్టీ మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులుగా ఎండి అఫ్జల్ , మట్టపల్లి పుల్లయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా గుగులోతు శ్రీనివాస్ కోశాధికారి పోల్లూరు వేణు రెడ్డి ,ప్రచార కార్యదర్శి ఎస్ డి సైదా ,సహాయ కార్యదర్శి ధరావత రామకృష్ణ ,కార్యవర్గ సభ్యులుగా పోరెళ్ల సత్యనారాయణ ,భానోత్ ప్రసాద్, రామనేని పూర్ణచంద్రరావు, గరిడేపల్లి సైదులు ,బెల్లంకొండ ఏడుకొండలు, గౌరవ సలహాదారులుగా ఐతనబోయిన వెంకటేశ్వర్లు, కల్వకుంట్ల బిక్షమయ్య ,పందిరి వీరయ్య ,కరిశా మోజస్ ,చిత్తలూరి సుధాకర్ ను ఎన్నుకున్నారు.

## ప్రజల ఆరోగ్యమే కోసమే శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**- వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి**



**హుజూర్ నగర్, ఆగస్టు 20(నినాదం న్యూస్):**
హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజల ఆరోగ్యమే ముఖ్యంగా శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించడం జరుగుతుందని హుజూర్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. మంగళవారం వివిధ వార్డులల్లో జరుగుతున్న శానిటేషన్ పనులని కమిషనర్ యాకూబ్ పాషా తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకి స్ప్రే చేపిస్తూ, నిలువ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేపించి ఫాగింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు వారి ఇంటి చుట్టుపక్కల నీటి నిలువ లేకుండా చేసుకొని పరిశుభ్రత పాటించే విధంగా సహకరించాలని ప్రజలను కోరడం జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరి ఇన్స్పెక్టర్ అశోక్, సీనియర్ అసిస్టెంట్ లు రంగారావు,వార్డ్ ఆఫీసర్ నాగి రెడ్డి, ఆర్పి మంజుల, ఆశ వర్కర్ సబిత సిబ్బంది పాల్గొన్నారు.

## క్షేత్ర పాలకునికి ప్రత్యేక పూజలు



**హుజూర్ నగర్, ఆగస్టు 20(నినాదం న్యూస్ ):**
హుజూర్ నగర్ మండలం లోని బూరుగడ్డ గ్రామం లో వేంచేసి భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ కొంగుబంగారంగా నిలుస్తున్న శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం శ్రీ అభయాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమాలు చేశారు. అలాగే స్వామివారికి అభిషేక పూజ కార్యక్రమాన్ని రూ.1216 లు చెల్లించి పూజా కార్యక్రమాన్ని నరసింహ ధర్మపత్ని పద్మా దంపతులు, మంగళగిరి శ్రీకాంతాచార్యులు దంపతులు, ప్రజాపతి మనోహర్ దంపతులు, దేవరశెట్టి శ్రీధర్ దంపతులు, భాస బ్రహ్మం దంపతులు చేశారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, ప్రదీప్ శర్మ, శ్రీనివాసరావు, లక్ష్మీదేవి, అపర్ణ, ఆలయ సిబ్బంది గుమ్మేత గోవింద్ రెడ్డి, యరగాని కిరణ్ గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు.

## చెట్లను నరికి వేయడం దుర్మార్గం



**చింతపల్లి ,ఆగస్టు 20 (నినాదం న్యూస్) :**
జీవకోటికి ప్రాణవాయువు నిచ్చే చెట్లను నరికి వేయడం చాలా దుర్మార్గమైన చర్య అని ఏ పీ డి. బాలకృష్ణ అన్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో చెట్లను నరికివేసిన పల్లె ప్రకృతి వనాన్ని మంగళవారం ఆయన ఎంపీడీవో సుజాత తో కలిసిపరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో వివరాలను సేకరించడానికి ప్రయత్నించారు. కానీ గ్రామస్తులు ఎవరు తమకేమీ తెలియదని చెప్పడం జరిగింది. చెట్లు నరికివేత పై పోలీస్ శాఖకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆయన వెంట ఎంపి ఓ. ప్రవీణ్ శ్రీధర్, ఏపిఓ .శౌరి రెడ్డి, ఈసీ సుమేర్, టి.ఏ. ఫకీర ఎఫ్.ఏ. వెంకటయ్య పాల్గొన్నారు.

## హుజుర్ నగర్ నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

**హుజూర్ నగర్, ఆగస్టు 20(నినాదం న్యూస్ ):**
హుజూర్ నగర్ నియోజకవర్గం స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం స్థానిక క్యాంపు హై స్కూల్ లో హుజూర్ నగర్ మండల విద్యాధికారి సైదా నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో ఎస్ జి ఎఫ్ గేమ్స్ 14,17సంవత్సరాల బాల బాలికల ఆటల మండల స్థాయి పోటీలను ఆగస్టు 31లోపు, నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు సెప్టెంబర్ 15లోపు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మఠంపల్లి ఎమ్ ఈ ఓ ఛత్రు నాయక్,
హై స్కూల్ హెచ్ ఎమ్ బిరెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ దేవిశెట్టి రవి, వ్యాయమ విద్యా,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

### -రూ. 12.15 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 నినాదం న్యూస్ :** భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి వారిని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకుని.. ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం రూ.12.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి పనులకు మంత్రి జూపల్లి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భక్తుల పాలిట కొంగు బంగారమై విరాజి ల్లుతున్న కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు భక్తుల సౌకర్యాలను మెరు గుపరుస్తామని అన్నారు. పర్యాటక శాఖ ఆద్వర్యంలో భక్తుల కోసం వసతి సదుపాయాలు కల్పిస్తామని, దీనికి సంబంధంచిన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని పాండవుల గుట్టను రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల. మంత్రి దనసరి అనసూయ సీతక్క, పార్లమెంటు సభ్యులు డా కడియం, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వర్ధన్న పేట శాసనసభ్యులు నాగరాజుతో కలిసి పరిశీలించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎన్నో పర్యాటక ప్రాంతాలు, పురాతన కట్టడాలు, దేవాలయాలు, జలాశయాలు, అడవులు అధికంగా ఉన్న జిల్లా అని తెలిపారు. పాండవుల గుట్టకు ఎంతో ప్రాశస్త్యం ఉందని పాండవులు ఇక్కడ వనవాసం చేసిన ఆనవాళ్లు ఉన్నట్లు తెలిపారు. వేల సంవత్సరాలు చరిత్ర కలిగిన ఈ గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం వల్ల ఈ ప్రాంత యువతకు, ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. గొప్ప చారిత్రక ప్రదేశమని, ఈ గుట్టలో ఆనాటి కాలపు యొక్క పెయింటింగ్స్ ఇప్పటికి చెక్కుచెదరలేదని ఆయన తెలిపారు. పాండవుల గుట్ట రాష్ట్ర, దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షించే విధంగా తయారు చేస్తామని అన్నారు. అన్ని వయస్సుల వారు సందర్శిస్తుంటారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. రోప్ వే, ట్రెక్కింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల మంత్రులు ద్వారా రహదారి కనెక్టివిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పర్యాటకలు రావడానికి రహదారులు చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. పర్యాటకులు ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేందుకు చాలా చక్కటి ప్రదేశమని తెలిపారు. పర్యాటకులు ఇక్కడ బస చేసేందుకు ఆహారం సౌకర్యాలు కల్పనకు పర్యాటక శాఖ ద్వారా క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. శాశ్వత తాత్కాలిక వసతులు ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సిబ్బంది ఈ ప్రాంతంలో పర్యటించి అన్ని అంచనాలను తయారు చేయాలని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా నిధులు మంజూరుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. టూరిజం అభివృద్ధి కేంద్రంగా ఈ ప్రాంతం నిలవాలని ఆయన సూచించారు. పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించినప్పుడే పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయగలమని, మొదటి ప్రాధాన్యతగా పాండవుల గుట్టను చేపడతామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. అంతకు ముందు పాండవుల గుట్టలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పర్యాటక సంస్థ చైర్మన్ రమేష్ రెడ్డి, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, పర్యాటక శాఖ ఎండి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అటవీ అధికారి వసంత భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, ఎంపీ కడియం కావ్య, పర్యాటక శాఖ అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### రిషి పాఠశాల ఎల్లంబజార్‌లో

# వరంగల్ షీ టీం వారి అవగాహన

**-షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్**
**-బి సూర్యనారాయణ**



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్):** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ బి సూర్యనారాయణ అన్నారు.రిషి పాఠశాల ఎల్లంబార్ లో దాదాపు 150 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళలపై అత్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి పిర్యాదు చేయాలని, తెలియని నంబర్ల నుండి మహిళలకు ఎవరి నుండైన ఫోను కాల్ నుండి ఇబ్బందులుకు గురైనప్పుడు, ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని,మా షీ టీమ్ మొబైల్ నంబర్లు సి పి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ ఐ వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి, నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు.విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు తో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం రాజు, కరెస్పాండంట్ ఎం రేవతి, టీచర్స్ శ్రీజ, తేజస్వి, ఎస్ నాగేశ్వర్ రావు, ఎం తేజ, ఎం రాజేష్, రాజ్ వీర్, మొజాం, ఇంద్ర, షీ టీమ్ నుండి హెడ్ కానిస్టేబుల్ జె మహేందర్, కే వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలను సాధించాలి

**అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్**



**కోదాడ,ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం, యువతకు ఎన్నో మార్గదర్శకాలను దిశానిర్దేశం చేశాడని పార్టీ కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని సాంకేతిక పరిజ్ఞానాన్ని యువతకు పరిచయం చేసింది రాజీవ్ గాంధీ అని రాజీవ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బాపూజీ రెడ్డి, మండల సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిలకమూడి శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా అనంతగిరి మాజీ సర్పంచ్ వెన్నెపల్లి వెంకటేశ్వర్లు, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, ఖానాపురం మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు మొగలాయకోట మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి మొగలాయి కోట గ్రామ శాఖ సింగిరెడ్డి కిరణ్ రెడ్డి గొండ్రియాల గ్రామ శాఖ గొట్టేముక్కల బాబురావు బొజ్జగూడెం తండా గ్రామ శాఖ ధరావత్ సైదులు గొండ్రియాల ఉమామహేశ్వర దేవాలయ చైర్మన్ ఏటుకూరి రమేష్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు సీనియర్ నాయకులు పాకనాటి రాఘవరెడ్డి మండల కార్యదర్శి గద్దె రామారావు, ఖానాపురం మాజీ సర్పంచ్ గింజపల్లి రఘు సీనియర్ కాంగ్రెస్ నాయకులు హనుమంతు వెంకటేశ్వర్లు కత్రం జ్ఞానేంద్ర రెడ్డి , భూక్య నారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు...

## వెంకటస్వామి పార్థవ దేహనికి నివాళులు అర్పించిన బిఎన్ఆర్కెఎస్ నాయకులు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
హన్మకొండ జిల్లా మండలం ఐనవోలు, గ్రామం కొండ పర్తి నివాసైన కేశబోయిన వెంకటస్వామి (47) గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధపడుతూ మంగళ వారం ఉదయం మరణించారు.తాపీ సుతారి (భవన నిర్మాణ రంగాల కార్మికుడు) ఈయనకు ఇద్దరు కుమారులు బార్య ఉన్నారు,ఈ విషయం కొండపర్తి గ్రామ అధ్యక్షుడు భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం తెలియ పర్చగా బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర కార్యదర్శి, హనుమకొండ జిల్లా ఇంఛార్జి పంకెర్ల కుమారస్వామి యాదవ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మూలవీర నర్సింహులు, జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల బిక్షపతి, గ్రామ అధ్యక్షుడు నీరటి కుమారస్వామి హాజరై పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షుడు నీరటి అనిల్ కుమార్, కోశాధికారి దుబాసి రాజు, గ్రామ మాజీ అధ్యక్షుడు సంగినేని సారయ్య, ఇండ్ల రవి, గొడుగు రాజు,మునిగాల సాయిలు, సంగినేని వెంకటస్వామి, ముప్పిడి సాంబయ్య, నాయిని చేరాలు వల్లెపు సమ్మయ్య, వల్లెపు గణపతి,ఎం ఆర్ పి ఎస్ బొక్కల నారాయణ, వర్ధన్నపేట నియొజకవర్గ ఇంచార్జీ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సుమన్, గ్రామ మాజీ సర్పంచ్ శీను గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు



**డోర్నకల్ /మరిపెడ ఆగష్టు 20(నినాదం న్యూస్):**
మహబూబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంలోని ఉగ్గంపల్లి స్వగృహంలో డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసిన పలువురు మరిపెడ మండల బి ఆర్ ఎస్ నేతలు.మంగళవారం డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డీ ఎస్ రెడ్యానాయక్ పుట్టిన రోజును వారి స్వగృహం ఉగ్గంపెల్లిలో బి ఆర్ ఎస్ ముఖ్య నేతల మధ్య ఘనంగా జరుపుకున్నారు.వారి స్వగృహంలో కేకు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా రెడ్యానాయక్ మాట్లాడుతూ మాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు.నాలుగు దశాబ్దాలుగా డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు నామీద నమ్మకంతో నియోజకవర్గ అభివృద్ధి భాధ్యతలు అప్పచెప్పినారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్లానని,డోర్నకల్ నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు,ప్రతి తండాకు రోడ్లు వేయించి,ప్రతి గ్రామంలో మురుగు కాల్వలు కట్టిచ్చి అభివృద్ధికి చిరునామాగా డోర్నకల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపానని అన్నారు.నా ప్రజలు ఇంత అభివృద్ధి చేసినా మార్పు కోరుకున్నారు వారి తీర్పును శిరసా వహిస్తానని అన్నారు.పరిపాలనలో ప్రజలు మార్పులు కోరుకోవడం సహజమేనని,మళ్ళీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని, రాష్ట్రంలో మాజీ సిఎం కెసి ఆర్ పరిపాలన చెరిగి పోనిదని,రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత సిఎం కేసి ఆర్ కే దక్కుతుందని ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కొన్ని తరాల వరకు చెరగని ముద్రగా నిలిచిపోతాయని అన్నారు.గత కాలంలో వ్యవసాయం దండగా అన్న రోజుల నుండి వ్యవసాయం పండుగ అనే పరిస్థితికి తీసుకొచ్చి కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసినారని,మునుపెన్నడూ లేని విధంగా ఎవరు అమలు చేయని పథకాలు అమలు చేశారని అన్నారు.

## రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి జూపల్లి



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంగళవారం వరంగల్ పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషిచేశారని కొనియాడారు. ప్రస్తుతం దేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతిక కు రాజీవ్ గాంధీ ఆద్యుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ (వెస్ట్) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, గ్రేటర్ వరంగల్ మాజి మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**-గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
ఎల్ ఆర్ ఎస్ (ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్) అవకాశాన్ని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి కోరారు.మంగళవారం ప్రధాన కార్యాలయం లో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 26 ఆగస్టు 2020 తేదీలోగా రిజిస్టరై ఎల్ ఆర్ ఎస్ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారికే ఈ పథకం వర్తిస్తుందని, కట్ ఆఫ్ డేట్ 26 ఆగస్టు 2020 తర్వాత జరిగే అనధికార లేఅవుట్ లకు, ప్లాట్ లకు ఎలాంటి నిర్మాణ అనుమతులు జారీ చేయబడవని అన్నారు.ఇట్టి విషయాన్ని నగర వాసులు గమనించాలని మేయర్ అన్నారు. 26.8.2020 కంటే ముందు రిజిస్ట్రేషన్ చేసుకొని ఎల్ ఆర్ ఎస్ ఆన్లైన్లో దరకాస్తూ చేసుకొన్న డాకుమెంట్స్ రఖాస్తుల స్క్రుటిని ప్రక్రియ జరుగుతున్నదని, అసంపూర్తిగా దరకాస్తూ చేసుకొన్నవారు సంబంధిత ధ్రువ పత్రాలు, లింక్ డాకుమెంట్స్ పూర్తి స్థాయిలో సమర్పించుటకు అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు.గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో 85 వేలకు పైగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి,క్షేత్ర స్థాయిలో పరిశీలనకు 12 బృందాలను బృందానికి ముగ్గురు చొప్పున నియమించడం జరిగిందని తెలిపారు.ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ ద్వారా ప్రభుత్వ భూములు నష్టం కలిగి వద్దని అదేవిధంగా నీటి వనరులు, కాలువలు, చెరువుల ఆక్రమణలకు జరగకుండా చూడాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల స్కూటీని కట్టుదిట్టంగా సకాలంలో పూర్తి చేయాలని అన్నారు.అనుమానాల నివృత్తి కోసం బల్దియా ప్రధాన కార్యాలయం లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిపి రవీంద్ర రేడేకర్, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్, లీగల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎసిపి శ్రీనివాస్ రెడ్డి, ఖాలీలుద్దీన్, ఇంచార్జి ఏసీపీ లు ఈర్షద్, రజిత, టి పి ఎస్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్లను సన్మానించిన టెస్కాబ్ చైర్మెన్ మార్నేని రవీందర్ రావు

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటోగ్రఫీ పోటీలలో ఉమ్మడి వరంగల్ కు చెందిన వివిధ దినపత్రికల్లో పనిచేస్తున్న ఫోటో జర్నలిస్టులు అయిన గోకరపు శ్యాం కుమార్,వీరగొని హరీష్,కుడుతాల రమేష్,చేతి శ్రీనివాస్,మెరుగు ప్రతాప్ లకు అవార్డులు వచ్చిన సందర్భంగా వారిని మెమెంటో తో అందజేసి శాలువాతో సత్కరించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు. మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ సముద్రాల మధు,పాక్స్ చైర్మన్లు మనోజ్ గౌడ్,కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం తెలంగాణ
21 ఆగస్టు 2024
www.ninadam.co.in

# ధరణి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

• కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్) :** రానున్న అయిదు రోజులు జిల్లాలో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, ధరణి, ఎల్.ఆర్.ఎస్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యి కలెక్టర్లకు సూచనలు చేశారు.రానున్న అయిదు రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఎక్కడా ప్రాణ ఆస్థి నష్టాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. ఎల్.ఆర్.ఎస్.లో చేసుకున్న దరఖాస్తులు, ధరణి పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం





జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.మున్సిపాలిటీలు పంచాయతీ రాజ్, విద్యుత్ అధికారులు సమన్వయంతో పని చేసి వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రతిరోజు మురుగు కాలువలు శుభ్రం చేయడం, రోడ్ల పైన ఉన్న గుంతలను పూడ్పించడం, శిధిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి అందులో నివసిస్తున్న వారికి నోటీసులు ఇచ్చి సురక్షిత ప్రాంతానికి తరలించాలని సూచించారు. పాత వంగిన విద్యుత్ స్తంభాలు ఉంటే మార్చాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ లు వాటికి ఉన్న సెల్లార్ ను వాహనాల పార్కింగ్ కు మాత్రమే ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎవరైనా సెల్లార్ ను ఇతర అవసరాలకు ఉపయోగిస్తుంటే భారీగా జరిమానాలు విధించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్.ఆర్.ఎస్ లో దరఖాస్తు చేసుకున్న వాటిని రెగ్యులరైజ్ చేసే విధంగా యాప్ ను డౌన్లోడ్ చేసుకొని క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, డి.పి. ఒ ను ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, దోమల నివారణకు చర్యలతో పాటు జ్వరం వస్తున్న అనుమానిత వ్యక్తుల నుండి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేయించాలన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి కేసులు ఎక్కడ నమోదైన ప్రబల కుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ధరణి పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని శక్షేషన్, మ్యూటేషన్ వంటివి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, జడ్పి సి. ఈ ఓ యాదయ్య, విద్యుత్ శాఖ ఎస్. ఈ రాజశేఖరం, డి. ఈ శ్రీనివాస్, డి.పి ఓ రమణ మూర్తి, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, కొత్తకొత్త మున్సిపల్ కమిషనర్ సూర్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రీజియన్‌లోనే దేవరకొండ డిపో ప్రథమ స్థానం

-డిపో మేనేజర్, రమేష్ బాబు




**చింతపల్లి ,ఆగస్టు 20 (నినాదం న్యూస్) :** రాఖీ పండుగ సందర్భంగా ఆక్యుపెన్సి రేషియోను పెంచడంలో దేవరకొండ డిపో ఉమ్మడి నల్లగొండ జిల్లా రీజియన్ లోనే ప్రథమ స్థానంలో నిలిచిందని డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు ఆనందం వ్యక్తం చేశారు.దేవరకొండ డిపోలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకొని అత్యధిక ఆక్యుపెన్సి రేషియో ను పెంచడంలో రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానంలో, రీజియన్ లో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. రాఖీ పౌర్ణమి రోజున 143.74 శాతం ఆక్యుపెన్సీ రేషియో(ఓ.ఆర్)తో రూ.46.78 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆయన తెలిపారు. 51,095 కిలోమీటర్లు బస్సులు నడిపి 68,457 మంది ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు క్షేమంగా చేర్చినట్లు తెలిపారు. ఉమ్మడి నల్గొండ రీజియన్ పరిధిలో 1వ స్థానం, రాష్ట్రస్థాయిలో 5వ స్థానం రావడం సంతోషకరంగా, గర్వంగా ఉందని ఆయన అన్నారు. డిపోలోని ఉద్యోగులు, కార్మికులు సమిష్టి కృషితో కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిపో ఉద్యోగులు, కార్మికులను ఆయన అభినందించారు.ఇక ముందు కూడా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ, మంచి ఫలితాలు రాబడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో డిపోను నిలపాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. డిపో ఆదాయాన్ని పెంచడానికి సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, దిశానిర్దేశం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి డిపో ఉద్యోగులు, కార్మికులకు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల ఉద్యోగులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## మడేల్లయ్య స్వామి బోనాల జాతరకు వచ్చే భక్తులకు మౌలిక సౌకర్యాలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 40 వ డివిజన్ కరీమాబాదులో రజకుల ఆరాధ్య దైవమైన శ్రీ మడెల్లయ్య స్వామి బోనాల జాతరకు విచ్చేయు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో దేవాలయం వద్ద మౌలిక సదుపాయాలు కల్పించుటకు తగు చొరవ చూపిస్తానని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఉర్సు చెరువు వద్ద గల మడేల్లయ్య స్వామి గుడి ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగి పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారంతో నిండి ఉందని, ఆవరణ అంతయు ఎగురు దిగుడుగా ఉందని అట్టి ప్రాంతాన్ని సమాంతరంగా చేయించాలని, రజక సంఘం ఆధ్వర్యంలో 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవికి వినతిపత్రం ఇవ్వగా అధికారుల దృష్టికి తీసుకొచ్చి కార్పొరేషన్ ద్వారా పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రాముల బాబు, రాముల మల్లేశం, రాముల అయ్యప్ప, రాముల ధ్రువకుమార్, రాముల సాంబమూర్తి, రాముల రాజు, రాముల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్):** మాజీ ప్రధాని, కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షులు రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మంగళవారం ఆగస్టు 20న రాజీవ్ గాంధీ జయంతి (సద్భావన దివస్) సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను మంత్రి స్మరించుకున్నారు. ఐటి, టెలి కమ్యూనికేషన్స్, విద్య, వాణిజ్యం, రక్షణ తదితర రంగాల లో ఆయన తెచ్చిన సంస్కరణలు దేశ ప్రగతిని పరుగులు పెట్టించాయని మంత్రి అన్నారు. నేడు ఐటి రంగంలో మన దేశం ప్రపంచంలోనే ఓ అగ్రగామి దేశంగా వెలుగొందడానికి, ప్రపంచవ్యాప్తంగా మన దేశ ఐటి నిపుణులకు గొప్ప అవకాశాలు లభించడానికి రాజీవ్ గాంధీ ఏర్పరిచిన భూమిక ముఖ్య పాత్ర పోషిస్తున్నదని అన్నారు. అందుకే దేశం ఆయనను సమాచార విప్లవ పితామహునిగా కీర్తిస్తుందని మంత్రి సురేఖ తెలిపారు. జాతి నిర్మాణంలో యువతకు ప్రాధాన్యత కల్పించేందుగాను ఓటు హక్కు కనిష్ఠ వయోపరిమితిని 21 సం.ల నుండి 18 తగ్గించడం, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ల అమలు వంటివి రాజీవ్ గాంధీ విజన్ ను చాటుతాయని మంత్రి పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తూ, వారికి నివాళి అర్పిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## జాతీయ జెండా పార్టీ జెండాలే శ్రీరామరక్ష



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లాలోని పానగల్ మండల పరిధిలోని వెంగళాయపల్లి గ్రామ శివారులో రైతులు తమ పొలాల దగ్గర నారుమళ్ళ రక్షణ కోసం చుట్టూ జాతీయ జెండా పార్టీ జెండాలను పాతుకున్నారు అడవి పందుల బాధ కోసం జెండాలు పాతినట్లు అవే శ్రీరామరక్షగా ఉన్నట్లు తెలిపారు చివరకు జాతీయ జెండాను జెండా రోజు ఎగరవేయాల్సినది పోయి ఎక్కడపడితే అక్కడ జాతీయ జెండాలను పాతడం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు నిత్యం వనపర్తి నుండి కొల్లాపూర్ వెళ్లే దారిలో ప్రయాణికులు బాట సార్లు చూసి ముక్కున వేలు వేసుకుంటున్నారు ఇదేమి విచిత్రం అని పలువురు పేర్కొంటున్నారు

## తెలంగాణ ఆయిల్ ఫెడ్‌పై కొన్ని పత్రికలలో తప్పుడు రాతలు


ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు ను రాజు ను చేసేందుకు పలు రైతు అభివృద్ధి, ప్రోత్సాహకాలతో ముందుకు పోతుంటే కొన్ని ప్రతి ఘాతక శక్తులు అడ్డు పాడుతూ అడ్డ గోలు రాతలు రాపిస్తూ రైతాంగమును అయోమయం కు గురి చేస్తున్నారని, ఇటువంటి తప్పుడు కథనాలను ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఖండిస్తున్నామని ఒక ప్రకటన లో తెలిపారు.హైదరాబాద్ లోని తన ఛాంబర్ లో మంగళవారం చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఆయిల్ ఫెడ్ పై వచ్చిన కథనాలపై స్పందించారు.గత ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న 14 ఆయిల్ పామ్ సాగు కంపినిల తో సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఛాంబర్ లో ఆయిల్ చైర్మన్ తో కలిసి సోమవారం సమీక్ష జరిపామని చైర్మన్ పేర్కొన్నారు.ఆ కంపెనీల పని తీరు పై సమీక్ష లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 2024 -25 సంవత్సరానికి కి లక్ష ఎకరాల పామాయిల్ సాగు టార్గెట్ ఉండగా ఇప్పటి వరకు 12,448 ఎకరాలు మాత్రమే సాగు లోకి తీసుకొచ్చారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారని, 3 నెలలో ఫ్యాక్టరీ లను నిర్మాణం ప్రారంభించాలని ఆదేశించారని చైర్మన్ పేర్కొన్నారు.అందులో భాగంగానే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి, గద్వాల్,నాగర్ కర్నూలు ప్రాంతాల్లో ఆయిల్ పాం సాగు కొన్ని ప్రయివేటు కంపెనీలు కాంట్రాక్టు తీసుకున్నాయని, అందువల్ల రైతులను నుండి సేకరించిన కొత్తగా వచ్చిన ఆయిల్ పాం సాగేలా రవాణా ఖర్చులు సంబంధిత ప్రయివేటు కంపినిలు భరిస్తున్నాయని, దీనికి ఆయిల్ ఫెడ్ ఎటువంటి సంబంధం లేదన్నారు. ప్రయివేటు కంపెనీలు వెనక్కి పోయిన రాష్ట్రంలో 8 సెంటర్లలో ఆయిల్ ఫామ్ ప్రాసెసింగ్ మిల్ లను నిర్మాణం చేయడానికి ఆయిల్ ఫెడ్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.కాంట్రాక్టు ల విషయం కూడా ఆయిల్ ఫెడ్ కు సంబంధము లేదన్నారు.నిబంధనలకు లోబడే ప్రొక్యూర్ మెంట్ ఆన్ లైన్ సిస్టం లోనే కాంట్రాక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

• తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు యం.ఏ. ఖదర్ పాష



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లాలో ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కి, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తూ, వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్న పాఠశాల విద్య శాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖల జిల్లా అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన వనపర్తి పట్టణంలో మంగళవారం రోజు విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష మాట్లాడుతూ, ప్రభుత్వం రెండవ శనివారం కూడా సెలవుదినం కొన్ని పాఠశాలలు సెలవులు ఇవ్వకుండా ఈ సందర్భంగా విద్యాసంస్థలకి సైతం సెలవు ప్రకటించాలని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేసిన, జిల్లాలోని కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు సెలవు దినాన్ని ప్రకటించకుండా, తరగతులు నిర్వహిస్తూ, విద్యార్థులను, బోధన, బోధనేతర సిబ్బందిని మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులకు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రైవేటు విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ, ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ, సెలవు దినాల్లో సైతం ఇష్టారాజ్యంగా తరగతులు నిర్వహించడాన్ని జన సమితి పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థలు సెలవు దినాల్లో సైతం తరగతులు నిర్వహిస్తున్నప్పటికీ సదరు ప్రైవేటు కళాశాల యజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు. జిల్లాలో పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు స్పందించి, సెలవు దినాల్లో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాల, కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## సమాచార విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

-మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులుకవ్వంపల్లి సత్యనారాయణ



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం న్యూస్ ):** రాజీవ్ గాంధీ ఆలోచన విధానంతోనే పంచాయతీరాజ్ వ్యవస్థ రూపకల్పన, నగరంలో రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం.హరీష్ రావు, కేటీఆర్ కు ఇంగిత జ్ఞానం లేదు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్ళాలి బిఆర్ఎస్, బిజెపి నేతల విమర్శలను తిప్పి కొట్టాలి.ఏఐసీసీ ఆదేశాల మేరకు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో రాజీవ్ గాంధీ 80వ జయంతి కార్యక్రమం..నిర్వహించారు. ఘనంగా నివాళులర్పించిన పార్టీ శ్రేణులు నేడు మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతిని పురస్కరించుకుని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు, చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి నాయకులు కార్యకర్తల సమక్షంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ నాటినుండి నేటి తరానికి ఆదర్శప్రాయులని విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి అనుకోని కారణాలవల్ల రాజకీయాలలోకి ప్రవేశించి ఈ దేశ ప్రధానిగా ఎన్నో సేవలు అందించారని ప్రధానంగా ఈ దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ టెలి కమ్యూనికేషన్ రంగాల స్థాపన కోసం ఎన్నో సంస్కరణలు ప్రవేశ పెట్టడం జరిగిందని, నేను మెడిసిన్ చదువుకునే రోజుల్లోనే వారిని రోల్ మోడల్ గా తీసుకొని నా గదిలో వారి చిత్రపటాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, వారి స్ఫూర్తితో అటు వైద్య వృత్తిలో ఇటు రాజకీయ రంగంలో రాణించడం జరిగిందని, 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించడంతోపాటు మహిళా రిజర్వేషన్ల కోసం కృషి చేసిన రాజీవ్ గాంధీ సేవలను భవిష్యత్ తరాల వారికి తెలియజేయవలసిన అవసరం ప్రతి పౌరునిపై, ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తపై ఉందని పిలుపునిచ్చారు, వారు జీవించి ఉంటే నేటికి భారత దేశం విద్య ఆధునిక రంగాలలో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉండేదని కొనియాడినారు. %శజ%ఈ కార్యక్రమంలో నాయకులు మడుపు మోహన్, మల్లికార్జున రాజేందర్, ఎండి తాజ్, శ్రావణ్ నాయక్, గడ్డం విలాస్ రెడ్డి, బొబ్బిలి విక్టర్, ఎస్ఏ మోసిన్ , ఆహమ్మద్ అలీ, ములకల ప్రవీణ్ ,కర్ర రాజశేఖర్, అంతగిరి వినయ్, గోపు మల్లారెడ్డి, ఎం కేశవరెడ్డి, నిహాల్ అహ్మద్, బాకారప్ శివయ్య, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, ముస్తాక్ అహ్మద్, కలవల రామచందర్ ,మెతుకు కాంతయ్య, రాచర్ల పద్మ, సలీముద్దీన్ ,మంద మహేష్, వెన్నం రజిత రెడ్డి, మూల జైపాల్, గంగుల దిలీప్, చింతల కిషన్ ,స్వప్న శ్రీ ,హసీనా , హాజీ, సిరికొండ శివప్రసాద్ ,పోతారం సురేందర్, నెల్లి నరేష్, కుంభాల రాజకుమార్, చింతల కిషన్ , పర్వతం మల్లేశం, పోరండ్ల రమేష్, ఆమెర్, మంత్రి రవి, తదితరులు పాల్గొన్నారు.

## పారమిత స్కూల్‌లో ఏక్ పేడ్ మాకే నామ్ అనే పేరుతో హరితహారం



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం న్యూస్ ):** పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఏక్ పేడ్ మా కే నామ్ తల్లి పేరుతో,ఒక చెట్టు పేరుతో ప్రత్యేకమైన హరితహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపుతో స్ఫూర్తి పొంది తమ తల్లుల సేవలను గుర్తిస్తూ వారి ప్రేమకు గుర్తుగా మొక్కలు నాటేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.హనుమంత రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు ప్రారంభించి తన తల్లి పేరిట మొదటి మొక్కను నాటి విద్యార్థులకు, పాఠశాల సిబ్బంది మొత్తానికి ఆదర్శంగా నిలిచారు. తదనంతరం, డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులందరూ తమ తల్లులపై ఉన్న ప్రేమ మరియు గౌరవానికి చిహ్నంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమం ఇంతటి తోనే ఆగకుండా పాఠశాల విద్యార్థులందరూ తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటేలా ప్రోత్సహిస్తున్నారు. ఈ సమిష్టి కృషి మాతృత్వం పట్ల లోతైన కృతజ్ఞతా భావాన్ని గౌరవాన్ని పెంపొందిస్తూ పచ్చటి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వియుయం. ప్రసాద్, రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ జయంతి వేడుకలు



**మల్యాల ,ఆగస్టు 20 (నినాదం న్యూస్) :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మంగళవారం స్థానిక బ్లాక్ చౌరస్తా వద్ద జరిగిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను వక్తలు స్మరించుకున్నారు. అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్యాల మండల శాఖ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, ఇమామ్ , ఎడిపల్లి మల్లయ్య, దిండు ప్రవీణ్ యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల సతీష్, శనిగారపు తిరుపతి, భోగరాజు, అఖిలేష్, కటకం వినయ్ పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ నివారణకు అదనంగా ట్రాన్స్ఫార్మర్లు



**మల్యాల ,ఆగస్టు 20 (నినాదం న్యూస్) :** మల్యాల మండల కేంద్రంలో గత కొంతకాలంగా ఉన్న లో వోల్టేజ్ సమస్య నివారణకు అదనంగా ఆరు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడానికి విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు విద్యుత్ శాఖ ఏడిఈ బాల లింగం,ఏఈ దయానంద్ లు మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ అల్లూరి రాజేశ్వర్ రెడ్డి తో కలిసి ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. ఈ 6 ట్రాన్స్ఫార్మర్లతోపాటు మరిన్ని ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తే మల్యాల లో కొంతకాలంగా ఉన్న లో వోల్టేజ్ సమస్య పూర్తిస్థాయిలో తీరిపోతుందని ప్రజలు అంటున్నారు.

## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం న్యూస్ ):** నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాజీవ్ చౌక్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి నగర కాంగ్రెస్ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్ పూల మాలలు వేసి రాజీవ్ గాంధీ ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రి గా యువతకు పద్దెనిమిది సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడమే కాకుండా సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిన ఘనత రాహుల్ గాంధీ ది అన్నారు.ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్, జీడి రమేష్, ఎండి చాంద్ మేకల నరసయ్య సుంకర గణపతి షహన్షా, ఎండి షబానా హనీఫ్, ములకల కవిత యోనా, ఇమ్రాన్ మసూన్ ఖాన్, సుదర్శన్, సలీముద్దీన్, భారీ, జాఫర్ పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వ వైద్య శిబిరాలకు విశేష స్పందన

**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం న్యూస్):** ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ప్రతి గ్రామంలో ప్రభుత్వ డాక్టర్లు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తనుగుల గ్రామములో డాక్టర్ కార్తీక్, సైదాబాద్ గ్రామములో డాక్టర్ చందన మోతుకులగూడెం లోని 11వ వార్డ్ లో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య శిబిరములు నిర్వహించడం జరిగింది. తనుగుల గ్రామములో 72 మంది గ్రామస్తులకి, సైదాబాద్ గ్రామములో 109 మంది కి మరియు మోతుకూలగూడెంలోని 11 వ వార్డ్ లోని 69 మంది గ్రామస్తులకి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగినది.

## ఘనంగా రాజీవ్ జయంతి వేడుకలు



**మల్యాల ,ఆగస్టు 18 (నినాదం న్యూస్):**
భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. మంగళవారం స్థానిక బ్లాక్ చౌరస్తా వద్ద జరిగిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకలలో దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను వక్తలు స్మరించుకున్నారు. అనంతరం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్యాల మండల శాఖ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, ఇమామ్ , ఎడిపల్లి మల్లయ్య, దిండు ప్రవీణ్ యువజన కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల సతీష్, శనిగారపు తిరుపతి, భోగరాజు, అఖిలేష్, కటకం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న సేవలో మహిళా కమిషన్ చైర్మన్



**మల్యాల, ఆగస్టు 18(నినాదం న్యూస్) :**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద దంపతులు మంగళ వారం పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం కొండగట్టుకు చేరుకున్న శారద దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి శేష వస్త్రాన్ని , శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందించి వారిని అర్చక స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహిళ కమిషన్ చైర్మన్ వెంట కాంగ్రెస్ పార్టీ మల్యాల మండల శాఖ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, ముత్యాల రామలింగారెడ్డి, దారం అది రెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గ నియామకం



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం న్యూస్):**
మానకొండూర్ నియోజకవర్గంలోని మూడు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు నూతనంగా నియమాకమైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు, పాలకవర్గ సభ్యులకు మానకొండూర్ ప్రజా భవన్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ నియామక ఉత్తర్వులు అందించి పాలకవర్గ సభ్యులకు శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, మానకొండూర్ నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నేడు మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్ పదవులు ఇవ్వడం జరిగింది.ఇప్పుడు చైర్మన్ గా డైరెక్టర్ గా ఎన్నికయిన ప్రతి ఒక్కరు రైతు కుటుంబం నుండి వచ్చినవారే వారికి రైతుల సమస్యలు పూర్తిగా తెలిసిన వారు కాబట్టి నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు.మానకొండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా లలితాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ మర్రి ఓదెలు ,వైస్ చైర్మన్ గా రామిడి తిరుమల్ రెడ్డి గారు బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ గా పులి కృష్ణ , వైస్ చైర్మన్ గా చిలివేరు శ్రీనివాస్ రెడ్డి గారు ఇల్లంతకుంట మార్కెట్ చైర్మన్ గా ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గా ఎనగందుల ప్రసాద్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ టీచర్స్ రీ క్వెస్ట్ ముగింపు వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం న్యూస్ ):**
ఉపాధ్యాయులు సమాజాభివృద్ధికి మార్గదర్శకులని ఉత్తమ భవిష్యత్తుకు పునాదులు వేస్తారని లయన్ డావి.నరేందర్ రెడ్డి కార్యక్రమ సమన్వయకర్త లయన్ డా కెప్టన్ బి.మధుసూదన్ రెడ్డి ఇతర భాద్యులతో కలిసి నేడు ఉదయం స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ ప్రాంగణంలో వేడుకగా నిర్వహించినటువంటి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ టీచర్స్ రీ-క్వెస్ట్ ముగింపు కార్యక్రమం సందర్భంగా నిర్వహించినటువంటి ప్రశంసా పత్రాల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు రెండు రోజుల వర్క్షాప్లో చాలా విషయాలను నేర్చుకున్నారని సవాళ్ళను ఏవిధంగా ఎదురుకోవాలో తెల్సుకోవడమే కాకుండా విషయాలను సృజనాత్మకంగా భోదించడం, యవ్వనదశలో ఎదురవుతున్న సమస్యలు ఏవిధంగా పరిష్కరించాలో తెలుసుకున్నారని చెప్పారు. ప్రత్యేకంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలను ఎంపిక చేసినందుకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారికి దన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను అల్ఫోర్స్ విద్యాసంస్థలకు కేటాయించాలని కోరారు.ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తంచేస్తూ భవిష్యత్తులోను మరిన్ని విషయాలతో ఉత్తమంగా శిక్షణ అందించాలని కోరారు సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. 42 ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా అనేక ప్రోత్సాహక కార్యక్రమాలను నిర్వహించి ఉ పాధ్యాయుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడమే కాకుండా ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించి ఉపాధ్యాయ వృత్తికి మరింత వన్నె తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త ఇ. సింగమరాజు, కోశాధికారి పి. సురేందర్, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ మున్సిపల్ కమీషనర్‌గా ఛాహాత్ భాజపాయ్



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం న్యూస్):**
కరీంనగర్ మున్సిపల్ కొత్త కమిషనర్ గా 2019 బ్యాచ్ కు చెందిన చాహత్ భాజ్ పాయ్ ని నియమిస్తూ,తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి నియమించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు.

# అవును జమ్మికుంటలో మళ్లీ దొంగలు పడ్డారు

- ఓకే ఇంట్లో రెండోసారి చోరీ
- 24 గంటల్లో దొంగను పట్టుకుంటాం పోలీసులు?





**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాల పక్కన బజ్జీల బండి పెట్టుకొని జీవిస్తున్న గుడివాడ పుల్లారావు ఇంట్లో మంగళవారం ఉదయం దొంగలు పడ్డారు. గత సంవత్సరం ఏప్రిల్ నెలలో ఇదే ఇంట్లో దొంగలు పడి భారీగా బంగారం నగదు ఎత్తుకెల్లగా ఇంటి యజమాని గుడివాడ సుధాకర్ అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు అప్పటి దొంగలు దొరకలేదు సొత్తు రికవరీ కాలేదు. తిరిగి మంగళవారం గుడివాడ పుల్లారావు భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులు ఆమె అస్థికలను కాశీలో నిమజ్జనం చేయడానికి ఇంటికి తాళం వేసి వెళ్లగా మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో దొంగతనం జరిగిందని వారికి అతని సన్నిహితుల ద్వారా సమాచారం అందడంతో వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దొంగతనం జరిగిన ఘటన స్థలానికి కరీంనగర్ క్లూస్ టీం సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో నిపుణులు వేలిముద్రలు సేకరించారు. ఇంట్లో ఏమైనా డబ్బులు ఉన్నాయా బంగారం ఉన్నదా ఎంత పోయింది అనే విషయాలు తెలియాలంటే కాశీలో ఉన్న యజమానులు వస్తే కానీ పూర్తి సమాచారం తెలియదు. గతంలో జరిగిన దొంగతనాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంటి యజమాని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు.పోలీసులు సి సి ఫుటేజి ని పరిశీలించగా అనుమానస్పద వ్యక్తి ఆ ఫుటేజి లో కనిపించినట్లు సమాచారం.

**దొంగలు దొరికేనా సొత్తు రికవరీ అయ్యేనా...**

గతంలో జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంతాల్లో జరిగిన దొంగతనాలు చేసిన నిందితులు ఇప్పటివరకు దొరకలేదు. పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో దొంగతనం జరిగే లక్షల రూపాయల విలువైన బంగారం పోయినప్పటికీ ఇప్పటివరకు దొంగ దొరకలేదు సొమ్ము రికవరీ కాలేదు బాధితులు మాత్రం దొంగ దొరుకుతాడు సొమ్ము రికవరీ అవుతుందని ఆశతో ఉన్నారు.

**ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం....**

దొంగతనం జరిగిన తర్వాత బాధపడడం కన్నా ముందస్తు జాగ్రత్తగా వ్యాపార వాణిజ్య సంస్థల యజమానులు సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు జరగకుండా ఉంటాయని ఒకవేళ జరిగిన నిందితులు దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుందని గతంలోనే పట్టణ సీఐ వరగంటి రవి పట్టణ ప్రజలకు సూచించారు. ఒక్క నిఘానేత్రం వందమంది పోలీసులతో సమానమని కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగలు త్వరగా దొరుకుతారని మీరు ఇంటికి తాళం వేసి వేరే గ్రామాలకు వెళ్లినప్పుడు ఇంట్లో విలువైన వస్తువులు ఉంచకూడదని ఆయన గతంలోనే తెలిపారు. దొంగను 24 గంటల్లోపు పట్టుకుంటామని పట్టణ సిఐ తెలిపారు. ఘటన స్థలానికి క్లూస్ టీం సిబ్బందితోపాటు స్థానిక హెడ్ కానిస్టేబుల్స్ మోహన్ సదానందం ఉన్నారు.

## రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన కొనసాగుతుంది

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**



**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన కొనసాగుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మండిపడ్డారు. మంగళవారం జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రైతులకు మద్దతుగా పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో రైతులకు అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించడం జరిగిందని దుయ్యబట్టారు. ముఖ్యంగా ప్రతి రైతుకు రెండు లక్షల వరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేస్తానని చెప్పాడని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి హెూదాలో దేవుళ్ళ మీద ప్రమాణం చేసి రెండు లక్షల రుణమాఫీ ప్రతి ఒక్కరికి చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇటు రైతులను, అటు దేవుళ్లను మోసం చేశాడని సంపత్ రావు చురకంటించారు. రాష్ట్రంలో వ్యవసాయ రుణం తీసుకున్న 45% మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని అన్నారు. స్ ల్ బి సి (స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ) లెక్కల ప్రకారం రుణ మాఫీకి 49 వేల 500 కోట్లు అవుతుందని చెప్పారని, రాష్ట్ర క్యాబినెట్ కమిటీ 31 వేల కోట్లు అవుతుందని చెప్పిందని, కానీ బడ్జెట్ లో 26 వేల కోట్లు మాత్రమే కేటాయించారని,రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన రుణమాఫీ మొత్తం 17 వేల 933 కోట్లు మాత్రమేనని, దీనిని బట్టి రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి బట్టబయలైందని సంపత్ రావు ఘాటుగా విమర్శించారు. రైతు రుణమాఫీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకటి మాట్లాడితే, వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరొక్కటి మాట్లాడుతున్నాడని, ఇద్దరు పొంతనలేని విషయాలు చెబుతున్నారని, దీనితో రుణమాఫీ కాని రైతులు ఆందోళనగా ఉన్నారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సంపత్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేసే వరకు రైతులకు అండగ భారతీయ జనతా పార్టీ వుంటుందని,వారి పక్షాన ఉద్యమిస్తుందని తెలిపారు. రుణమాఫీ తో పాటు రైతులకు మరియు కౌలు రైతులకు 1ఎకరాకు ఇస్తానన్న రైతు భరోసా15వేల రూపాయలు,రైతు కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని ఈ సందర్భంగా సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి శ్రేణులు చేసిన రాస్తారోకో తో పెద్ద ఎత్తున వాహనాలు రోడ్డుమీద ఎక్కడికక్కడ నిలిచిపోయాయి.సమాచారం అందుకున్న %ూ×% వివేక్ పోలీస్ సిబ్బందితో వచ్చి బిజెపి నాయకులతో మాట్లాడి రాస్తారోకో విరమింప చేయడం జరిగింది. అనంతరం పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్ ,కైలాస కోటి గణేష్, కొలకాని రాజు, మోతే స్వామి, ఎదలపురం అశోక్, ఇటుకాల స్వరూప, తూడి రవిచంద్ర రెడ్డి, కొమ్ము అశోక్, మేక సుధాకర్ రెడ్డి, ఠాగూర్ రాకేష్, గిరవేణి విజేందర్, గండికోట సమ్మయ్య, ఊడుగుల రవికుమార్, బూరుగుపల్లి రాము, గర్రెపల్లి నిరుపా రాణి, శనిగరపు రవి, రేవెల్లి శ్రీనివాస్, మాదాడి సమ్మిరెడ్డి, ఎర్ర వెంకటేష్, గోలి సత్యం, ముకుందం సుధాకర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, కన్నబోయిన బద్రి, నాగపురి విజయ్, కుంభాల వెంకటరాజం, వీణవంక శివ, గట్టు రాకేష్, యాంసాని సమ్మయ్య, తాళ్ల పెల్లి తిరుపతి, పోలు వెంకటేష్, మురికి మహేష్, దార కృష్ణ, కేశ స్వరూప, బొజ్జ శరత్, మిలుకురి రాజు, మారెపల్లి సంపత్ తదితరు పాల్గొన్నారు

## గురుకులాలకు పక్కా భవనాలు నిర్మిస్తానని అనడం హర్షనీయం

**-టి.జి.పి.ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్**



**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
ప్రతి సంవత్సరం ఐదు వేల కోట్లతో 120 నూతన గురుకులాలు భవనాలను నిర్మిస్తాం అనే నిర్ణయం తీసుకున్న తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క , పొన్నం ప్రభాకర్ కు గురుకులాల తల్లిదండ్రుల పక్షాన తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి.జి.పి.ఏ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూసమైఖ్య ఆంధ్ర ప్రదేశ్ లో సుమారు 265 గురుకులాలు మాత్రమే ఉండగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నాటి ముఖ్య మంత్రి కేసీఆర్ నిరుపేద విద్యార్థులకు నాన్యమైన విద్య, నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాలు, మెరుగైన వైద్యం అందించాలనే గొప్ప సంకల్పం తో...ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాలు సుమారు 885 ఏర్పాటు చేశారనిలి ఆయా గురుకులాలకు స్థలాలు కేటాయించి పక్క భవనాలకు బడ్జెట్ కూడా కేటాయించి ఆ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం వల్ల ఈ దుస్థితి వచ్చిందని అవేదన వ్యక్తం చేశారు.దాని ఫలితమే నేటి వరకు అద్దె ఇరుకు భవనాలలో సుమారు 4 లక్షల పై చిలుకు మంది నిరుపేద విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారనీ వారందరూ అద్దె భవనాల్లో సరైన మౌలిక వసతులు లేక ఇరుకైన తరగతి గది ,అదే పడక గది కావడంతో ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు.ఏకకాలంలో తగిన బడ్జెట్ కేటాయించి 885 పైచిలుకు నూతన గురుకులాలకు పక్క భవనాలు నిర్మించే విధంగా చర్యలు తీసుకొని పేద విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## రుణమాఫీపై అసత్యపు ఆరోపణలు మానండి



**వెల్గటూర్,ఆగస్ట్ 20(నినాదం న్యూస్):**
రైతు రుణమాఫీ పై తెరాస నాయకులు కేటీఆర్,హరీష్ రావు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ద్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు తెలంగాణ అప్పుల కుప్పగా మార్చి,ఖజానాను తెరాస ప్రభుత్వం మొత్తం దోచుకుని ఖాళీ ఖజానాను అప్ప చెప్పిందని వెల్గటూర్ మండల కేంద్రంలో వ్యవసాయ రెవెన్యూ అధికారుల సమీక్ష సమావేశంలో లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.వ్యవసాయ శాఖలో అధికారుల కొరత,సమన్వయ లేమి వలన కొంతమంది అర్హులైన రైతులకు రుణమాఫీ అందలేదని,త్వరలోనే తగిన పరిష్కార చర్యలు చేపట్టి అర్హులందరికీ రుణమాఫీ చేస్తామని ప్రకటించారు.గత పది సంవత్సరాలుగా రైతుల్లు పండించిన ధాన్యాన్ని తప్పు,తాలు కటింగ్ పేరుతో దోపిడి చేస్తూ,మిల్లర్లకు వంత పాడుతూ రైతులకు తీవ్ర అన్యాయం చేసిన పార్టీ తేరాస పార్టీ అని దుయ్యబట్టారు.ధర్మపురి నియోజకవర్గ వ్యాప్తంగా 25 వేల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు.రైతులు ఎవరు అధైర్యపడవద్దని,అర్హత గల రైతులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో రెవెన్యూ,వ్యవసాయ అధికారులు,సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం న్యూస్) :**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ 80 వ జయంతినీ కాంగ్రెస్ నాయకుడు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ మాట్లాడుతు రాజీవ్ గాంధీ అతిచిన్న వయస్సు లో 40 యేళ్ళకే భారతదేశ 6 వ ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టి చరిత్ర నెలకొల్పాడు వీరి ప్రభుత్వ హయంలో కంప్యూటర్లకు, టెలికమ్యునికేషన్ విమానయాన రంగాలలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుందని అన్నారు. అందుకే అతన్ని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారని స్థానిక స్వపరిపాలన సంస్థలలో మహిళలకు 33 % రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేశారని యువతకు 18 సం.లు నిండిన వారికి ఎన్నికలలో ఓటు హక్కు కల్పించారని విదేశి విధానం లో చురుకైన పాత్ర పోషించాడని అన్నారు. రాజీవ్ గాంధీ భారతదేశ ఆధునిక చరిత్ర లో ఒక ముఖ్యమైన వ్యక్తి తమిళనాడు ఎన్నికల ప్రచారంలో బాంబు దాడిలో మరణించాడని వారి సేవలు ఈ దేశానికి చిరస్మరణీయం సిఎం రేవత్ రెడ్డి ప్రభుత్వం 8 నెలలలో ఇచ్చిన హామీలు ప్రజలకు లబ్ధి జరుగుతున్నాయి 10 ఏళ్ళ లో కేసీఆర్ ప్రభుత్వంలో నాయకుల జేబులు నింపుకున్నారు ఎప్పటికైనా ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడేపు సారంగపాణి, గుడేపూ ఓదెలు,గోపాల్ రెడ్డి, మోతే మహేందర్ వర్మ , మ్యడద తిరుపతి రెడ్డి,సప్పి రవి, దొంతుల రాజేశం, దంసాని తిరుపతి,కనుమల్ల సంపత్ , వీర రెడ్డి, మైస ఎల్లయ్య,సతీష్, రామ్ రెడ్డి, భోగం సాయిరాం,శ్రీనివాస్, గండు కుమారస్వామి, జెలెందర్ రెడ్డి ,భోగం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం

**-బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**



**బెల్లంపల్లి ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న దాసరి ప్రతాప్ కు ప్రభుత్వ నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజల పాలిట వరం లాంటిదని,ఈ పథకం ద్వారా అనేకమంది పేద ప్రజలు వివిధ రకాల వైద్య సేవలు పొందుతు సహాయనిధి ద్వారా లబ్ధి పొందుతుండడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్,మధు తదితరులు పాల్గొన్నారు.

## రైతురుణ మాఫీపై వినతులు స్వీకరించండి

**-రైతు నేస్తం కార్యక్రమంలో అధికారులకు ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఆదేశం**



**మల్యాల, ఆగస్టు 20 (నినాదం న్యూస్) :**
రైతుఋుణ మాఫీ పై రైతులు ఇచ్చే విజ్ఞప్తులు స్వీకరించాలని రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం మల్యాల రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పై రైతులు రుణమాఫీ పై ఇచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు తీసుకోవాలని ,ఋుణ మాఫీ ఆప్ రాగానే రైతుకు సమాచారాన్ని పొందుపరచడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే రెండు లక్షల పై ఉన్న రైతులకు దశలవారీగా సమాచారం ఇస్తూ మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, వ్యవసాయ విస్తరణ అధికారులు మంజుల, కారుణ్య, శ్రీనివాస్ ,రైతులు పాల్గొన్నారు.

## రైతులను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం రోజున ఇల్లందకుంట మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు బీజేపీ శ్రేణులు ధర్నా చేసి అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని ఎన్నికల్లో మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి నేడు ఇచ్చిన మాట తప్పాడని తిరుపతి రెడ్డి ఆరోపించారు. ఇప్పటివరకు ఇల్లంతకుంట మండలంలోని 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదని గుర్తు చేశారు. ఒకపక్క రుణమాఫీ రాని రైతులు ఆందోళన చెందుతావుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం సంబరాలు జరుపుకుంటున్నారని, వీరి వ్యవహార శైలి చూస్తుంటే శవాల మీద పేలాలు ఏరుకున్న చందంగా ఉందని చురకంటించారు. కాంగ్రెస్ నాయకులు సంబరాలు ఆపి గ్రామాలల్లో తిరిగి వాస్తవ పరిస్థితులు తెలుసుకోవాలని తిరుపతిరెడ్డి సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎలాంటి ఆంక్షలు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ తో పాటు రైతులకు, కౌలు రైతులకు ఇస్తానన్న రైతు భరోసా, రైతుకూలీలకు ఇస్తానన్న సాయం వెంటనే ఇవ్వాలని కోరారు.




# సీజనల్ దాడి

## జనాలూ జర పైలం...



వానాకాలం అంటే జల్లులతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తుంది. అదే సమయంలో చుట్టూ ఉన్న పరిసరాలు ఎన్నో రకాలైన సూక్ష్మజీవులు పెరగడానికి అనువుగా ఉంటాయి. దీంతో సీజనల్ వ్యాధులు డేంజర్ బెల్స్ మోగిస్తుంటాయి. ప్రత్యేకించి ఈ మధ్య స్వల్ప విరామంతో అడపాదడపా కురుస్తున్న వానలతో దోమల వృద్ధి పెరిగింది. దీంతో డెంగీ, మలేరియా, చికున్ గున్యా లాంటి విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఇక వాతావరణంలో మార్పుల కారణంగా జలుబు,దగ్గు, జ్వరం పీడిస్తున్నాయి. ఏటా సీజనల్ వ్యాధుల దాడి సర్వసాధారణమే. కానీ, చాలామందిలో వీటి గురించి అంతగా అవగాహన లేకపోవడంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలేదు. ఫలితంగా రోగాల బారినపడి దవాఖానల పాలవుతున్నారు.

ఈ నేపథ్యంలో వానాకాలంలో విజృంభించే సీజనల్ వ్యాధులపై అవగాహన తప్పనిసరి. సాధారణంగా మనిషి శరీరం ఏదైనా ఒక కాలంలోని వాతావరణ పరిస్థితులకు అలవాటు పడుతుంది. అయితే, ఆ కాలం మారిపోయి కొత్త వాతావరణ పరిస్థితులు ఎదురైనప్పుడు మన శరీరం వెంటనే ఆ మారిన పరిస్థితులకు తట్టుకోదు. దీనివల్ల కొన్ని రకాల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. అంతే కాకుండా వాతావరణ మార్పుల కారణంగా దోమల వంటి కీటకాలు విజృంభించినప్పుడు అవి మనుషులపై దాడి చేయడం వల్ల కూడా వ్యాధులు ప్రబలుతాయి. ఈ విధంగా ఒక నిర్ణీతకాలంలోని వాతావరణ పరిస్థితుల కారణంగా వచ్చే వ్యాధులను సీజనల్ వ్యాధులుగా పరిగణిస్తారు. వీటిలో కొన్ని రకాల వ్యాధులు ఇతర సమయాల్లో కూడా వచ్చే అవకాశం ఉంటుంది. సాధారణంగా వర్షాకాలంలో ఎక్కువగా వాటర్ బొండబుల్ డిసీజెస్ అంటే నీటివల్ల వచ్చే వ్యాధులు, దోమల్లాంటి కీటకాల వల్ల తలెత్తే వెక్టర్ బొండబుల్ డిసీజెస్ వస్తాయి. ఇవికాకుండా వాతావరణ పరిస్థితుల వల్ల వైరల్ ఫీవర్స్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ వంటివి కూడా పీడిస్తుంటాయి. అయితే, సీజనల్ వ్యాధులు అంత ప్రమాదకరం ఏమీ కాకపోయినా సకాలంలో సరైన చికిత్స తీసుకోకపోతే అవి ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉంది. కాబట్టి, సీజనల్ వ్యాధులను నిర్లక్ష్యం చేయకూడదు. రాత్రి దోమలు – పగటి దోమలు సాధారణంగా దోమలను రెండు రకాలుగా పరిగణిస్తారు. ఒకటి రాత్రిపూట కుట్టేవి, రెండు పగటి సమయంలో కుట్టేవి. అనాఫిలిస్, క్యూలెక్స్ రకం దోమలు రాత్రిపూట



కుడతాయి. వీటి కారణంగా మలేరియా, ఫైలేరియా (బోదకాలు), మెదడువాపు, లాంటి వ్యాదులు వస్తాయి. మెదడువాపు ఎక్కువగా 5 ఏండ్ల లోపు పిల్లలకు వస్తుంది. దీనికి ప్రధాన కారణం పందులు. అంటే దోమలు పందులకు కుట్టి, ఆ తరువాత మనుషులను కుడితే వారికి మెదడువాపు వస్తుంది. దీనివల్ల పిల్లల్లో మెదడు వాచిపోతుంది. ఫిట్స్ వచ్చి మృత్యువాత పడే ప్రమాదం ఉంది. కాకపోతే, ఇప్పుడు ఈ వ్యాధి తెలంగాణలో పెద్దగా లేదు. ఇక 'ఈడిస్ట్ ఈజిట్కప్టె' దోమలు పగటిపూట మాత్రమే కుడతాయి. అంతేకాకుండా ఇతర దోమల్లా ఇవి మురికి నీటిలో ఉండవు. మంచినీటిలో అంటే ఇళ్లలోని పూలకుండీలు, కూలర్‌లు, ఇంటి పరిసరాల్లో నీళ్లు నిలిచిన గుంతలు, పేరుకుపోయిన కొబ్బరినార, రబ్బరుటైర్లు వంటివాటిలో నిల్వ ఉన్న నీటిలో ఈ దోమలు వృద్ధి చెందుతాయి. ఇవి కుట్టడం వల్ల డెంగీ, చికున్‌గున్యా వస్తాయి. దోమల వల్ల వచ్చే వ్యాధులు అంటువ్యాధులు కావు. కలుషిత నీటి కారణంగా వానాకాలంలో జలాశయాల్లోకి వరద ద్వారా కొత్తనీరు వచ్చి చేరుతుంది. ఈ క్రమంలో నీరు కలుషితమయ్యే అవకాశాలు ఎక్కువ. అంతేకాకుండా వర్షకాలంలో వరదల కారణంగా ఇళ్లకు సరఫరా చేసే తాగునీరు కూడా కొన్నిసార్లు కలుషితం కావడానికి ఆస్కారం ఉంది. కలుషిత నీరు తాగినప్పుడు, ఆ నీటితో తయారుచేసిన ఆహార పదార్థాలను తీసుకున్నప్పుడు టైఫాయిడ్, డయేరియా, కామెర్లు, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన గ్యాస్ట్రో ఎంటరైటిస్ తదితర వ్యాధులు వస్తాయి. ఇవే కాకుండా హెూటళ్లు, స్ట్రీట్ ఫుడ్ కేంద్రాల్లో కల్తీ వస్తువులతో తయారుచేసే ఆహార పదార్థాల వల్ల కూడా జీర్ణవ్యవస్థకు సంబంధించిన వ్యాధులు వస్తాయి. వైరల్ ఫీవర్స్ లేదా ఫ్లూ వానాకాలంలో గాలిలో తేమ శాతం పెరుగుతుంది. దీనివల్ల వైరస్‌లు చురుగ్గా మారుతాయి. వైరస్ అనేది గాలిలో తేలడమే కాకుండా వేగంగా వ్యాప్తి చెందుతుంది. మనం శ్వాస తీసుకున్నప్పుడు ఇది శరీరంలోకి సులువుగా ప్రవేశి స్తుంది. వైరస్‌ల దాడి కారణంగా వచ్చేవే వైరల్ ఫీవర్స్. ఇవి ఇంట్లో ఒకరికి వస్తే మిగిలిన వారికి కూడా సోకుతాయి. అంటే వైరల్ ఫీవర్ అనేది అంటువ్యాధి. వైరల్ ఇన్ఫెక్షన్ ఉన్న రోగి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు అతని నోటి తుంపర్ల ద్వారా వైరస్ ఇతరులకు సోకుతుంది. వైరల్ ఫీవర్స్ లక్షణాలు

**జలుబు, దగ్గు, జ్వరం... కొంతమందిలో ఒంటినొప్పులు....**

చికిత్స: వైరల్ ఫీవర్స్‌కు ప్రత్యేక చికిత్స అంటూ ఏమీ ఉండదు. లక్షణాల ఆధారంగా సపోర్టివ్ ట్రీట్‌మెంట్ అందిస్తారు. జ్వరం ఉన్నవారికి జ్వరం తగ్గడానికి, జలుబు, దగ్గు ఉంటే వాటినుంచి ఉపశమనానికి అవసరమైన చికిత్స చేస్తారు. డెంగీ లక్షణాలు తీవ్రమైన జ్వరం, ఒంటినొప్పులు, నీరసం వాంతులు వచ్చినట్టు అనిపించడం పిల్లల్లో ఒంటిపై చిన్నపాటి దద్దుర్లు కొంతమందిలో బ్లడ్ ప్లేట్‌లెట్ల సంఖ్య పడిపోతుంది నిర్ధారణ పరీక్షలు: డెంగీ జ్వరాన్ని ఎన్‌ఎస్1 యాంటిజెన్ పరీక్షల ద్వారా నిర్ధారణ చేయవచ్చు. వారం తరువాత అయితే ఐజీఎం పరీక్ష ద్వారా గుర్తించవచ్చు. **చికిత్స:** బీపీ పడిపోకుండా తరచు ద్రవ పదార్థాలు ఇవ్వడం తప్పనిసరి. డెంగీకి ప్రత్యేక చికిత్స అంటూ ఏమీలేదు. లక్ష ణాల ఆధారంగా సింప్టమేటిక్ ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉంటుంది. చాలా తక్కువమందికి మాత్రమే ప్లేట్‌లెట్స్ ఎక్కించాల్సి వస్తుంది.

**జాగ్రత్తలు:** ఇంటి పరిసరాల్లో నీరు నిలువకుండాచూసుకోవాలి. దోమలను తరిమి కొట్టేందుకు ఎలెక్ట్రిక్ బ్యాట్స్ వినియోగించవచ్చు. మస్కిటో రిపెలెంట్ ఓడొమాస్ క్రీమ్ ప్రతి 4–6 గంటలకు శరీరానికి ఒకసారి ఐప్లై చేసుకోవడం మంచిది. దోమకాటుకు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి మలేరియా లక్షణాలు, సాయంత్రం లేదా రాత్రి సమయాల్లో చలిజ్వరం నీరసం ఆకలి మందగించడం నిర్ధారణ **పరీక్షలు:** రాపిడ్ యాంటిజెన్ పరీక్షల ద్వారా మలేరియాను నిర్ధారించవచ్చు. **చికిత్స:** యాంటీమలేరియా మాత్రలు 3 రోజులు తీసుకోవాల్సి ఉంటుంది.

**చికున్‌గున్యా...** డెంగీ కారకమైన ఈడిస్ ఈజిట్కప్టె అనే దోమకాటు వల్లనే చికున్‌గున్యా కూడా వస్తుంది. దీని ప్రధాన లక్షణాలు తీవ్రమైన కీళ్లనొప్పులు, జ్వరం. దీనికి కూడా లక్షణాల ఆధారంగానే చికిత్స ఇస్తారు. చికున్‌గున్యా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కీళ్లనొప్పులు ఎక్కువకాలం ఉండే అవకాశం ఉంటుంది.

**టైఫాయిడ్ లక్షణాలు...** జ్వరం, కడుపులో నొప్పి, కాలేయం పెరగడం, వాంతులు, నిర్ధారణ పద్ధతి: బ్లడ్ కల్చర్ టెస్ట్ ద్వారా నిర్ధారిస్తారు. చికిత్స: ఎజిత్రోమైసిన్ మాత్రలు. 7 రోజులు లేదా సెఫ్ట్రై ఆగ్జోన్ అనే ఇంజెక్షన్ తీసుకోవాలి.

**ముందు జాగ్రత్తలతో చెక్...** సీజనల్ వ్యాధులను కొన్ని ముందు జాగ్రత్త చర్యల ద్వారా కట్టడి చేయవచ్చు. ముఖ్యంగా దోమల బెడద నుంచి రక్షణ పొందే విధంగా జాగ్రత్తలు పాటించాలి. ఇళ్లలో, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఇళ్లలో పాతసామాన్లు, పడేసిన కొబ్బరిచిప్పలు, రబ్బరు వస్తువులు, టైర్లు, పూలకుండీల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలి. రాత్రుళ్లు దోమలు కుట్టకుండా దోమతెరలు, మస్కిటో రిపెల్లెంట్లు లాంటివి వాడాలి. దీనివల్ల డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి విషజ్వరాల బారినుంచి తప్పించుకోవచ్చు. ఇక కలుషిత ఆహారం, కలుషిత నీరుతో జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా బయటి ఆహార పదార్థాలు సాధ్యమైనంత వరకు తీసుకోవడం మానేయాలి. ఇలాచేస్తే డయేరియా, టైఫాయిడ్, కామెర్లు మొదలైన వ్యాధుల బారినపడకుండా ఉండొచ్చు.

# నినాదం మార్కెట్ | NINADAM MARKET

### ఈనెల 29న భారత్ మార్కెట్లోకి


## రియల్‌మీ 13 5జీ సిరీస్ ఫోన్లు





ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ 13 5జీ సిరీస్ ఫోన్లను వచ్చేవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించ నున్నది. ఈ సిరీస్‌లో రియల్ మీ 13 5జీ , రియల్ మీ 13ం 5జీ ఉన్నాయి. ఈ ఫోన్లలో మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ ప్రాసెసర్ ఉంటుంది. ఈ నెల 29 మధ్యాహ్నం 12 గంటలకు రియల్ మీ 13 5జీ సిరీస్ ఫోన్లను ఆవిష్కరిస్తామని మంగళవారం తెలిపింది. మీడియాటెక్ డైమెన్సిటీ 7300 ఎనర్జీ ప్రాసెసర్ తో వస్తున్న తొలి స్మార్ట్ ఫోన్ ఇది. రెండు ఫోన్లూ డ్యుయల్ రేర్ కెమెరా సెటప్, గ్రీన్ అండ్ గోల్డ్ కలర్ ఆప్షన్లలో లభిస్తాయి. సర్క్యులర్ సేప్డ్ కెమెరా సెటప్ ఉంటుంది. రియల్‌మీ డాట్ కామ్, ఫ్లిప్ కార్ట్, ఆఫ్ లైన్ రిటైల్ స్టోర్లలో ఫోన్లు లభిస్తాయి. రియల్‌మీ 13 5జీ ఫోన్లు ఆండ్రాయిడ్ 14 బేస్డ్ రియల్‌మీ యూఐ 5 వర్షన్‌పై పని చేస్తాయి. 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీం అమోలెడ్ స్క్రీన్ తో వస్తోంది. 6జీబీ ర్యామ్, 8 జీబీ ర్యామ్, 12 జీబీ ర్యామ్, 16 జీబీ ర్యామ్ ఆప్షన్లతోపాటు 128 జీబీ స్టోరేజీ, 256 జీబీ స్టోరేజీ, 512 జీబీ స్టోరేజీ, ఒక టిగా బైట్ స్టోరేజీ ఆప్షన్లలో లభిస్తాయి. 50 –మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా, 2–మెగా పిక్సెల్ సెకండరీ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. రియల్‌మీ 13 5జీ ఫోన్ 6.72 అంగుళాల ఎల్టీపీఎస్ స్క్రీన్ విత్ ఫుల్ హెచ్డీం రిజొల్యూషన్ తో వస్తుందని తెలుస్తోంది. 6జీబీ / 8 జీబీ/ 12 జీబీ/ 16 జీబీ ర్యామ్, 128 జీబీ/ 256 జీబీ/ 512 జీబీ/ ఒక టిగా బైట్ స్టోరేజీ ఆప్షన్లలో లభిస్తుందని సమాచారం. 4880 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుందని చెబుతున్నారు.

## ఒక్కరోజే 1400 పెరిగిన బంగారం ధర

అంతర్జాతీయ మార్కెట్లతోపాటు దేశీయ బులియన్ మార్కెట్లోనూ బంగారం, వెండి ధరలకు రెక్కలొచ్చాయి. గత నెల 23న కేంద్ర బడ్జెట్‌లో బంగారం, వెండి దిగుమతి సుంకాలను తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న దరిమిలా వాటి ధరలు కాస్త ఉపశమించాయి. కానీ దేశీయంగా గిరాకి పెరగడంతో దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర మంగళవారం ఒక్కరోజే రూ.1400 పెరిగి రూ.74,150 లకు చేరుకున్నది. శుక్రవారం 24 క్యారట్ల బంగారం పది గ్రాములు రూ.72,750 వద్ద స్థిర పడింది. మరోవైపు మంగళవారం కిలో వెండి ధర రూ.3,150 వృద్ధి చెంది రూ. 87,150 వద్ద స్థిర పడింది. శుక్రవారం కిలో వెండి ధర రూ.84 వేల వద్ద ముగిసింది. గత నెల 23న ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బంగారం, వెండి తదితర లోహాలపై దిగుమతి సుంకం భారీగా తగ్గించారు. దీంతో గత నెల 23న తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.3,350 పతనమై రూ.72,300లకు పడిపోయింది. తాజాగా మంగళవారం 99.9 స్వచ్ఛత బంగారం తులం ధర రూ.1400 పుంజుకుని రూ.74,150, 99.5 స్వచ్ఛత గల తులం బంగారం ధర రూ.1400 వృద్ధితో రూ.73,800 వద్ద నిలిచింది. అంతర్జాతీ యంగానూ డిమాండ్ పెరగడంతో పాటు దేశంలోనూ బంగారం, వెండి ఆభరణాలకు గిరాకీ పెరగడం వల్లే వాటి ధరలు వృద్ధి చెందాయని బులియన్ వ్యాపారులు చెబుతున్నారు. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర ఔన్స్ 18.80 డాలర్లు వృద్ధి చెంది రూ.2,549.90 డాలర్లు పలికింది. వచ్చే నెలలో యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్ల తగ్గింపుపై దూకుడుగా ముందుకెళ్తుందన్న అంచనాల మధ్య ఇన్వెస్టర్లు బంగారంపై మోజు పెంచుకున్నారని హెచ్డీఎఫ్సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ చెప్పారు. యూఎస్ లో



మాంద్యం భయాలు పొంచి ఉన్నాయని చికాగో ఫెడ్ ప్రెసిడెంట్ పేర్కొనడంతోపాటు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, బలహీనంగా అమెరికా డాలర్ ట్రేడింగ్ వంటి కారణాలతో బంగారం ధర పెరుగుతున్నదని కోటక్ రీసెర్చ్ ఏవీపీ కమోడిటీ రీసెర్చ్ కయ్నాత్ చైన్ వాలా తెలిపారు. పాలసీ నిర్ణేతలు ఆచితూచి స్పందిస్తున్న నేపథ్యంలో త్వరలో జరిగే యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయంపైనే ఇన్వెస్టర్లు దృష్టి సారించారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ వెండి ధర 30.19 డాలర్లు పలుకుతోంది.



### భారత్‌లో ఐఫోన్ 16 ప్రొ తయారీకి

## యాపిల్ సన్నాహాలు

ఐఫోన్ ఎస్‌ఈతో భారత్‌లో ఐఫోన్ల తయారీని 2017లో యాపిల్ ప్రారంభించింది. అప్పటినుంచి యాపిల్ భారత్‌లో ఐఫోన్ 12, ఐఫోన్ 13. ఐఫోన్ 14, ఐఫోన్ 14 ప్లస్, ఐఫోన్ 15 తయారీని చేపట్టింది. కానీ యాపిల్ ఇప్పటివరకూ భారత్‌లో ప్రొ వేరియంట్స్ తయారీ చేపట్టలేదు. ఇక భారత్‌లో తొలిసారిగా ప్రొ మోడల్స్ తయారీ ప్రారంభించేందుకు యాపిల్ సంసిద్ధమైంది. వచ్చే నెలలో లాంచ్ కానున్న ఐఫోన్ 16 ప్రొతో యాపిల్ భారత్‌లో ప్రొ మోడల్స్ తయారీని ప్రారంభించనుందని బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. ఐఫోన్ 16 ప్రొ, ఐఫోన్ 16 ప్రొ మ్యాక్స్ మోడల్స్‌ను భారత్‌లో తయారుచేసేందుకు యాపిల్ ప్రణాళికలు రూపొందిస్తున్నదనే వార్తలు వచ్చాయి. 2021–22లో దేశంలో ఐఫోన్ 14 మోడల్స్ అసెంబ్లింగ్‌ను కంపెనీ ప్రారంభించింది. 2023 నాటికి భారత్‌లో తయారైన ఐఫోన్ 15 యూనిట్స్‌ను గ్లోబల్ సేల్స్ తొలి రోజుకే అందుబాటులోకి తీసుకొచ్చింది. తొలుత బేస్ మోడల్స్‌కే ప్రొడక్షన్ పరిమితమైంది. ఇక రాబోయే మూడు, నాలుగేండ్లలో ప్రపంచవ్యాప్తంగా తయారయ్యే ఐఫోన్లలో 25 శాతం వాటా భారత్ నుంచి సమకూరాలని యాపిల్ యోచిస్తోంది. మరోవైపు యాపిల్ కీలక భాగస్వామి ఫాక్స్‌కాన్ ఐఫోన్ 16 ప్రొ, ప్రొ మ్యాక్స్ మోడల్స్ అసెంబ్లింగ్‌ను గ్లోబల్ లాంచ్ అనంతరం కొద్దివారాలకే అసెంబ్లింగ్ చేయాలని కసరత్తు సాగిస్తోంది. తమిళనాడులోని తన ప్లాంట్‌లో వేలాది కార్మికులకు ఈ దిశగా ఫాక్స్‌కాన్ ఇప్పటికే శిక్షణను ప్రారంభించిందని, ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్ 16 లాంచ్‌కు అనుగుణంగా స్థానిక ఉత్పత్తిని అనుసంధానించేలా ఫాక్స్‌కాన్ ప్రణాళికలు రూపొందించింది.

## రాణించిన బ్యాంకింగ్, ఐటీ షేర్లు.. లాభాల్లో ముగిసిన సూచీలు..



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో పాటు బ్యాంకింగ్, ఐటీ షేర్లలో కొనుగోళ్లు కనిపించాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,722.54 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,517.95 పాయింట్ల కనిష్ఠానికి తగ్గిన సెన్సెక్స్ అత్యధికంగా 80,942.96 పాయింట్లను తాకింది. చివరకు 378.18 పాయింట్ల లాభంతో 80,802.86 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 126.20 పాయింట్లు పెరిగి.. 24,698.85 వద్ద ముగిసింది. అయితే, గ్లోబల్ మార్కెట్లలోని సానుకూల పవనాల మధ్య నిఫ్టీ 26,650 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. చివరి గంటలో అమ్మకాలతో ఇంట్రాడేలో వచ్చిన లాభాలన్నీ ఆవిరయ్యాయి. నిఫ్టీలో ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, బజాజ్ ఫిన్‌సర్వ్, శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ అత్యధికంగా లాభపడ్డాయి. ఓఎన్‌జీసీ, భారతీ ఎయిర్‌టెల్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా, అపోలో హాస్పిటల్స్ నష్టపోయాయి. ఎఫ్‌ఎంసీజీ మినహా మిగిలిన అన్ని రంగాల సూచీలు బ్యాంక్, హెల్త్‌కేర్, ఐటీ, మెటల్, పవర్ 0.5 శాతం నుంచి ఒకశాతం వరకు వృద్ధిని నమోదు చేశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం పెరగ్గా.. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగింది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్, పెట్రోనెట్ ఎల్ఎన్‌జీ, పీబీ ఫిన్‌టెక్, గ్లెన్‌మార్క్ ఫార్మా, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, కోల్గేట్ పామొలివ్, వోల్టాస్, టెక్ మహీంద్రా, అశోక్ లేలాండ్, అరబిందో ఫార్మా, టీసీఎస్, సన్ ఫార్మా, సన్ ఫార్మా, బీఎస్ఈలో 280కిపైగా స్టాక్‌లు 52 వారాల గరిష్ఠ స్థాయికి చేరాయి.

## ఒప్పో ఎఫ్27 5జీ ఫోన్ ఆవిష్కరణ..!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఒప్పో భారత్ మార్కెట్లో తన మిడ్ రేంజ్ స్మార్ట్ ఫోన్ ఒప్పో ఎఫ్27 5జీ ఫోన్ మంగళవారం ఆవిష్కరించింది. 8 జీబీ ర్యామ్‌తోపాటు మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్‌తో పని చేస్తుంది. 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ కంపెనీ కలర్ ఓఎస్ 14 స్కిన్ వర్షన్ పై పని చేస్తుంది. 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఒప్పో ఎఫ్27 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.22,999, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.24,999లకు లభిస్తుంది. మైక్రో ఎస్డీ కార్డ్ సాయంతో ఫోన్ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. అంబర్ ఆరెంజ్, ఎమరాల్డ్ గ్రీన్ కలర్ ఆప్షన్లలో లభిస్తుందీ స్మార్ట్ ఫోన్. ఈ–కామర్స్ ప్లాట్‌పామ్స్ అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, ఒప్పో ఇండియా వెబ్‌సైట్లతోపాటు దేశంలోని రిటైల్ స్టోర్లలో మంగళవారం నుంచే ఫోన్ల విక్రయాలు ప్రారంభం అయ్యాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐ, వన్ కార్డ్, ఫెడరల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా క్రెడిట్ లేదా డెబిట్ కార్డులతో కొనుగోలు చేసే వారికి రూ.2,500 ఇన్‌స్టంట్ డిస్కౌంట్ అందిస్తుంది. ఒప్పో ఎఫ్27 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ కలర్ ఓఎస్ 14 వర్షన్‌పై పని చేస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.67 అంగుళాల (1080ఐ2400 పిక్సెల్స్) అమోలెడ్ స్క్రీన్, 2100 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటుంది. డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ తో వస్తుందీ స్మార్ట్ ఫోన్. 50–మెగా పిక్సెల్ మెయిన్ సెన్సర్ కెమెరా, 2–మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా ఉంటాయి. రేర్ కెమెరాలు కంపెనీ హాలో లైట్ ఫీచర్ చుట్టు సర్క్యులర్ కెమెరా ఐలాండ్ ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటది. ఒప్పో




ఎఫ్27 5జీ ఫోన్ 5జీ, 4జీ ఎల్టీఈ, వై–ఫై 6, బ్లూటూత్ 5.3, యూఎస్బీ టైప్ –సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. 45వాట్ల సూపర్ వూక్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోందీ ఫోన్. ఈ బ్యాటరీ సింగిల్ చార్జింగ్ కావడానికి 44 నిమిషాలు పడుతుంది. బయో మెట్రిక్ అథెంటికేషన్ కోసం ఇన్ డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ స్కానర్ ఉంటుంది. డస్ట్, స్ప్లాష్ రెసిస్టెన్స్ కోసం ఐపీ64 రేటింగ్ ఉంటుంది.

## మాజీ జడ్పీ చైర్మన్‌కు కృతజ్ఞతలు

**మంథని ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
మంథని మండలం లక్కేపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తోటగోపయ్యపల్లె, ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జిల్లెలపల్లెను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటుకు కృషి చేసిన అప్పటి జడ్పీ చైర్మన్ ప్రస్తుత మంథని బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధూకర్ కు మంథని మాజీ జడ్పీటీసి తగరం సుమలత, ముత్తారం మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, నాయకులు వేగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, పి. కిషన్ రెడ్డి, గుజ్జుల రాజిరెడ్డి, నూనె కుమార్, రవీందర్ రావులు కృతజ్ఞతలు తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం కెసిఆర్ ప్రభుత్వం చిన్న మండలాలు, చిన్న గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయగా మంథని, ముత్తారం ఇప్పటికే ఎనిమిది కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడ్డాయి. జిల్లెలపల్లి, తోటగోపయ్యపల్లె గ్రామాల ప్రజలు తమ రెండు గ్రామాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని అప్పటి జెడ్పీ చైర్మన్ ను కోరగా ఆయన ప్రతిపాదనల మేరకు అప్పటి ప్రభత్వం నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుకు మార్గం సుగమం చేయగా జూలైలో గెజిట్ నోటిఫికేషన్ వెలువడగా సోమవారం జిల్లేలపల్లి, తోటగోపయ్యపల్లిలను గ్రామపంచాయతీలుగా అధికారికంగా ప్రకటించారు. జిల్లెలపల్లీ, తోటగోపయ్యపల్లి గ్రామాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటుకు తమ కోరికను మన్నించి తమ కలను నెరవేర్చిన మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మన్, మంథని బీఆరెస్ నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధుకర్ కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు.

## నేడు భారత్ బంద్..




**మంథని ఆగస్టు 20( నినాదం న్యూస్):**
ఎస్సీ ల వర్గీకరణ వ్యతిరేకిస్తూ బుధవారం జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర నాయకులు దాసరి దశరథం నూకల బాలయ్య లు పిలుపునిచ్చారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎస్సీల వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు మాలల వలనే మాదిగ సోదరులకు అన్యాయం జరుగుతున్నట్లు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు మాదిగ సోదరులు వృత్తి ధర్మాన్ని పాటిస్తుండగా.. మాలలంతా చదువుకుంటూ.. రాజకీయ, ఉద్యోగ, ఇతర రంగాల్లో ఉన్నతంగా ఎదుగుతూ వస్తున్నారన్నారు. మాలలు కేవలం రిజర్వేషన్లు వాడుకొని అభివృద్ధి చెందుతున్నారు అనడం సరికాదన్నారు. ఈ క్రమంలో ఎస్సీల వర్గీకరణలో ఇతర సోదర కులాల జనాభాను చూపకుండా మాలలను ఈ గ్రూపులో చేర్చడం పట్ల తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. వర్గీకరణతో దళితుల ఐక్యత విచ్ఛిన్నమవుతుందన్నారు. వర్గీకరణతో రాజకీయాలు చేయడం సరికాదు. వర్గీకరణ నిలిపి వేసే వరకు ఉద్యమిస్తామన్నారు. బిజెపి మాదిగల మద్దతుగా వర్గీకరణ కోసం కృషి చేయడం సరికాదు. భారత్ బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు అప్పల పోచయ్య, జంజర్ల రాజు, ఆర్ల జ్ఞాని, బడికెల నర్సయ్య, సుంకే రామ్మూర్తి, దాసరి గట్టయ్య, కొవ్వూరి వేణు ప్రసాద్, బొడ్డేల ఆనంద్, పోనుగంటి రమేష్, రాదండి శంకర్, జంజర్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## 'హెల్పింగ్ హాండ్స్' సేవా యూత్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే




**పెద్దపల్లి రూరల్, ఆగస్టు 20(నినాదం):**
'హెల్పింగ్ హాండ్స్ సేవ యూత్' ని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మంగళవారం ప్రారంభించారు. కాగా తొలి సేవా కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సేవా యూత్ పెద్దపల్లి ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్, సల్మాన్, శ్రావణ్, సన్నీ అభినవ్, సిద్దు, అవినాష్, విజయ్, రఘు, శ్రావణ్,ఆశ్రిత్ ఆల్బర్ట్,పెరక శ్రీనివాస్, రాజ్ కుమార్ పాల్గొన్నారు

## పిడుగుపాటుతో వ్యక్తి మృతి



**మంథని ఆగస్టు 20( నినాదం న్యూస్):**
మంథని మండల పందులపల్లి గ్రామానికి చెందిన ఉడుత నారాయణ పిడుగు పాటుతో సోమవారం రాత్రి మృతి చెందాడు.నారాయణ రాత్రి తనకు ఉన్న వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి ప్రమాదవశత్తూ పిడుగు పడి అక్కడికక్కడే మరణించాడు. మృతుని భార్య ఉడుత లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దేగల రమేష్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



**మంథని ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
మంథని పట్టణం లోని సూరయ్య పల్లి మూల మలుపు వద్ద కారు అదుపు తప్పి బస్సును ఢీ కొట్టడం తో పలువరికి గాయాలు అయ్యాయి. ముత్తారం మండలం లోని ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన పెట్టెం నారాయణ కారులో వారి కుటుంబ సభ్యులతో మంథని కి వెళుతుండగా సూరయ్య పల్లి వద్ద ముందు టైర్ పగలడంతో అదుపుతప్పి రోడ్డు ప్రక్కన బార్బర్ షాప్ తో పాటు ప్రక్కన ఉన్న ప్రయివేట్ బస్సును ఢీకొట్టింది. దింతో కార్ బెలూన్ లు ఓపెన్ కావడం తో నారాయణ కు కుడి చెయ్యి విరిగి వారి కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి. గాయల పాలైన వారిని మంథని ప్రభుత్వ ఆసుపత్రి కి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కు తరలించారు.

# మండలంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ





**సుల్తానాబాద్, ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్య నిర్వ హణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా క లెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ ఎంపిడిఓ కా ర్యాలయంలో పారిశు ధ్య నిర్వహణ,త్రాగునీటి సరఫరా,మొక్కల పెంపకం,వైరల్ జ్వరాల నివా రణ తదితర అంశాల పై స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అ ధికారులతో సమీక్షించారు.గ్రామాలలో జరుగు తున్న పారిశు ధ్యం,వన మహోత్సవం కార్యక్ర మం,పాఠశాల విద్య,విద్యుత్ సరఫరా,త్రాగునీ టి సరఫరా వైరల్ జ్వరాలు తదితర వివరాల ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడు తూ,గ్రామాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, వర్షాకా లంలో నీరు ని ల్వ ఉండటం వల్ల దోమలు అధికమై వైరల్ జ్వ రాలు అధికంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నం దున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అ న్నారు.డెంగ్యూ కేసులు గుర్తించిన పరిసర ప్రాం తాలలో ఫీవర్ సర్వే కట్టుదిట్టంగా నిర్వహించా లని కలెక్టర్ తెలిపారు. గ్రామంలో సరఫరా చేసే త్రాగునీటి నాణ్యతను పక్కాగా పరీక్షించాలని అన్నారు.ప్రతి ఇంటికిత్రాగునీరు సరఫరాచేయా లని కలెక్టర్ అధికారులకు సూచించారు.గ్రామా లలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండటానికి వీలు లేదని, అవసరమైన చోట వెంటనే వీధి దీపాల ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్ర తి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు.గ్రామంలో వన మహోత్సవం కింద నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

**అనంతరం సుల్తానాబాద్ లోని 30 పడకల ఆసుపత్రి సందర్శించిన కలెక్టర్**

రోగులకు అందుతున్న వివిధ వైద్య సేవల పై అధికారులతో సమీక్షించారు. సుల్తానా బాద్ ఆసుపత్రిలోకి వస్తున్న వైరల్ జ్వ రాల కేసులు, వారికి అందిస్తున్న చికిత్స వివరా లను కలెక్టర్ తెలుసుకున్నారు. సుల్తానా బాద్ ప రిధిలోని వైద్య అధికారులు ఆసుపత్రులలో ప్ర సవాల సంఖ్య పెంచే దిశగా చర్యలు తీసుకోవా లని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జి ల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,సు ల్తానాబాద్ మండల ప్రత్యేక అధికారి జగన్మోహ న్ రెడ్డి, ఎం పీడీవో దివ్య దర్శన్రావు,తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి,డాక్టర్ రమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్, ఆగస్ట్ 20 (నినాదం న్యూస్):**
గతంలో తనపై నమోదై ఉన్న కేసులకు సంబం ధించిన వాయిదాలకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు మంగళవారం సు ల్తానాబాద్ కోర్టుకు హాజరయ్యారు.గతంలో పెద్ద పల్లి నియోజకవర్గంలో రైతులకు సాగునీరు అం దక వారి పంటలు నష్టపోతున్న సందర్భంగా కా లువ నీరు అందించి వారి పంటలను కాపాడాల ని విజయ రమణారావు ఆధ్వర్యంలో అనేక ఆం దోళనలు నిర్వహించారు.ఇందులో భాగంగా ఎ స్సారెస్పీ సుల్తానాబాద్ కార్యాలయాన్ని కూడా ముట్ట డించారు.రైతుల కోసం రాస్తారోకోలు,ఆ ఫీసుల ముట్టడి,సాగు నీటి విడుదల కోసం గేట్లు ఎత్తివేత లాంటి అనేక పోరాటాలు ఆందోళనలు రైతుల కోసం నిర్వహించి వారికి ఎప్పుడు సకా లంలో సాగునీరు అందేలా కృషి చేసి వారి పంట లను కాపాడారు.అయితే ఆయన చేసిన ఆందో ళనలకుగాను పోలీసులు అప్పుడు అనేక కేసు లు నమోదు చేశారు.ఇందులో భాగంగా ఆ కేసు లకు సంబంధించి మంగళవారం సుల్తానాబాద్ కోర్టులో వాయిదా ఉండడంతో ఆయన హాజర య్యారు.కోర్టు కేసు కు హాజరై ఆయన బయట కు వస్తున్న సందర్భంలో ఆయన వెంట మున్సిప ల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మీరాజమల్లు,సింగిల్ విం డో ప్రెసిడెంట్ శ్రీగిరి శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ అ ధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,మండల అధ్య క్షుడు చీలుక సతీష్, కుమార్ కిషోర్,జానీ,గరిగే శ్రీనివాస్,రఫీ తదితర నాయకులు కార్యకర్తలు, పలువురు న్యాయవాదులు ఉన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన న్యాయవాదులు...
కేసు వాయిదా నిమిత్తం సుల్తానాబాద్ కోర్టుకు హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారా వును కోర్టు బార్ అసోసియేషన్ ఆఫీసులో న్యా యవాదులు ఆయనను ఘనంగా సన్మానించా రు.ఈ కార్యక్రమంలో పడాల శ్రీరాములు,లక్ష్మీ రాజం యాదవ్, బాలకిషన్ ప్రసాద్,ఓడ్నాల ర వీందర్ రాజేంద్రప్రసాద్, దూడెం అంజన్న, తది తరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపు

- ప్రభుత్వ విప్ అడ్లూరి



**ధర్మారం ఆగస్టు 20 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం రోజున మండల స్థాయి వ్యవసాయ,రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని , రైతు రుణమాఫీ విషయం పై అధికారులతో చర్చించి తగు సూచనలు చేశారు .ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.రైతు రుణమాఫీ పైన మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు మరియు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని,2014 నుండి మీరు రైతులకు ఇచ్చిన ఏ మాటను అయినా నిలబెట్టుకున్నారా అని,రైతులకు మీరు చేసిన ఒక్క మంచి పని అయినా ఉందా అని,మేము నూతనంగా అధికారంలోకి వచ్చిన వెంటనే రేవంత్ రెడ్డి గారు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని,ధర్మపురి నియోజక వర్గంలోనీ ధర్మారం మండలంలో మొదటి విడతలో సుమారు 4 వేలకు పైగా రైతులకు 23 కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేయడం జరిగిందని, రెండో విడతలో 18 కోట్లు,మూడో విడతలో 18 కోట్లు రూపాయలను విడుదల చేయడం జరిగిందని, 10సంవత్సరాలు అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ నాయకులు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ రైతులనుండి మిల్లర్లు బస్తకు 5 కిలోలు తాలు తప్ప పేరుతో కట్టింగ్ చేస్తుంటే కనీసం రైతుల దగ్గరకి కూడా వెళ్లి అడిగింది లేదని,ఇట్టి రుణమాఫీకి సంబంధించి కొన్నిపొరపాట్లు,ఇబ్బందులు జరిగి కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదు అట్టి రైతులకు సంబంధించి 45 దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని,వాటిని కూడా త్వరలోనే పరిష్కరించి వారికి సాధ్యమైనంత త్వరగా రుణమాఫీ అయ్యేలా చూస్తామని, 80 శాతం రుణమాఫీ చేసినవాళ్ళం 20 శాతం చేయలేమా అని,రైతులు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని,అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించేలా చూస్తామని,ఒక ప్రజా ప్రతినిధిగా అది మా బాధ్యత అని , ఈ మోసపూరిత మాటలను రైతులు ప్రజలు ఎవ్వరూ నమ్మవద్దని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని,ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ చర్యలు తీసుకోవాలని వినతి



**మంథని ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
మంథని సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ చర్యలు తీసుకోవాలని మంథని ఆర్డిఓ కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున నాయి బ్రాహ్మణ సోదరి హాస్పిటల్ లో పని చేసే కాంట్రాక్టు కార్మికురాలు విష్ణు భక్తుల పూర్ణిమ పట్ల అనుచిత ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నామని మంథని మండల అధ్యక్షులు బొమ్మకంటి మల్లేష్ అన్నారు. మూడు నెలలు క్రితం భర్త విష్ణు భక్తుల శ్రీనివాస్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తూ మరణించిన అనంతరం విష్ణు భక్తుల పూర్ణిమ పేషంట్ కేర్ బాధ్యతలు నిర్వహిస్తుంది.గత వారం రోజుల క్రితం మంచిర్యాల నుండి హాస్పటల్ సూపరింటెండెంట్ గా వచ్చిన డాక్టర్ రాజశేఖర్ స్వాతంత్ర దినోత్సవం రోజున పూర్ణిమచే కాళ్లకు ఉన్న బూట్లను తుడవమని, బూట్లలో ఉన్న ఇసుకను తీయమని బ్రిటిష్ దొరల వలే హుకుం జారీ చేసి తుడిపించడం జరిగిందన్నారు. సదరు డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని మంథని మండల నాయి బ్రాహ్మణ సంఘం పక్షాన, కుల సంఘాలు, ప్రజాసంఘాలు కోరుతున్నామని తెలిపారు.

## ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మొద్దు

- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం
- ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 20(నినాదం న్యూస్):**
ప్రతిపక్ష పార్టీ నాయకుల అసత్య ఆరోపణలు నమ్మే పరిస్థితుల్లో రైతులు లేరని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ తెలిపారు. పట్టణంలోని ఆర్కే గార్డెన్లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రుణమాఫీ చేసి తీరుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామన్నారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు రైతులు నమ్మకూడదన్నారు. దేశ చరిత్రలో రైతులకు రూ,2 లక్షలు రుణమాఫీ చేయడం ఇదే మొదటిసారి అని అన్నారు.బ్యాంకుల్లో చిన్న,చిన్న పొరపాట్లు,సాంకేతిక కారణాలతో ఇంకా కొంతమందికి రుణమాఫీ కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేసి తీరుతుందని భరోసా ఇచ్చారు.రుణమాఫీ కాని వారి కోసం రైతు వేదికల్లో హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని,ఈనెలాఖరు వరకు ఫిర్యాదులు స్వీకరిస్తామని అన్నారు. బ్యాంకుల్లో తలెత్తిన సమస్యలను సరి చేస్తూ అర్హులైన రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.రుణమాఫీతో కాంగ్రెస్ కు పెరుగుతున్న ఆదరణను ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్ హయాంలో 4 విడతల్లో చేసినా అరకొర రుణమాఫీ బ్యాంకుల్లో వడ్డీలకే సరిపోలేదని ఎద్దేవా చేశారు .బీఆర్ఎస్,బీజేపీ,బూటకపు మాటలు రైతులు నమ్మొద్దని సూచించారు.బీఆర్ఎస్ నేతలు కొన్నిచోట్ల రైతుల ముసుగులో రుణమాఫీ పట్ల ఆందోళనలకు పాల్పడుతున్నారని,వారికి రైతులే తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. రుణమాఫీపై తోడు దొంగలైన కేటీఆర్,హరీష్ రావులు అబద్ధాలతో పోటీపడి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. బిజెపి అధికారంలో ఉన్న ఏ ఒక్క రాష్ట్రంలో కూడా రుణమాఫీ చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో అన్నయ్య గౌడ్,సారయ్య గౌడ్,నూగిల్ల మల్లయ్య, మస్రత్, అక్బర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి



**మంథని ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
మంథని మండలం దుబ్బపల్లి ప్రాంతంలో చెట్లపొదల్లో రహస్యంగా పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, ఎస్ఐ రవి ప్రసాద్, సిబ్బందితో పేకాట స్థావరం దాడి చేయగా 20,390 నగదు, 03 బైక్ లు, 07 మొబైల్‌లు, స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన 7 నిందితులను మంథని స్టేషన్ కు తరలించగా మంథని ఎస్సై దేగల రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బీజెపి బీఆర్ఎస్ చేసింది శూన్యం



**మంథని ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
బిజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలు తెలంగాణలో ఏలాంటి అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ బిజెపి బీఆర్ఎస్ ప్రభుత్వాలు పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధి చేయకుండా అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని శూన్యంగా మిగిల్చాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏర్పడి ఎనిమిది నెలల్లో నాలుగు నెలలు ఎలక్షన్ కోడ్ వచ్చినా కానీ రైతులకు రుణమాఫీ, ఉచిత బస్సు,ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్ తో పాటు కోట్ల రూపాయల నిధులతో రైతు రుణమాఫీ చేశారని అన్నారు. ఓడేదు గంగాపూర్ కి సంబంధించిన రోడ్డుకు ఎస్టిమేట్ వేసి ఈ నెలలో టెండర్లు పిలిచి తొమ్మిదో నెలల్లో రోడ్డు పనులు ప్రారంభమయ్యే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బియ్యని శివ తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మంథని ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మంథని పట్టణం లో మంత్రి శ్రీధర్ బాబు నివాసం లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. అదే విదంగా ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ వేడుకలు సైతం నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రజల శ్రేయస్సు కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయని నాయకుడు రాజీవ్ గాంధీ అని, భారత దేశ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ టెలి కమ్యూనికేషన్స్ పితామహుడు రాజీవ్ గాంధీ,భారత రత్న శ్రీ రాజీవ్ గాంధీ సేవలు భారత దేశ యువతకు ఆదర్శం అని అన్నారు.1944 ఆగస్ట్ 20న జన్మించిన రాజీవ్ గాంధీ 1984-1989 మధ్య కాలంలో భారత ప్రధానిగా సేవలందించారు. అంతేకాదు తన నిర్ణయాలను నిర్భయంగా వెల్లడించేవారు. మరియు యువతకు 18 సంవత్సరాల నిండిన తర్వాత ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు హక్కును ప్రారంభించారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో మంథని మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా, యూత్ అధ్యక్షులు వినీత్ తో పాటు తదితరులు ఉన్నారు.

# ఆ కసితోనే కష్టపడి పనిచేస్తున్నా

- నన్ను గెలిపించిన ప్రజలకు మేలు చేయడమే నా లక్ష్యం
- వచ్చేసారి కేంద్ర పథకాలపై శాఖల వారీగా సమీక్షిస్తా
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం న్యూస్):** 'కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉన్నా. నన్ను గెలిపించి ఈ స్థాయికి తీసుకొచ్చిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు పూర్తి స్థాయిలో మేలు చేయడమే నా లక్ష్యం. అందుకోసం నేను కసితో పనిచేస్తున్నా. మీ శాఖ తరపున కేంద్రం నుండి కరీంనగర్ కు ఏ ప్రాజెక్టు తీసుకురావచ్చు. ఏం చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే అంశాలపై కచ్చితంగా ప్రతిపాదనలు రూపొందించండి. కేంద్రంలోని ఆయా శాఖల మంత్రులతో మాట్లాడి తీసుకొచ్చే బాధ్యత నాది. దయచేసి మీరంతా సహకరించండి." కరీంనగర్ జిల్లాలోని వివిధ శాఖాధిపతులతో జరిగిన ఇంటరాక్షన్ సమావేశంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన వ్యాఖ్యలు,కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి బండి సంజయ్ కరీంనగర్ కలెక్టరేట్ కు విచ్చేశారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిసహా పలువురు అధికారులు బండి సంజయ్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ శాఖధిపతులతో ఏర్పాటు చేసిన ఇంటరాక్షన్ సమావేశానికి బండి సంజయ్ హాజరయ్యా రు. శాఖల వారీగా కేంద్ర ప్రభుత్వ అందిస్తున్న భాగ స్వామ్యం, నిధులు వివరాలతోపాటు కేంద్ర పథకాల అమలు తీరుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలు, స్మార్ట్ సిటీ వ్యవసాయం, పౌర సరఫరాలు మహిళ, శిశు సంక్షేమంబీ వైద్య, ఆరోగ్యంబీ గ్రామీణ నీటి సరఫరా తదితర విభాగాల్లో కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్, రూరల్, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పీఎం-కిసాన్, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, జీఎం-జీకేఏవై, పోషణ్ అభియాన్, ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకల అములు పైన సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను మంత్రికి తెలియజేయగా, ఆయా శాఖల జిల్లాస్థాయి అధికారులు గణాంకాలతో సహా వాటి ప్రగతిని వివరించారు. ముఖ్యంగా పీఎం స్వనిధి, నేషనల్ హెల్త్ మిషన్, స్మార్ట్ సిటీ, పోషణ్ అభియాన్, మధ్యాహ్నం భోజనం, పౌరసరఫరాలు, ఆయిల్ ఫాం, రోడ్ల నిర్మాణంపై పురోగతి వివరాలను కేంద్ర మంత్రి అధికారులను వివరించారు. ఆయా పథకాలు, అభివృద్ధి పనుల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, కేంద్రం నుండి అందాల్సిన సహకారంపైనా అధికారులనుండి వివరాలు తెలుసు కున్నారు. అధికారులకు సంపూర్ణ సహకారం అంది స్తానని అధికారులు కుడా కష్టించి పని చేసి ఉమ్మడి జిల్లా కు మంచి పేరు తేవాలి అని సూచించారు. జిల్లా కు అధిక నిధులు కేటాయించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## దేశం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ

### హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వోడితల ప్రణవ్



**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం న్యూస్):** దేశ ప్రధానిగా విశేష సేవలందించి, ఊపిరి ఉన్నంత వరకు దేశ అభ్యున్నతి కోసం పోరాడిన మహెూన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. రాజీవ్ గాంధీ 80వ జయంతి సందర్భంగా హుజురా బాద్ నియోజ కవర్గంలో జయంతి వేడుకలు నిర్వహించారు. అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చి ప్రపంచ దేశాలకు భారతదేశాన్ని ధీటుగా పోటీ పడేలా చేశారని అన్నారు. దేశానికి అందించిన సేవలకు గుర్తింపుగా అత్యున్నత పురస్కారం "భారత రత్న" పురస్కారాన్ని అందు కున్న వ్యక్తి అని అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల్లో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హుజరా బాద్ మండల అధ్య క్షుడు కొల్లూరి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రణబ్ ఆదేశాల మేరకు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సొల్లు బాబు మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్ తోట రాజేంద్రప్రసాద్ హుజురాబాద్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జ్ మిడి దొడ్డి రాజు మండల అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య పట్టణ అధ్యక్షురాలు వేముల పుష్పలత బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నేత ఆలేటి సుశీల ఎన్ఎ స్యుఐ నాయకులు మహమ్మద్ సజ్జు మైనార్టీ నాయకులు అప్సర్ తౌసిఫ్ నాయకులు కొలిపాక శంకర్ పొన్నగంటి కిరణ్ రెడ్డి సందమల్ల బాబు సమ్మెట సంపత్ యూత్ కాంగ్రెస్ నాయకులు సందమామల నరేష్ టేకుల సావన్ రత్నాకర్ రెడ్డి రామకృష్ణ కుమారస్వామి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్టాండ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే యాదయ్య



**చేవెళ్ల ఆగస్టు 20 (నినాదం న్యూస్):** చేవెళ్ల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బస్టాండ్ పనులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బస్టాండ్ నిర్మాణంలో నాణ్యతను పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. చేవెళ్ల చేవెళ్ల పార్లమెంట్ కేంద్రం నుంచి ఇతర ప్రాంతాలకు నిత్యం ప్రయాణిస్తున్న ప్రయాణికుల సౌకర్యార్థం త్వరితగతిన పనులు పూర్తి చేసి నూతన బస్టాండ్ ను ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, పెంటయ్య గౌడ్, నరేందర్ గౌడ్, శంకర్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# చల్లా శ్రీనివాసులు శెట్టి హైదరాబాద్ పర్యటన

## ఎస్‌బిఐ నూతన శాఖల ప్రారంభం ఆధునికీకరణ ప్రణాళికలు



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మేనేజింగ్ డైరెక్టర్ (అంతర్జాతీయ బ్యాంకింగ్, గ్లోబల్ మార్కెట్స్ - టెక్నాలజీ) మరియు ఛైర్మన్ (నామినేట్) చల్లా శ్రీనివాసులు శెట్టి తన అధికారిక పర్యటనలో భాగంగా మంగళవారం హైదరాబాద్‌ను సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా, ఆయన ఐదు కొత్త ఎస్‌బిఐ శాఖలు/కార్యాల యాలను వర్చువల్‌గా ప్రారంభించారు. రామచంద్రపురం రీజినల్ బిజినెస్ ఆఫీస్, స్పెషలైజ్డ్ కరెన్సీ అడ్మినిస్ట్రేషన్ బ్రాంచ్ - గచ్చిబౌలి, జీనోమ్ వ్యాలీ బ్రాంచ్, మల్లంపేట్ బ్రాంచ్, మలేషియన్ టౌన్‌షిప్ బ్రాంచ్‌లు వీటిలో ఉన్నాయి. అంతేకాకుండా, ఆయన హైదరాబాద్‌లోని లోకల్ హెడ్ ఆఫీస్ యొక్క పునర్నిర్మించిన ప్రవేశ లాబీని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇతర అధికారిక సమావేశాలలో కూడా పాల్గొన్నారు. ఈ పునర్నిర్మాణం తమ బ్యాంక్ వినియోగదారులు మరియు సిబ్బందికి మరింత ఆహ్వానించదగిన మరియు సమర్థవంతమైన వాతావరణాన్ని సృష్టించడం పట్ల మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది అని శెట్టి పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి బ్యాంకింగ్ సేవలు మరియు సౌకర్యాలను అందించడానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ పునర్నిర్మాణం బ్యాంక్ ఆకర్షణను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. వినియోగదారులు మరియు ఉద్యోగులకు స్వాగతించే వాతావరణాన్ని అందిస్తుందన్నారు. ఆధునిక డిజైన్ అంశాలు మరియు మెరుగైన భద్రతా చర్యలతో పునర్నిర్మించిన ప్రవేశ ద్వారం సందర్శకులు/ వినియోగదారులు/ ప్రముఖులకు సజావుగా అందుబాటులో ఉండేలా చేస్తుందని చెప్పారు. ఎస్‌బిఐ లోకల్ హెడ్ ఆఫీస్‌లో ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించిన శెట్టి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బోర్డులో సభ్యుడిగా ఉండటం గొప్ప గౌరవం మరియు స్టేట్ బ్యాంక్ గ్రూప్‌కు నాయకత్వం వహించడం తనకు లభించిన గొప్ప గౌరవమని అన్నారు. ఈ కార్యాలయంలో 3-4 సంవత్సరాలు పనిచేసినందుకు తాను గర్వపడు తున్నానని, ఇక్కడికి రావడం ఎప్పుడూ తనకు స్వగృహానికి తిరిగి వచ్చినట్లు అనిపిస్తుందని ఆయన అన్నారు. తన కథ ఈ సర్కిల్ ప్రజలను ప్రేరేపిస్తే, అది ఈ సర్కిల్‌కు తన అత్యంత విలువైన సహకారంగా ఉంటుందని ఆయన అన్నారు. ఇక్కడి నుంచి మనం చాలా దూరం వెళ్ళాలి. నేను దేశంలోని బలమైన బ్యాంకును మరియు బహుశా ప్రపంచంలోని టాప్ 20 బ్యాంకులను వారసత్వంగా పొందుతున్నాను మరియు దాని గురించి మనం గర్వపడాలి అని అన్నారు. ఈ సంస్థ యొక్క సామర్థ్యాన్ని గుర్తించడం మన సమిష్టి కల అయి ఉండాలి మరియు "మనం పెద్దగా కలలు కనాలి" అని ఆయన ఉద్ఘాటించారు. అనంతరం చల్లా శ్రీనివాసులు శెట్టి బ్యాంక్ యొక్క ఐదు కొత్త శాఖలు/ కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించారు, అవి రామచంద్రపురం రీజినల్ బిజినెస్ ఆఫీస్, ఎస్సీఏబీ గచ్చిబౌలి, జీనోమ్ వ్యాలీ బ్రాంచ్, మల్లంపేట్ బ్రాంచ్ మరియు మలేషి యన్ టౌన్‌షిప్ బ్రాంచ్. ఈ వ్యూహాత్మక విస్తరణ కీలక ప్రాంతా లలో ఎస్‌బిఐ ఉనికి మరియు సేవా పంపిణీని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తన మౌలిక సదుపాయాలను ఆధునికీకరిం చడం మరియు తన వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి అత్యాధునిక సాంకేతిక తను స్వీకరించడం ఎస్‌బిఐ యొక్క విస్తృత వ్యూహంలో భాగం. మరింత ఎక్కువ మంది వినియోగదారులను చేరుకోవడానికి మరియు అత్యున్నత బ్యాంకింగ్ సేవలను అందించడానికి ఎస్‌బీఐ ఎల్లప్పుడూ నిబద్ధతను కలిగి ఉంటుందని శెట్టి స్పష్టం చేశారు. ఈ కొత్త శాఖలు ఎస్‌బిఐ తన పరిధిని విస్తరించడానికి మరియు దాని సేవలు విస్తృత పరచడానికి అందుబాటులో ఉండేలా చూసుకోవడానికి, తమ అంకితభావానికి నిదర్శనమని అన్నారు. వినియోగదారుల కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి తాము సాంకేతికతను ఉపయోగించుకోవ డానికి కట్టుబడి ఉన్నామన్నారు. కొత్త శాఖలు ఆధునిక సౌకర్యాలు, సౌకర్యవంతమైన సీటింగ్ ప్రాంతాలు, సజావుగా బ్యాంకింగ్ అనుభవం కోసం మెరుగైన యాక్సెసిబిలిటీ లక్షణాలతో అమర్చబడి ఉన్నాయని తెలిపారు. మొత్తం సేవా నాణ్యతను మెరుగుపరుస్తూ, అప్‌గ్రేడ్ చేయబడిన సౌకర్యాలు ఎక్కువ మంది సందర్శకులను మరింత సమర్థవంతంగా నిర్వహించగల వని భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్‌బిఐ, హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ రాష్ట్రానికి చెందిన శెట్టి, ఛైర్మన్ (నామినేట్) ఈ ప్రారంభోత్సవానికి హాజరు కావడం సర్కిల్ అదృష్టమని అన్నారు. ఈ రాష్ట్ర ప్రజలందరికీ ఇది నిజంగా గర్వకారణమైన క్షణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్ చంద్ర బరోర్ (జనరల్ మేనేజర్ ఎన్డబ్ల్యూ-2), రవి కుమార్ వర్మ (జనరల్ మేనేజర్ ఎన్డబ్ల్యూ-1), శ్రీనివాస్ రాచపల్లి, జీఎం (ఓఎస్డీ), డిప్యూటీ జనరల్ మేనేజర్లు మరియు సర్కిల్ యొక్క ఇతర సీనియర్ మేనేజ్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.






# ఓజీలో భాగస్వామ్యం కావడం అదృష్టం

## హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్



ప్రముఖ కథానాయకుడు పవన్ కల్యాణ్ నటిస్తోన్న చిత్రం 'ఓజీ' ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్ సుజీత్ దర్శకత్వంలో రానుంది. ఇందులో పవన్ సరసన ప్రియాంక అరుల్ మోహన్ కనిపించనున్నారు. తాజాగా 'సరిపోదా శనివారం' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రియాంక మాట్లాడుతూ 'ఓజీ' అవకాశం గురించి పంచుకున్నారు. 'ఓజీ లాంటి గొప్ప కథలో భాగం కావడం, పవన్ సర్ పక్కన నటించడం నా అదృష్టం. ఆ అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు ధన్యవాదాలు. పవన్ కల్యాణ్, నాని ఇద్దరూ క్రియేటివ్‌గా ఉంటారు. నాని సినిమాల గురించి ఎప్పుడూ కలలు కంటారు. పవన్ ఎప్పుడూ ప్రజల గురించి ఆలోచిస్తుంటారు' అని ప్రియాంక చెప్పారు. పవన్ కల్యాణ్ ప్రజల్లోకి వెళ్లడం కోసమే సినిమాల్లోకి వచ్చారేమో అనిపిస్తుంటుందని హీరో నాని అన్నారు. ఇక తాజాగా 'ఓజీ' గురించి హరీశ్ శంకర్ కూడా మాట్లాడారు. 'ఓజీ' టీజర్ చూసి ఆశ్చర్యపోయినట్లు చెప్పారు. దానికి తమన్ అందించిన సంగీతం మరో స్థాయిలో ఉందని ప్రశంసించారు. ఈ చిత్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. వీళ్లిద్దరూ 'ఓజీ' గురించి చెప్పడంతో ఎక్స్‌లో ఈ హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. ఈ సినిమా విషయానికొస్తే.. ముంబయి - జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతోంది. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. అర్జున్ దాస్, వెంకట్, శ్రియారెడ్డి తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. దీని గ్లింప్స్‌కు భారీ స్పందన వచ్చిన విషయం తెలిసిందే.

## ప్రభాస్‌తో సినిమాతో స్టార్ స్టేటస్


### ఇప్పుడంతా ఇమ్మాన్వీ ఇస్మాయిల్ కోసం సర్చ్



ప్రభాస్ పక్కన కథానాయికగా కొత్తమ్మాయి అనగానే, సోషల్‌మీడియా ఫోకస్ అంతా ప్రస్తుతం ఇమాన్వీ ఇస్మాయిల్ పైనే. అసలు ఈ అమ్మాయి ఎవరు.. ఎక్కడ్నుంచొచ్చింది? అంటూ ఆరాలు మొదలయ్యాయి. ప్రభాస్ పుణ్యమా అని రాత్రికి రాత్రి ఈ అమ్మాయి స్టేటస్ మారిపోయింది. తన ఇన్‌స్టాలో ఏకంగా లక్షమంది ఫాలోవర్లు ఒక్కరోజులో పెరిగిపోయారు. శంఖంలో పోస్తేనే కదా తీర్థం అన్నట్టు, ప్రభాస్ పక్కన హీరోయిన్ అనగానే స్టార్ అయి కూర్చుంది ఇమాన్వీ. బడా నిర్మాతలంతా ప్రభాస్ సినిమా తర్వాత తమ సినిమాల్లో ఈ అమ్మాయిని నటింపజేయడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారట. అయితే.. మైత్రీ మూవీమేకర్స్ వాళ్లు మాత్రం తమ సంస్థలో ముందు మూడు సినిమాలు చేసేంతవరకూ ఇతర సినిమాలు ఒప్పుకో కూడదని కండీషన్ పెట్టారట ఈ ముద్దుగుమ్మకు. అంతేకాదు, దర్శకుడు అను రాఘవపూడి కూడా తన సినిమా పూర్తయ్యేంత వరకూ మరో సినిమా చేయడానికి వీల్లేదని షరతు విధించారట. ప్రభాస్‌తో ఆయన చేసే సినిమాకు కథానాయిక ఎవరైనా సరే, బల్క్ డేట్లు తనకు అవసరమట. పిలిచినప్పుడల్లా సెట్‌కి రావాల్సి ఉంటుందట. అందుకే బిజీ కథానాయికలను పక్కనపెట్టి ఇమాన్వీని తీసుకున్నారట అను రాఘవపూడి. ఏదేమైనా ఈ అందాలభామ రొట్టె విరిగి నేతిలో పడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

నినాదం సినిమా

## శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఛావా



కొంతకాలంగా బాలీవుడ్‌లో బయోపిక్‌ల ట్రెండ్ నడుస్తోన్న సంగతి తెలిసిందే! 'సామ్రాట్ పృథ్వీరాజ్', 'తానాజీ', 'పానిపట్', 'బాజీరావ్ మస్తానీ', 'పద్మావత్' సంజూ, మేరీకోమ్ ఇలా చాలా చిత్రాలు చక్కని విజయం, వసూళ్లు సాధించాయి. ఇప్పుడు మరో హిస్టారికల్ సినిమా వెండితెరపై దర్శనమివ్వబోతోంది. అదే 'ఛావా'. బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్, నేషనల్ క్రష్ రష్మిక ప్రధాన పాత్రల్లో ఈ చిత్రం తెరకెక్కు తోందీ చిత్రం. 'మిమి', 'చుప్పి' ఫేమ్ దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ చిత్రానికి దర్శకుడిగా వ్యవ హరిస్తున్నారు. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా తెరకెక్కు తోంది. సిని మాలో శంభాజీ భార్య ఏసుబాయి పాత్రలో నటించనుంది రష్మిక. తాజాగా ఈ మూవీ టీజర్‌ను విడుదల చేసిన చిత్ర బృందం అఫీషి యల్‌గా రిలీజ్ డేట్‌ను ప్రకటించింది. డిసెంబర్ 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలిపింది. ఈ ప్రచార చిత్రంలో వందలాది మంది శత్రువులతో పోరాడే యుద్ధ వీరుడు శంబాజీగా తన నట విశ్వరూపం చూపించారు విక్కీ కౌశాల్. ఈ చిత్రం కోసం ఆయన గుర్రపు స్వారీ తో పాటు పలు విద్యలు నేర్చుకున్నారు. ఇంతకుముందు ఎప్పుడు విక్కీ ఇలాంటి వీరోచిత పాత్ర చేయలేదు. ఈపాత్ర ఆయన కెరీర్‌కు ల్యాండ్ మార్క్ అవుతుందని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ టీజర్ సినీ ప్రియులను బాగా ఆకట్టుకుంటోంది.

## కోలుకుని ఇంటికి చేరుకున్న గాయని సుశీల



ప్రముఖ గాయని, పద్మభూషణ్ పురస్కార గ్రహీత పి.సుశీల పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరుకున్నారు. తాను క్షేమంగా ఉన్నానంటూ అభిమానుల కోసం తాజాగా ఒక వీడియో విడుదల చేశారు. రెండురోజుల క్రితం ఆమెకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే చెన్నైలోని కావేరి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స తీసుకున్న సుశీల క్షేమంగా ఇంటికి చేరుకున్నారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఓ వీడియో షేర్ చేశారు. ఇప్పుడే నేను ఇంటికి చేరుకున్నారు. పూర్తి ఆరోగ్యంతో వైద్యులు నన్ను ఇంటికి పంపించారు. అభిమానుల ప్రార్థనలే నన్ను రక్షించాయి. దేవుడిన నమ్మిన వాడు ఎప్పుడూ చెడిపోడు. నన్ను ఆ భగవంతుడు రక్షించినట్లే మిమ్మల్ని అందరినీ కూడా కాపాడుతాడు. మీ అందరికీ నా కృతజ్ఞతలు. మీరందరూ ఎప్పుడూ చల్లగా ఉండాలి.' అని ఆమె కోరుకున్నారు. అలాగే కావేరి ఆస్పత్రిలో ఆమెను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారని సిబ్బందికి, వైద్య బృందానికి వారికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు, తమిళంతోపాటు పదికిపైగా భాషల్లో 45 వేలకు పైగా పాటలు పాడిన సుశీల కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారు.

## యూవీ జీవితం ఆధారంగా బయోపిక్



క్రీడా రంగానికి చెందిన బయోపిక్‌లు ఇప్పటికే ఎన్నో వెండితెరపై అలరించాయి. ఆయా వీరుల కథలను తెరపై చక్కగా ఆవిష్కరించారు. ఇప్పుడు వాటి సరసన క్రికెటర్ యువరాజ్ సింగ్ బయోపిక్ కూడా చేరనుంది. భారతీయ క్రికెట్ చరిత్రలో యువరాజ్ సింగ్ ఓ సంచలనం. ఒక్క ఓవర్‌లో ఆరు సిక్స్‌లు కొట్టిన ఘనత ఆయనది. ఇప్పుడీ క్రికెట్ వీరుడి జీవిత చరిత్ర సినిమాగా రానుంది. తాజాగా దీనిపై అధికారిక ప్రకటన రావడంతో సినీ, క్రీడాభిమానులు ఆనందపడు తున్నారు. బాలీవుడ్ ప్రముఖ నిర్మాణసంస్థ టీ సిరీస్ యువరాజ్ సింగ్ బయోపిక్‌ను రూపొందిం చనుంది. నిర్మాతలు భూషన్ కుమార్, రవిభాగ్ చందక్ ఈ విషయాన్ని వెల్లడించారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ చిత్రంలో హీరోగా ఎవరు కనిపిస్తారా అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అంతే కాదు యువీ బయోపిక్‌లో ఏం చూపిస్తారనేది కూడా చర్చ మొదలైంది. యువరాజ్ సింగ్ జీవితం ఓ పోరాటం. క్యాన్సర్ తో పోరాడి ఆయన ఎంతోమందిలో మనోధైర్యాన్ని నింపారు. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. అయితే ఇప్పుడీ చిత్రంలో కేవలం క్రికెట్‌కు సంబంధించిన విషయాలనే చెబుతారా లేదా క్యాన్సర్‌తో అతడు చేసిన పోరాటాన్ని కూడా చూపిస్తారా అన్నది తెలియాలంటే కొంతకాలం వేచిచూడాల్సిందే!

## మ్యాడ్ ఫేమ్ అనంతిక ఎనిమిది వసంతాలు



'మ్యాడ్' ఫేమ్ అనంతిక సనీల్ కుమార్ నటిస్తున్న తాజా చిత్రం '8వసంతాలు'. ఫణీంద్ర నర్సెట్టి దర్శకుడు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తున్నది. ఈ సినిమా షూటింగ్ పూర్తికావొస్తున్నదని, వినూత్నమైన కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్నామని మేకర్స్ తెలిపారు. 'కొద్దిరోజుల కిత్రం విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. హైదరాబాద్, ఊటీ, కన్యాకుమారి ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపాం. తదుపరి షెడ్యూల్‌ను కశ్మీర్, ఆగ్రా, వారణాసిలో జరుపబోతున్నాం' అని చిత్రబృందం పేర్కొంది. హనురెడ్డి, రవితేజ దుగ్గిరాల, సంజన తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్, నిర్మాతలు: నవీయ్ యెర్నేని, వై.రవిశంకర్, రచన-దర్శకత్వం: ఫణీంద్ర నర్సెట్టి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741